nindam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, ఆగస్టు 10, 2025 | సంపుటి - 21 | సంచిక 326 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## నా వ్యాఖ్యలు వెనక్కు తీసుకోను

### కేటీఆర్ లీగల్ నోటీసులకు భయపడేది లేదు

- 'పదేళ్ల అవినీతికి మేం రక్ష.. మా దోపిడీకి మీరు రక్ష'
- ఇదీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తీరు
- అందుకే కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకోవట్లేదు
- ఫోన్ ట్యాపింగ్‌లో తండ్రీకొడుకుల హస్తం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



2


**కరీంనగర్, ఆగస్టు 9(నినాదం):**

రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితులు నెలకొన్నాయి. మీ 10 ఏళ్ల అవినీతికి మేం రక్ష మా దోపిడీకి మీరు రక్ష. అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరికొకరు అవినీతి, దోపిడీలకు రక్షగా నిలుస్తూ ప్రజలను వంచిస్తున్నాయి అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని తెలినా కేసీఆర్ కుటుంబంపై కాంగ్రెస్ చర్యలు తీసుకోకపోవడానికి ఆ రెండు పార్టీల మధ్యనున్న 'రక్షా' బంధమే కారణమని ఎద్దేవా చేశారు.

### ధర్మస్థల వ్యవహారంలో కానరాని పురోగతి

చూపిన చోటల్లా తవ్వుతున్నా బయటపడని ఆనవాళ్లు

వివరాలు 6



# అరెస్ట్ ట్రంప్..!

- ఊపందుకున్న ట్రంప్ వ్యతిరేక ప్రచారం
- భారత్‌లోనే కాదు...ప్రపంచ వ్యాప్తంగా..
- అమెరికా ఉత్పత్తులు బ్యాన్ చేయాలన్న డిమాండ్
- ఎక్స్ వేదికగా కోకాకోలా, పిజ్జా, కేఎఫ్‌సీల బహిష్కరణ ఉద్యమం

ట్రంప్ తీరుపై ఆగ్రహంతో ఉన్న భారతీయులు ఆయనకు వ్యతిరేకంగా ఏకమవుతున్నారు. అమెరికా ఉత్పత్తులను నిషేధించాలన్న స్థాయికి ప్రచారం చేస్తున్నారు. ఇది ఒక భారత్‌లోనే కాదు...ప్రపంచ వ్యవప్తంగా వస్తోంది. ట్రంప్‌కు వ్యతిరేకంగా సొంత దేశంతో పాటు అంతటా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల ట్రంప్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన ఆన్‌లైన్ క్యాంపెయిన్లలో భాగస్వాములవుతున్నారు. 1500కు పైగా పోస్టులు 'ట్రంప్ ఈజ్ అన్‌ఫిట్ ఫర్ ఆఫీస్' అనే హ్యాష్‌ట్యాగ్‌తో, 'అరెస్ట్ ట్రంప్' అనే హ్యాష్‌ట్యాగ్, కీలక పదాలతో కూడిన పోస్టులు 1900 ఉన్నాయి. దాదాపు 300 మంది నెటిజన్లు వ్యక్తిగత దూషణలు, అవమానపర్చే పదాలతో 3000కు పైగా పోస్టులు చేశారు.

-నినాదం, ఇంటర్ నెట్ డెస్క్

వివరాలు 6

### పాక్‌కు రూ.400 కోట్ల నష్టం

భారత్‌పై ద్వేషంతో..



2

పాకిస్థాన్ తీసుకున్న ఆ నిర్ణయం ఆ దేశానికి తీవ్ర నష్టం కలుగజేసింది. ఈ నిర్ణయం కారణంగా పాకిస్థాన్ రెండు నెలల్లోనే దాదాపు రూ.400 కోట్లు కోల్పోయింది.

# క్విట్ బీజేపీ..

## నినాదంతో ముందుకు వెళ్లాల్సిందే

### రాజ్యాంగం మార్చాలన్న కుట్రలో ఆ పార్టీ

- గాంధీభవన్‌లో క్విట్ ఇండియా కార్యక్రమంలో పీసీసీ చీఫ్
- ఏఐసీసీ ఆదేశాల మేరకే జనహిత పాదయాత్ర
- పాదయాత్రకు పెద్దఎత్తున స్పందన

### బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

- మీడియా చిట్‌చాట్‌లో మహేశ్‌కుమార్ గౌడ్

**ఏఐసీసీ ఆదేశాల మేరకే జనహిత పాదయాత్ర చేస్తున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ పాద యాత్రకు పెద్దఎత్తున స్పందన వచ్చిందన్నారు. ప్రజలు కూడా నేరుగా వచ్చి కలుస్తున్నారని అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు.**

**హైదరాబాద్, ఆగస్టు9(నినాదం):**

రాజ్యాంగం మార్చాలని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బిజెపి చర్యలన్నీ ఈ కోవలో భాగంగానే సాగుతున్నాయని అన్నారు. శనివారం గాంధీభవన్‌లో క్విట్ ఇండియా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జెండా ఎగరవేశారు. క్విట్ బిజెపి నినాదంతోనే దేశానికి రక్ష అన్నారు. అలాగే.. ఎలక్షన్ కమిషన్‌పై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శించారు. ఈ సమావేశంలో టీ–పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. రాష్ట్ర, దేశ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

2



### ఆపరేషన్ సిందూర్‌లో 5 జెట్లను కూల్చేశాం

- 'ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ సాయంతో..
- ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్‌సింగ్



**న్యూఢిల్లీ,ఆగస్ట్9(నినాదం):**

ఆపరేషన్ సింధూర్ సందర్భంగా పాకిస్తాన్‌కు చెందిన ఐదు ఫైటర్ జెట్లను కూల్చేశామని ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ సాయంతో ఐదు పాకిస్తాన్ జెట్లను పేల్చిపడేశాము. ఐదు జెట్లను మాత్రమే కాకుండా.. ఓ భారీ 'ఎయిర్‌బర్నీ ఎర్లీ వార్నింగ్ అండ్ కంట్రోల్ ఎయిర్ క్రాఫ్ట్'ను కూడా కూల్చేశాము. రెండు వైమానిక స్థావరాలు ధ్వంసం చేశాం. మే 9, 10 తేదీల్లో ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం.

▸▸తరువాయి 2లో

### మిలటరీ, సాంకేతిక అంశాలపై రష్యాతో భేటీ

**కొనసాగుతున్న అజిత్ దోవల్ పర్యటన**



**న్యూఢిల్లీ, ఆగస్టు9(నినాదం):**

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పర్యటన కొనసాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మొన్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమైన దోవల్.. తాజాగా ఆ దేశ ఉప ప్రధాని డెనిస్ మంతురోవ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మిలిటరీ–సాంకేతిక ఒప్పందాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపినట్లు రష్యా రాయబార కార్యాలయం ప్రకటించింది.

▸▸తరువాయి 2లో..

### సేవింగ్స్ ఖాతా బ్యాలెన్స్ 50వేలు




**ఐసిఐసిఐ బ్యాంక్ నిర్ణయం**

ప్రైవేట్ రంగానికి చెందిన ఐసీఐసీఐ బ్యాంక్ తన సేవింగ్స్ ఖాతాల కనీస సగటు- బ్యాలన్స్ నిబంధనల్లో భారీ పెంపు చేస్తున్నట్లు- ప్రకటించింది.



### మేం లేకుండా శాంతి చర్చలా?

**రష్యాతో ఎటువంటి రాజీలు చేయబోం**

**ట్రంప్, పుతిన్ భేటీపై జెలెన్స్కీ వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య జరగనున్న శిఖరాగ్ర సమావేశాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ శనివారం తీవ్రంగా వ్యతిరేకించారు. ఉక్రెయిన్ ప్రత్యక్ష ప్రమేయం లేకుండా కుదిరిన ఏదైనా ఒప్పందం అసమర్థమైనది, ప్రమాదకరమైనది అని అన్నారు.

▸2లో..

### ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపే లక్ష్యం

**చంద్రబాబు ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు**

అమరావతి, నినాదం:

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ సోదర సోదరీమణులకు ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఏజెన్సీ ప్రాంతాలను మైదాన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.



# 334

## రాజకీయ పార్టీల గుర్తింపు రద్దు

### జాబితా నుంచి తొలగింపు నిర్ణయం తీసుకున్న ఈసీ

### బీహార్ ఓట్ల రివిజన్‌ను సమర్థించుకున్న ఈసీ

దేశంలో రాజకీయ పార్టీల జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం సవరించింది. గుర్తింపు పొందని 334 రాజకీయ పార్టీలను జాబితా నుంచి తొలగించింది. నిబంధనల ప్రకారం.. ఈసీ వద్ద నమోదైన రాజకీయ పార్టీలు ఆరేళ్లలో కనీసం ఒక్క ఎన్నికలోనైనా పోటీ చేయాల్సి ఉంటుంది.




### తెలంగాణలో ఎన్‌టిపిసి 80వేల కోట్ల పెట్టుబడి

**ఫ్లోటింగ్ సోలార్ ద్వారా 6,700 మెగావాట్ల ఉత్పత్తి**




తెలంగాణకు ఎన్‌టిపిసి పెద్ద గుడ్ న్యూస్ చెప్పింది. విద్యుత్ ఉత్పత్తి రంగంలో దేశంలోనే అగ్రగామి అయిన ఎన్టీపీసీ.. తెలంగాణ రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సన్నద్ధమైంది. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నాయకత్వంలోని ప్రతినిధుల బృందం సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయింది.

### హైకోర్టు ఆదేశాలకనుగుణంగా స్థానిక ఎన్నికలు

**కావాలనే రిజర్వేషన్లపై బీజేపీ రాద్ధాంతం : పొన్నం ప్రభాకర్**

ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని మా ప్రభుత్వం ఎక్కడా పేర్కొనలేదు..



## నా వ్యాఖ్యలు వెనక్కు తీసుకోను

మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం కమిషన్ నివేదికను కేబినెట్ లో చర్చించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్ లో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. పెద్ద ఎత్తున వాటాలు ముట్టినందునే ఆ కమిషన్ నివేదిక గురించి కనీసం పెదవి కూడా విప్పడం లేదని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేటీఆర్ ఇచ్చే లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. రాజకీయంగా నేరుగా ఎదుర్కొనే దమ్ములేకు చేసిన తప్పులు, పాపాల నుండి తప్పించుకునేందుకు లీగల్ నోటీసుల పేరుతో భయపెట్టాలని చూస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ను ఫోన్ ట్యాపింగ్ జరిగిందని మావద్ద సమాచారముంది. ఆధారాలున్నాయి. ఇదే విషయంపై ఏ గుడికైనా కుటుంబ సభ్యులతో కలిసి వస్తా. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని దేవుడి సాక్షిగా ప్రమాణం చేస్తా,అదే సమయంలో నువ్వు కూడా నీ భార్యాపిల్లలు, తల్లిదండ్రులతో కలిసి గుడికి వచ్చి ఫోన్ ట్యాపింగ్ జరగలేదని వాళ్లందరితో కలిసి ప్రమాణం చేస్తావా అని సవాల్ విసిరారు. దమ్ముంటే తన సవాల్ కు స్పందించాలని అన్నారు. రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈరోజు కరీంనగర్ లోని తన నివాసంలో బండి సంజయ్ కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, జర్నలిస్టులతో కలిసి రాఖీ సంబురాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి రాఖీలు కట్టి స్వీట్లు తిన్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానామిచ్చారు. ఏమన్నారంటే.. రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు. ఈ దేశ, ధర్మ రక్షణ కోసం కలిసికట్టుగా ఉంటూ నాకు నువ్వు రక్ష, నేను నీకు రక్ష అని చెప్పేలా జరుపుకునే పండుగ. ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని కోరుకుంటున్నా. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం చాలా విచిత్రమైంది అన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై కవితను విచారించాలా? అని అడిగిన ప్రశ్నకు.ఫోన్ ట్యాపింగ్ విషయంలో కల్వకుంట్ల కవితకు కూడా నోటీసులిచ్చి విచారణ జరపాలని కోరుతున్నా. అట్లాగే ఫోన్ ట్యాపింగ్ జరగలేదని హరీష్ రావును ప్రమాణం చేయమనండి చూద్దాం.కేసీఆర్ అరాచకాలవల్ల ఆనాడు రాష్ట్రంలోని సామాన్య ప్రజలు కూడా ఒకరికొకరు వాట్సాప్, సిగ్నల్ ద్వారా మాట్లాడుకునే వాళ్లంటే పరిస్థితి ఎట్లుందో అర్థం చేసుకోవచ్చుఅన్నారు.




## భారత్‌పై ద్వేషం.. పాక్‌కు రూ.400 కోట్ల నష్టం

**న్యూఢిల్లీ, ఆగస్టు9(నినాదం):**

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ ఎన్నో నిర్ణయాలు తీసుకుని వాటిని అమల్లోకి తీసుకొచ్చింది. దీంతో పాకిస్థాన్ కూడా భారత్‌కు వ్యతిరేకంగా కొన్ని నిర్ణయాలు తీసుకుంది. భారత్ విమానాలకు గగనతలాన్ని మూసేయడం ఆ వ్యతిరేక నిర్ణయాల్లో ఒకటి. అయితే పాకిస్థాన్ తీసుకున్న ఆ నిర్ణయం ఆ దేశానికి తీవ్ర నష్టం కలుగజేసింది. ఈ నిర్ణయం కారణంగా పాకిస్థాన్ రెండు నెలల్లోనే దాదాపు రూ.400 కోట్లు కోల్పోయింది. భారత్ నుంచి వచ్చే విమానాలను ఏప్రిల్ 24వ తేదీ నుంచి పాకిస్థాన్ తన గగనతలంలోకి అనుమతించడం లేదు. ఈ నిషేధం ఇప్పటికీ కొనసాగుతోంది. నిజానికి భారత్ నుంచి వెళ్లే అంతర్జాతీయ విమానాలు చాలా వరకు పాకిస్థాన్ గగనతలాన్ని వాడుకుంటాయి. పాక్ గగనతలం మీదుగా రోజుకు 100 నుంచి 150 భారతీయ విమానాలు ప్రయాణిస్తుంటాయి. ఇలా గగనతలాన్ని వాడుకున్నందుకు ఓవర్ ఫ్లైయింగ్ ఛార్జీలను చెల్లించాల్సి ఉంటుంది. ఒక్క బోయింగ్ విమానం పాక్ గగనతలం మీదుగా ప్రయాణిస్తే దాదాపు 580 డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. పాకిస్థాన్ గగనతలం మూసేయడంతో భారత్ విమానాలు వేరే మార్గాల్లో ప్రయాణిస్తున్నాయి. దీంతో ఆ ఓవర్ ఫ్లైయింగ్ ఛార్జీలను పాకిస్థాన్ కోల్పోయింది. ఏప్రిల్ 24 నుంచి జూన్ 20 మధ్యలో పాకిస్థాన్ ఎయిర్ పోర్ట్స్ అథారిటీకి రూ.410 కోట్ల నష్టం వాటిల్లింది. ఈ విషయాన్ని పాక్ రక్షణ మంత్రిత్వ శాఖ అక్కడి అసెంబ్లీలో వెల్లడిరచినట్లు డాన్ నివేదించింది. ఈ ఆంక్షల వల్ల పాకిస్థాన్ ఏడాదికి వేల కోట్ల రూపాయలను కోల్పోతుందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు.

## ఆపరేషన్ సిందూర్‌లో ఐదు జెట్లను కూల్చేశాం

మే 9వ తేదీ రాత్రి ఎక్కువగా పాక్ ఉగ్ర శిబిరాలపై దాడులు చేశాం. డ్రోన్, ఎస్ 400 గగనతల రక్షణ వ్యవస్థ బాగా పనిచేసింది. వారి యుద్ధ విమానాలు భారత గగనతలంలోకి ప్రవేశించకుండా అడ్డుకున్నాం. వాటిని ఎంతో సమర్థవంతంగా కూల్చిపడేశాం. ఆపరేషన్ సింధూర్‌తో పాక్‌కు స్పష్టమైన సందేశమిచ్చాం' అని ఆయన అన్నారు. కాగా, ఏప్రిల్ 22వ తేదీన జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. అమాయక పర్యాటకులను కాల్చి చంపారు. 26 మందిని బలి తీసుకున్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు చేసింది. దీంతో 100 మంది ఉగ్రవాదులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఉగ్రవాదులు పెద్ద సంఖ్యలో ప్రాణాలు పోగొట్టుకోవటంతో పాక్ తట్టుకోలేకపోయింది. యుద్ధానికి దిగింది. యుద్ధంలో భారీ ఎత్తున నష్టపోయింది. చివరకు తోకముడిచింది.

## మిలటరీ, సాంకేతిక అంశాలపై రష్యాతో భేటీ

పౌర విమానాల తయారీ, రసాయన పరిశ్రమ సహా ఇతర వ్యూహాత్మక రంగాల్లో ఉమ్మడి ప్రాజెక్టుల పురోగతిని ఇరుపక్షాలు సమీక్షించినట్లు పేర్కొంది. కాగా, ఈనెల 7న పుతిన్‌తో దోవల్ భేటీ అయిన విషయం తెలిసిందే. క్రెమ్లిన్ వేదికగా నిర్వహించిన ఈ సమావేశంలో రష్యా భద్రతామండలి సెక్రటరీ సెర్గీ షోయిగు, క్రెమ్లిన్ సహాయకుడు యూరి ఉషకోవ్ పాల్గొన్నారు. రష్యా చమురు కొనుగోళ్లతో భారత్‌పై అమెరికా అధిక సుంకాలు వధించిన వేళ దోవల్ మాస్కో పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు రష్యా అధినేత పుతిన్‌తో ప్రధాని ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ ఏడాదిలో స్వదేశంలో భారత్, రష్యా 23వ వార్షిక సమావేశం నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పిన మోడీ.. ఉక్రెయిన్ యుద్ధం పురోగతి విషయమై రష్యా అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. 'స్నేహితుడు పుతిన్‌తో సంభాషణ సమగ్రంగా, ఉపయుక్తంగా సాగింది. ఉక్రెయిన్ యుద్ధం తాజా అప్‌డేట్స్ విషయంలో ఆయనకు ఫోన్‌లోనే ధన్యవాదాలు తెలియజేశాను. భారత్, రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిపై కూడా ఇద్దరం చర్చించాం. అని మోడీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# క్విట్ బీజేపీ.. నినాదంతో ముందుకు వెళ్లాల్సిందే

మొదటిపేజీ తరువాయి

స్వాతంత్య ఉద్యమం ఏ విధంగా జరిగిందో నేటి యువత తెలుసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. 1942లో బ్రిటీ-ష్ పాలకులను తరిమి కొట్టాలని అనేక ఉద్యమాలు జరిగినప్పటికీ క్విట్ ఇండియా ఉద్యమం కీలకమైనదని ఉద్ఘాటించారు. డూ ఆర్ డై నినాదంతో మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమం చేశారని కొనియాడారు. నేడు అధికారంలో ఉన్న బీజేపీ.. కాంగ్రెస్ చరిత్రను తుడిచి వేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్.. నెహ్రూ, సర్దార్, సుభాష్ చంద్రబోస్ లాంటి నేతలను చరిత్రలో లేకుండా చేద్దామని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. స్వతంత్ర సంస్థలను వాడుకొని ప్రతిపక్షాలపై మోదీ ప్రభుత్వం కుట్ర పూరిత దాడి చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఎలక్షన్ కమిషన్.. బీజేపీ ఫ్రంటల్ ఆర్గనేషన్‌గా మారిందని ఆక్షేపించారు. ప్రశ్నిస్తే దేశ ద్రోహుల ముద్ర వేస్తున్నారని దుయ్యబట్టారు. క్విట్ బీజేపీ అంటేనే దేశానికి భవిష్యత్తు అని ఉద్ఘాటించారు. కులాలు, మతాల పేరిట బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలకు భవిష్యత్తు లేకుండా చేస్తోందని విమర్శించారు. దేశ స్వాతంత్య ఉద్యమంలో ఒక్కరంటే ఒక్కరూ కూడా బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు లేరని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ దేశ స్వాతంత్య కోసం ఉద్యమం చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఈ దేశ రక్షణ కోసం పని చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.



### ఏఐసీసీ ఆదేశాల మేరకే జనహిత పాదయాత్ర

ఏఐసీసీ ఆదేశాల మేరకే జనహిత పాదయాత్ర చేస్తున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ పాదయాత్రకు పెద్దఎత్తున స్పందన వచ్చిందన్నారు. ప్రజలు కూడా నేరుగా వచ్చి కలుస్తున్నారని అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. ప్రతినెల కొన్ని నియోజకవర్గాల్లో జనహిత పాదయాత్ర చేస్తానన్నారు. ఈ నెల చివరి వారంలో దీనికి రెండో దశ ఉంటుందని పేర్కొన్నారు. అనివార్య కారణాల వల్ల దిల్లీ ధర్నాకు ఖర్గే, రాహుల్ గాంధీ రాలేకపోయారని తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏఐసీసీ పరిశీలన చేస్తోంది. కొండా మురళి వ్యవహారం త్వరలో ముగిసిపోతుంది. అనిరుద్‌రెడ్డికి షోకాజ్ నోటీసు ఇచ్చారు.. వివరణ కూడా తీసుకున్నాం. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. బీసీల కోరిక న్యాయబద్ధమైనది. ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయి. భాజపా మిత్రపక్షాలపై 3.5 శాతం మాత్రమే ఈడీ కేసులున్నాయి. మిగిలిన 96.5 శాతం విపక్షాలపైనే ఉన్నాయి. కేంద్ర ఎన్నికల సంఘాన్ని భాజపా జేబులో పెట్టుకొని తిరుగుతోంది. అవినీతి అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం పద్ధతి ప్రకారం ముందుకు పోతుంది. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్‌పై సమగ్రంగా చర్చించి ముందకు వెళ్తాం. బండి సంజయ్ ఆరోపణలు అర్థరహితంగా ఉన్నాయని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి చిత్తశుద్ధి ఉంటే ఢల్లీలో ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు.ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. బీసీ జనాభా లెక్కలు తెలుసుకునేందుకే కులగణన చేసినట్లు- తెలిపారు. ఆ తరువాతే.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని చట్టం చేసిందని, చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు- చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు- తెలిపారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదంతోనే చట్టాలను ఢల్లీకి పంపామని పేర్కొన్నారు. కులగణన మోడల్‌ను రాహుల్, ఖర్గే ప్రశంసించారని హర్షం వ్యక్తం చేశారు. ధర్నాకు రాహుల్, ఖర్గే రాకపోవడంపై గల్లీ లీడర్లలా కిషన్‌రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు.

## 334 రాజకీయ పార్టీల గుర్తింపు రద్దు

**న్యూఢిల్లీ, ఆగస్టు9(నినాదం):**

దేశంలో రాజకీయ పార్టీల జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం సవరించింది. గుర్తింపు పొందని 334 రాజకీయ పార్టీలను జాబితా నుంచి తొలగించింది. నిబంధనల ప్రకారం.. ఈసీ వద్ద నమోదైన రాజకీయ పార్టీలు ఆరేళ్లలో కనీసం ఒక్క ఎన్నికలోనైనా పోటీ చేయాల్సి ఉంటుంది. అయితే, ఈ పార్టీలు 2019 నుంచి ఒక్క ఎన్నికలోనూ బరిలోకి దిగకపోవడంతో వాటిపై ఈసీ వేటు- వేసింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 334 పార్టీలను జాబితా నుంచి తొలగించినట్లు- ఎన్నికల సంఘం తెలిపింది. పేరుకు పార్టీలు పెట్టినప్పటికీ.. వీటికి భౌతికంగా ఎలాంటి కార్యాలయాలు అందుబాటులో లేవని వెల్లడిరచింది. ఇప్పటివరకు దేశంలో 2,854 గుర్తింపుపొందని పార్టీలు ఈసీ వద్ద రిజిస్టర్ అయి ఉన్నాయి. తాజా చర్యతో ఆ సంఖ్య 2,520కి తగ్గింది. ఎన్నికల సంఘం వద్ద ఉన్న డేటా ప్రకారం.. ప్రస్తుతం దేశంలో ఆరు జాతీయ పార్టీలుగా కొనసాగుతున్నాయి. 67 ప్రాంతీయ రాజకీయ పార్టీలు మనుగడలో ఉన్నాయి. ఇదిలావుంటే బీహార్ అసెంబ్లీ ఎన్నికల ముందు అధికారి పార్టీకి మద్దతుగా ఎన్నికల సంఘం వ్యవహరిస్తోందని.. 65 లక్షల ఓట్లను తొలగించిందంటూ విపక్ష పార్టీలు ఆరోపించాయి. పార్లమెంట్ వేదికగా ప్రతిపక్ష పార్టీలు ఆందోళనలు చేపట్టాయి. అంతేకాకుండా ఇటీవల ఢల్లీ వేదికగా రాహుల్‌గాంధీ ప్రత్యేక విందు ఏర్పాటు చేసి ఓట్ల కుట్రపై ప్రజెంటేషన్స్ ఇచ్చారు. తాజాగా ఇదే అంశంపై ఎన్నికల సంఘం స్పందించింది. బీహార్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై రాజకీయ పార్టీలు ఇప్పటివరకు ఎటువంటి ఫిర్యాదులు గానీ అభ్యంతరాలు సమర్పించలేదని వెల్లడిరచింది. ఓటర్ల జాబితా ప్రకటించిన దగ్గర ఇప్పటి వరకు ఎవరూ స్పందించలేదని పేర్కొంది. జూలై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. బీహార్‌లో జరుగుతున్న ఓట్ల ప్రత్యేక సర్వేపైనే సభలో ఆందోళనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం వాయిదాల పర్వం కొనసాగుతోంది.




అయితే ఈ ఆరోపణలను ఈసీ ఖండిరచింది. అనర్హులైన ఓటర్ల పేర్లనే తొలగిస్తున్నట్లు- తెలిపింది.

## తెలంగాణలో ఎన్‌టిపిసి 80వేల కోట్ల పెట్టుబడి

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణకు ఎన్‌టిపిసి పెద్ద గుడ్ న్యూస్ చెప్పింది. విద్యుత్ ఉత్పత్తి రంగంలో దేశంలోనే అగ్రగామి అయిన ఎన్టీపీసీ.. తెలంగాణ రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సన్నద్ధమైంది. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నాయకత్వంలోని ప్రతినిధుల బృందం సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ నివాసంలో జరిగిన ఈ భేటీలో తమ భవిష్యత్ ప్రణాళికలను సింగ్ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులపై దాదాపు రూ.80,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు ఎన్టీపీసీ తెలిపింది. ముఖ్యంగా ఫ్లోటింగ్ సోలార్ ద్వారా తెలంగాణలో సుమారు 6,700 మెగావాట్ల ఉత్పత్తి సాధ్యమని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ తరహా ప్రాజెక్టులు రాష్ట్రానికి శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా.. పర్యావరణ పరిరక్షణతోపాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని ఎన్టీపీసీ స్పష్టం చేసింది. భూమి వినియోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి వంటి అనేక లాభాలను ఈ తరహా ప్రాజెక్టులు అందిస్తాయని ముఖ్యమంత్రికి ఎన్టీపీసీ ప్రతినిధులు వివరించారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో థర్మల్, జల విద్యుత్ ఉత్పత్తిపై ఆధారపడుతున్న తెలంగాణకు, ఈ పునరుత్పాదక ఇంధన పెట్టుబడులు కీలక మలుపు అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి ఎన్టీపీసీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని పెద్ద రిజర్వాయర్లు, జలాశయాలు ఈ ఎ`లోటింగ్ సోలార్ ప్రాజెక్టులకు అనువైన వనరులుగా మారనున్నాయని నిపుణులు భావిస్తున్నారు.

## హైకోర్టు ఆదేశాలకనుగుణంగా స్థానిక ఎన్నికలు

**హైదరాబాద్, నినాదం:**

బీసీల రిజర్వేషన్లపై బీజేపీ పార్టీ కావాలనే రాద్ధాంతం చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా పేర్కొనలేదని స్పష్టంచేశారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కావాలనే బీజేపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు.. రాష్ట్ర, దేశ ప్రజలకు రాఖీ పౌర్ణమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. శనివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో వారి సోదరులకు మంత్రి సీతక్క రాఖీ కట్టారు. ఈ సందర్భంగా సీతక్కకు మంత్రి పొన్నం చీరను బహూకరించారు. సీతక్క నుంచి పొన్నం ప్రభాకర్ ఆశీర్వాదం తీసుకున్నారు. సీతక్కకు పొన్నం ప్రభాకర్ సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాఖీ పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ రాఖీ కట్టారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. సోదరి సీతక్క అంటూ ఆత్మీయంగా పలకరించి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి శ్రీధర్ బాబుకి మంథని నియోజకవర్గ మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## 1,50,159 కోట్లకు పెరిగిన భారత రక్షణరంగ ఉత్పత్తులు

**న్యూఢిల్లీ :**

భారతదేశ వార్షిక రక్షణ ఉత్పత్తి 2024-25 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో రూ.1,50,590 కోట్లకు పెరిగింది. ఇది 2023-24లో ఉన్న రూ.1.27 లక్షల కోట్లతో పోలిస్తే 18 శాతం వృద్ధిని సూచిస్తుంది. అంతేకాదు, ఈ పెరుగుదల 2019-20 ఆర్థిక సంవత్సరం నుండి చూస్తే, ఏకంగా 90 శాతం వృద్ధిని ప్రతిబింబిస్తుంది. అప్పట్లో దీని విలువ రూ.79,071 కోట్లుగా ఉంది. ఈ మైలురాయిని సాధించడంలో రక్షణ ఉత్పత్తి శాఖ, ఇంకా డీపీఎస్‌యులు, ప్రభుత్వ రంగ తయారీదారులు, ఇంకా ప్రైవేట్ పరిశ్రమలతో సహా అందరి సమిష్టి కృషిని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. ఇది భారతదేశ రక్షణ పారిశ్రామికరంగ పెరుగుదలకు స్పష్టమైన సూచికగా మంత్రి అభివర్ణించారు. ఢల్లీలో ఈ మేరకు రక్షణ మంత్రి వివరాలు వెల్లడిరచారు. డీపీఎస్‌యులు, ఇతర ఆయుధాలు మొత్తం ఉత్పత్తిలో దాదాపు 77 శాతం వాటాను కలిగి ఉండగా, ప్రైవేట్ రంగం 23 శాతం వాటాను కలిగి ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 21 శాతం నుండి 2024-25 ఆర్థిక సంవత్సరంలో 23 శాతానికి పెరిగిన ప్రైవేట్ రంగం వాటా, దేశ రక్షణ పర్యావరణ వ్యవస్థలో తన పాత్రను వెల్లడిచేస్తుంది. గత దశాబ్దంలో విధాన సంస్కరణలు, వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడం, స్వదేశీ తయారీపై వ్యూహాత్మక ముందుచూపు కారణంగా రక్షణ పరిశ్రమలోని ప్రభుత్వ, ప్రైవేట్ విభాగాలు రెండూ స్థిరమైన వృద్ధిని ప్రదర్శించాయి.

## రూ.200 కోసం గోవాలో తెలుగు జంటపై దాడి

### భర్త తలకు, భార్య ముఖానికి తీవ్ర గాయాలు

హైదరాబాద్, నినాదం:

గోవాలో మరో దారుణం చోటుచేసుకుంది.. గోవా విహార యాత్రలో ఉన్న హైదరాబాద్‌కు చెందిన ఓ జంటపై పనాజీ బస్‌స్టాండ్ వద్ద దాడి జరిగింది. బైక్ అద్దె విషయంలో జరిగిన చిన్నపాటి వివాదం ఘర్షణకు దారి తీసింది. వరుసగా సెలవులు రావడంతో.. హైదరాబాద్ కు చెందిన ఈ జంట గోవాలో గడిపేందుకు వెళ్లారు. అక్కడ ప్రయాణానికి బైక్ అద్దెకు తీసుకున్నారు. ఒప్పందం ప్రకారం.. బైక్‌ను సమయానికి తిరిగి అప్పగించినప్పటికీ.. బైక్ అద్దెకు ఇచ్చినవాళ్లు అదనంగా రూ.200 చెల్లించాలంటూ డిమాండ్ చేశారు. దీంతో ఎందుకు చెల్లించాలంటూ వారు.. బైక్ అద్దెకు ఇచ్చిన వారిని ప్రశ్నించారు. ఈ విషయంలో ఇరువురు మధ్య వాగ్వాదం తలెత్తింది.. ఈ క్రమంలో పనాజీ బస్‌స్టాండ్ సమీపంలో ఉన్న కొంతమంది బైక్ అద్దెకు ఇచ్చే వ్యక్తులు గుంపుగా వచ్చి జంటపై దాడికి పాల్పడ్డారు. దాడిలో హైదరాబాద్ వ్యక్తి తలకు గాయాలపాలయ్యారు. గర్భిణి అయిన మహిళకు ముఖం తీవ్రంగా ఉబ్బిపోయింది.




## సేవింగ్స్ ఖాతా బ్యాలెన్స్ 50వేలు

**న్యూఢిల్లీ, నినాదం:**

ప్రైవేట్ రంగానికి చెందిన ఐసీఐసీఐ బ్యాంక్ తన సేవింగ్స్ ఖాతాల కనీస సగటు- బ్యాలన్స్ నిబంధనల్లో భారీ పెంపు చేస్తున్నట్లు- ప్రకటించింది. ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చే ఈ మార్పు మెట్రో, అర్బన్, సెమీ-అర్బన్, గ్రామీణ బ్రాంచ్‌ల ఖాతాదారులందరిపై ప్రభావం చూపనుంది. ఈ పెంపుతో దేశీయ బ్యాంకులలో అత్యధిక 'కనీస సగటు- బ్యాలన్స్' ఐసీఐసీఐ బ్యాంక్‌దే అవుతోంది. కొత్తగా సవరించిన నిబంధనల ప్రకారం.. మెట్రో, అర్బన్ ప్రాంతాల ఖాతాదారులు సగటు-న 50,000 కనీస నిల్వ ఉంచాలి. ఇది ఇంతకు ముందు ఉన్న 10,000 నుంచి 50,000 కు పెరగడంతో.. ఐదు రెట్లు- పెరిగినట్టే. సెమీ-అర్బన్ బ్రాంచ్‌లలో కనీస బ్యాలెన్స్ 5,000 నుంచి 25,000కు పెరిగింది. అలాగే గ్రామీణ బ్రాంచ్‌లలో మాత్రం 2,500 నుంచి 10,000కు పెంచారు. ఇకపోతే, దేశంలోనే అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2020లోనే మినిమమ్ బ్యాలెన్స్ నిబంధనను పూర్తిగా రద్దు చేసింది. ఇతర బ్యాంకులు సాధారణంగా 2,000 నుంచి 10,000 వరకు మాత్రమే ఉంచేలా నిబంధనలు అమలు చేస్తుంటాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మెట్రో, అర్బన్‌లో 10,000, సెమీ-అర్బన్‌లో 5,000, గ్రామీణ బ్రాంచ్‌లలో 2,500గా ఉంచింది. బ్యాంకులు తమ రోజువారీ కార్యకలాపాలు, పెట్టు-బడుల ఖర్చులను తీర్చుకునేందుకు మినిమమ్ బ్యాలెన్స్ నిబంధనలను అమలు చేస్తాయి. ఈ పరిమితి కంటే తక్కువ నిల్వ ఉంచిన ఖాతాదారులపై జరిమానాలు కూడా వేస్తుంటాయి. ఐసీఐసీఐ బ్యాంక్ కూడా ఆగస్టు 1 నుంచి కొత్త నిబంధన అమలులోకి వచ్చిన తర్వాత సవరించిన ఫీజు చార్ట్ ప్రకారం జరిమానాలు విధించనుంది.



## మేం లేకుండా శాంతి చర్చలా?

మొదటిపేజీ తరువాయి

ఈ శుక్రవారం అలాస్కాలో జరగనున్న ఈ సమావేశం ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ముగించే దిశగా ఒక సంభావ్య అడుగుగా అభివర్ణించబడుతోంది. అయితే అమెరికా, రష్యా మధ్య ద్వైపాక్షిక చర్చల ద్వారా మాత్రమే శాంతిని సాధించవచ్చనే భావనను జెలెన్స్కీ ఖండిరచారు.తన అధికారిక టెలిగ్రామ్ ఖాతాకు పోస్ట్ చేసిన సందేశంలో ఉక్రేనియన్ నాయకుడు తన రాజ్యాంగం ద్వారా రక్షించబడిన దేశ ప్రాదేశిక సార్వభౌమాధికారం చర్చలకు అర్హమైనది కాదని పునరుద్ఘాటించారు. ఉక్రెయిన్ రష్యాకు తాను చేసిన పనికి ఎటువంటి అవార్డులు ఇవ్వదు అని జెలెన్స్కీ అన్నారు. ఉక్రేనియన్లు తమ భూమిని ఆక్రమణదారునికి ఇవ్వరు. ఉక్రెయిన్ లేని ఏవైనా పరిష్కారాలు అదే సమయంలో శాంతికి వ్యతిరేకంగా పరిష్కారాలు. అవి ఏమీ తీసుకురాలేవు. ఇవి నిర్జీవ పరిష్కారాలు అవి ఎప్పటికీ పనిచేయవు అని పేర్కొన్నారు. జెలెన్స్కీ వ్యాఖ్యలు ఉక్రెయిన్, యూరప్‌లో పెరుగుతున్న ఆందోళనలను ప్రతిబింబిస్తున్నాయి. ఈ శిఖరాగ్ర సమావేశంలో ఉక్రెయిన్‌ను పక్కనపెట్టి శాంతి ప్రక్రియను ఉక్రెయిన్, యూరోపియన్ ప్రయోజనాల నుండి దూరం చేయగలదని ఆందోళన చెందుతున్నారు. జెలెన్స్కీతో సంప్రదించే ముందు పుతిన్‌తో కలవాలని ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఆ ఆందోళనలను మరింత తీవ్రతరం చేసింది.

# శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలబెడుతాం

## పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని వర్గాలలో అభివృద్ధి చేసి అగ్రభాగాన నిలబెడుతామని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట కాలనీలో రూ.6 కోట్ల 36 లక్షల 78 వేల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ ను, పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్డగుట్ట కాలనీలో అందరికి అందుబాటులో ఉండే విదంగా, అన్ని హంగులతో మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించడం జరిగినదని, నేటితో ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. అడ్డగుట్టలో రూ. 6 కోట్ల 36 లక్షల 78 వేల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికై గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగినదని తెలియచేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని అన్నారు. మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ ను సకల సౌకర్యాలతో, అన్ని హంగులతో నాణ్యత ప్రమాణాలతో నిర్మించామని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడలేదని అన్నారు. పెళ్లిళ్లు చేసుకోవడానికి ఇందులో పైన స్టేజి పక్కన రెండు గదులు, దీపాలు, విశాలమైన హాల్, అధునాతన టైల్స్, పార్కింగ్ వంటి సకల వసతులతో నిర్మిస్తున్నామని అన్నారు. ఈ ఫంక్షన్ హాల్ కాలనీ వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, కాలనీ అభివృద్ధి సమస్యలపై చర్చించుకోవడానికి చిన్న చిన్న సమావేశాలు, బర్త్ డే పార్టీలు, వివాహాలు, పొదుపు సమాఖ్య మహిళా ప్రతినిధులు సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి కూడా ఉపయోగపడుతుందని అన్నారు. సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా భవనం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.


హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093,
రిజిస్టర్డ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా.
www.hindujahousingfinanace.com

అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులు పూర్తైన తరువాత దిగువ తెలిపిన రుణగ్రహీత/లు/హామీదారు/లుకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. సదరు రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు నిబంధనలోని నిబంధన 8తో చదవబడే సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు భౌతికముగా స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత/లు/ హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం | తేదీ నాటికి రావలసిన బకాయి మొత్తం | భౌతికంగా స్వాధీనతా తేదీ |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ మేకల బాల్ రాజు రుణగ్రహీత, 2. శ్రీమతి సావిత్రమ్మ తోడెల్ల సహ-రుణగ్రహీత, నివాసం: ఇం.నెం. 1-42, భీరంపూర్ గ్రా॥, మద్దూర్ మం॥, నారాయణపేట జిల్లా, తెలంగాణ, ఇండియా-509411. రుణ ఖాతా నెం. AP/HDB/MBNR/A0000000866. | 16.04.2024 & రూ. 7,66,473/- (రూపాయలు ఏడు లక్షల అరవై ఆరు వేల నాలుగు వందల డెబ్బై మూడు మాత్రమే) | 09.08.2025 & రూ. 10,02,760/- | 30-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తెలంగాణ రాష్ట్రం, నారాయణపేట జిల్లా, మద్దూరు మం॥, భీరంపూర్ గ్రా॥, వద్ద మొత్తం భూమి విస్తీర్ణము 252.27 చ॥గ॥లు గల నివాస ఇం.నెం. 1-42 యావదాస్తి, సరిహద్దులు: ఉత్తరం: మేకల కిష్టప్ప ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: గ్రామ పంచాయతీ రోడ్డు, పడమర: ఆవలింటి హనుమంతు ఇల్లు. | | | |

ఈ ఆస్తితో వ్యవహరించరాదని ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా పైన తెలిపిన డిమాండ్ మొత్తానికి మరియు దానిమీద తదుపరి వడ్డీకి హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు/హామీదారు/లులను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ప్రదేశం: కరీంనగర్,
తేది: 09.08.2025,

సం/- (అధీకృత అధికారి)
హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


## కన్నుల పండువగా పడాల రామారెడ్డి

# లా కళాశాల 19వ స్నాతకోత్సవం






**హైదరాబాద్ :** పడాల రామారెడ్డి లా కళా శాల 19వ స్నాతకోత్సవాన్ని శనివారం, ఆగస్టు 9, 2025న శ్రీ సత్యసాయి నిగమాగమం, హైదరాబాదులో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక కళాశాల స్థాపించి 37 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, కళాశాల వ్యవస్థాపకులు దివంగత శ్రీ పడాల రామారెడ్డి స్మృతికి నివాళిగా జరిగింది. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి గౌరవనీయులు శ్రీ జస్టిస్ కె. లక్ష్మణ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఆయన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలాకిష్ట రెడ్డి గౌరవ అతిథిగా పాల్గొని, పట్టభద్రులకు వృత్తిపరమైన నీతి నియమాలపై ప్రమాణం చేయించారు. స్నాతకోత్సవంలో, వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన 42 మంది విద్యార్థులకు జస్టిస్ కె. లక్ష్మణ్ చేతుల మీదుగా బంగారు పతకాలను ప్రదానం చేయబడ్డాయి. సుమారు 500 మంది L.L.B (3-సంవత్సరాలు, 5-సంవత్సరాల ఇంటిగ్రేటెడ్) L.L.M విద్యార్థులు తమ డిగ్రీలను అందుకున్నారు. ఈ సందర్భంగా జస్టిస్ లక్ష్మణ్ సమగ్రత, న్యాయం, మరియు సమాజ సేవ వంటి విలువలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు రాజ్యాంగ సూత్రాలను పాటిస్తూ సామాజిక న్యాయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. డా. బాలాకిష్ట రెడ్డి తన ప్రసంగంలో, గ్రాడ్యుయేట్లు నిరంతర అభ్యాసాన్ని బాధ్యతాయుతమైన సమాజ సేవను స్వీకరించాలని ప్రోత్సహించారు. కార్యక్రమం జాతీయ గీతంతో ముగిసింది. ప్రిన్సిపాల్ డాక్టర్ పి. విజయ కళ్యాణి అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిన్నటి వరకు అడవిలో అక్క

# నేడు ఓ అన్నకు చెల్లి

### 40 ఏండ్లకు నెరవేరిన రాఖీ కల



**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 9(నినాదం) :** సాయుధ పోరాటంతోనే ప్రజా సమస్యలకు పరిష్కారం అంటూ అడవి బాట పట్టి 40 ఏండ్లుగా ఉద్యమ బాటలోనే నడిచిన కామ్రేడ్ బత్తుల గంబాలు అలియాస్ పసుల వసంత ఈ ఏట తన అన్నకు రాఖీ కట్టి నాలుగు దశాబ్దాల కలను నెరవేర్చుకొంది. జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన 40 ఏండ్ల క్రితం విప్లవోద్యమ భావాలకు అకర్షితురాలై మావోయిస్టు పార్టీలో చేరింది. ఆనాటి నుంచి అజ్ఞాత జీవనంలో గడిపిన కామ్రేడ్ బత్తుల గంబాలు అలియాస్ పసుల వసంత గత కొన్ని నెలల క్రితం అనారోగ్య కారణాలతో ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయారు. అప్పుడే జగిత్యాల జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. అప్పటికే మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీ సభ్యురాలు హోదాలోనూ, నార్తు బస్తరు డివిజన్ ఇంచార్జి హోదా లో పనిచేసిన కామ్రేడ్ బత్తుల గంబాలు అలియాస్ పసుల వసంత లొంగిపోటుతో అప్పుడే జగిత్యాల జిల్లాలో సంచలనం రేపింది. జనజీవన స్రవంతి లోకి చేరిన బత్తుల వసంత అలియాస్ మమతక్క ఇటీవల నాలుగు నెలల క్రితం తన స్వగ్రామానికి వచ్చింది. రాఖీ పౌర్ణమి రోజున తన అన్న బత్తుల రాజంకు రాఖీ కట్టి 40 ఏండ్లుగా కోల్పోయిన అన్నా చెల్లెళ్ళ అనుబంధాన్ని పొందిందని సిరికొండ వాసులు అంటున్నారు.

## పవిత్రమైన సోదరీ సోదర బంధానికి

# ప్రతీక రక్షాబంధన్ : రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** రాఖీ చూడడా నికి కేవలం ఒక దారపుపోగే కానీ, దాని విలువ వెలకట్టలేని మమతల పెన్నిధి, రక్షాబంధన్ పవిత్రమైన సోదరీ సోదర బంధానికి అది ప్రతీక అని, మహాభారతంలో ద్రౌపది, శ్రీకృష్ణుల అనుబంధం ఈ బంధం గొప్పతనాన్ని చాటిచెబుతుందని రవికుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని హఫీస్ పేట్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్, బోయిని మహేష్, అనూష యాదవ్, మహిళా మోర్చా నాయకురాలతో కలిసి శేరిలింగంపల్లి మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఖీ మన సనాతన సంస్కృతిలో కేవలం సోదర సోదరీల బంధమే కాదు, అది విశ్వాసం, రక్షణ, బాధ్యతల ప్రతీక అని అన్నారు. ఈ పవిత్ర బంధం సమాజాన్ని ఏకం చేస్తూ, సేవా భావంతో దేశ నిర్మాణం వైపు నడిపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు, తెలంగాణ రాష్ట్ర సోదరీమణులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.


IN THE COURT OF HON'BLE
ADDL. DISTRICT JUDGE,
R.R.DISTRICT, AT: CHEVELLA.
O.S.NO. 764 OF 2025

Between :
Bakka Vasantamma & others. ...Plaintiff's
AND
U.Shamaiah and others. ....Defendants

To:
Sri Uppalagalla Mallaiah,
S/o late Venkaiah,
R/o Chilkoor village, Moinabad (M)R.R.Ddistrict.

Please be informed that my clients Smt. Bakka Vasantamma & others have filed civil suit for partition, declaration and injunction in respect of Land in Sy.No. 675,747, 748, 752 and 753 of Chilkoor (V) Mainabad (M) R.R.District on the file of above Hon'ble Court.

The Ilon'ble Count directed You (Defendant No.16) to appear in person or through Advocate on 26-09-2025 at 10:30 a.m. failing which the matter will be decided as per law.

#BY ORDER OF COURT//
M.A.QUADEER
ADVOCATE.
Office at: H.No. 16-7-142,
Azampura clock tower,
Chaderghat, Malakpet,
Hyderabad - 500 024.
Cell: 9701537450;
Email: globallawco6@gmail.com


# ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భవ వేడుకలు

### యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన డీవీఆర్, గోనె ప్రతాప్ రెడ్డి




**చేవెళ్ల ఆగస్టు9(నినాదం) :** యువజన కాంగ్రెస్ 65 వ ఆవిర్భవదినోత్సవ వేడుకలను చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్గారి కార్తీక్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహిపాల్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి పాల్గొని యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువజన కాంగ్రెస్ నాయకులకు యువజన కాంగ్రెస్ 65 ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో రావడంలో యువజన కాంగ్రెస్ కీలకపాత్ర పోషించింది అన్నారు. కాంగ్రెస్ పార్టీనే యువతకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రానున్న రోజుల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, గుండాల పిఏసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి,పాండు యాదవ్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ సర్పంచులు ధవల్గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, శంకర్, పిఏసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, రావులపల్లి దర్శన్, మైనార్టీ నాయకులు ఎండి ఖదీర్, అల్లాడ మహేందర్ రెడ్డి, యువజన నాయకులు పూలగూరల మహేశ్వర్ రెడ్డి వెంకటేష్ ఆలూరు పైండ్ల ప్రశాంత్ రెడ్డి శ్రీపాల్ యాదవ్ ప్రశాంత్ అనిల్ యాదవ్ మహేందర్ మల్లేష్ చింటూ శ్రీనివాస్ యాదవ్ గణేష్ యాదవ్ వెంకటేష్ మహేందర్ శేఖర్ జాఫర్ నవీన్ గౌడ్ రవి కిరణ్ గౌడ్ మహేందర్ ప్రశాంత్ విజయ్ ఉపేందర్ మహేందర్ రెడ్డి యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దోస్త్ స్పాట్ అడ్మిషన్లలో ప్రభుత్వ

# డిగ్రీ కళాశాలలకు అవకాశం కల్పించాలి

### అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి



**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు9 (నినాదం) :** వివిధ కారణాల చేత ఇప్పటివరకు రాష్ట్రంలో డిగ్రీ అడ్మిషన్లు పొందని విద్యార్థులకు కల్పిస్తున్న స్పాట్ అడ్మిషన్ల సౌకర్యం అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు వర్తింపచేయాలని దోస్త్ కమిటీని డిమాండ్ చేస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సురేందర్ రెడ్డి అధ్యక్షులు డాక్టర్ గోపి అన్నారు. శనివారం అయన జగిత్యాల లో మాట్లాడుతూ దోస్త్ ప్రక్రియ ద్వారా డిగ్రీ కోర్సుల్లో జరుగుతున్న అడ్మిషన్లలో భాగంగా స్పాట్ అడ్మిషన్లు ఈనెల 13, 14 వ తేదీల్లో జరగడానికి దోస్త్ కన్వీనర్ షెడ్యూల్ ను ప్రకటించారని, వాటిలో కేవలం ప్రైవేట్ కళాశాలలకు మాత్రమే అవకాశం కల్పించారని ఇది పూర్తిగా అర్థరహితమని, అనాలోచితమని, అసంబద్ధమని వారన్నారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం పది సంవత్సరాలు పూర్తయినందున, ఈ విద్యా సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలోని కళాశాలల్లో అడ్మిషన్లకి తెలంగాణ విద్యార్థులకు మాత్రమే అవకాశం కల్పిస్తూ, ఇప్పటివరకు నాన్ లోకల్ కింద గుర్తించబడిన విద్యార్థులకు డిగ్రీ అడ్మిషన్లలో అవకాశం ఇవ్వలేదన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 15 ప్రకారం నాన్ లోకల్ గా గుర్తించబడిన వారికి ఇస్తున్న ఏకైక అవకాశం స్పాట్ అడ్మిషన్లు మాత్రమేనని దీంట్లో చాలామంది విద్యార్థులు చేరే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు అవకాశం ఇవ్వక పోవడంతో సీటు పొందలేని విద్యార్థులు కేవలం ప్రైవేటు కళాశాలల్లో చేరాల్సి రావడం వల్ల చాలామంది విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో అధిక ఫీజులు చెల్లించడానికి ఇబ్బంది పడే అవకాశం ఉందని, అలాగే ప్రభుత్వ కళాశాలల్లో మిగిలిపోయిన సీట్లు, అలా ఖాళీగానే ఉండి ప్రభుత్వ వ్యయం నిరూపయోగమవుతుందన్నారు. తప్పకుండా స్పాట్ అడ్మిషన్ల లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు అవకాశం ఇవ్వాల్సిందేనని సురేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ

# దినోత్సవం వేడుకలు

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీఐ నాగరాజు, ఏఎంసీ చైర్మన్ వాసు రాణి శ్రీను మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా తాటి



**దమ్మపేట, ఆగస్టు 9(నినాదం):** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ప్రక్కన ఉన్న కొమరం భీమ్, సోయం గంగులు విగ్రహాల వద్ద ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అశ్వారావుపేట సీఐ నాగరాజు మార్కెట్ కమిటీ ఛైర్మెన్ వాసం రాణి శ్రీను, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు పాల్గొని జండా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యులు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆదివాసి సాంప్రదాయాల సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఆదివాసులు ఐక్యంగా ఉండి హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆదివాసి ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు కొర్సా వెంకటేష్ దొర, తెల్లం రామారావు దొర, గడ్డం వెంకటేష్, రావుల శ్రీనివాసరావు, బండారు సూర్య నారాయణ, తంబళ్ల రవి, వాడే వీరాస్వామి మాట్లాడుతూ జీ వో నెంబర్ 3 పటిష్టంగా అమలు చేయాలనీ అలాగే 1/70 చట్టాన్ని అమలు చేయాలని, ఆదివాసి దినోత్సవం రోజున ప్రభుత్వం అధికారికంగా సెలవు దినం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆదివాసి దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, స్థానిక మాజీ జడ్పీటిసి సున్నం నాగమణి, మాజీ ఏఎంసి వైస్ ఛైర్మెన్ కొయ్యల అచ్చుతరావు, ఆదివాసి సంఘాల ఐక్యవేదిక నాయకులు కుంజా చినబాబు, సోయం వీరభద్రం, సున్నం శ్రీను, పర్సిక మారేష్, తాళ్ళ దుర్గయ్య, ఆళ్ళ జంగం, తాటి చందర్ రావు, గుళ్ల రాంబాబు, అప్పిరెడ్డి వెంకన్న బాబు, చాప నాగరాజు, కట్టం ఏర్రప్ప, కుర్షం చిన్నారాజులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల పరిరక్షణలో

# ఎల్లప్పుడూ ముందుంటా : ఎమ్మెల్యే

### ఓయూలో ఆదివాసీలతో నృత్యం చేసి అలరించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, ఆగస్టు 9(నినాదం) :** ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఉస్మాని యా యూనివర్సిటీ ఆవరణలో విద్యార్థులు, అనుబంధ సంఘాల నాయకులు, ఆదివాసీ ప్రముఖులు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అశ్వారావుపేట నియోజ కవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొని ఆదివాసి సోదరీ సోదరీమణులతో కలిసి పాటలు పడుతూ నృత్యం చేసి అందరినీ అలరించారు. అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలతో పాటు ఆదివాసి సోదర సోదరీమణుల సాంస్కృతిక సంపద జీవన విధానం సంప్రదాయాలపై హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆదివాసి సమాజ అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం ఉపాధి అవకాశాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆదివాసి హక్కుల పరిరక్షణలో ఎల్లప్పుడూ ముందుంటానని స్పష్టం చేశారు.


# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ఎంపీ, ఎమ్మెల్యే



**అల్వాల్, ఆగస్టు 9 (నినాదం న్యూస్) :** ఆనంద్ బాగ్ చౌరస్తాలో నిర్వహించిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో మల్కాజ్గిరి ఎంపి ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని, అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహిం చారు. ఎంపీ ఈటెల రాజేందర్. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి భక్తి, సత్సంప్రదాయాల పరిర క్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత, రాము యాదవ్, మల్కాజ్గిరి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు హేమంత్ పటేల్, చిన్న యాదవ్, నవీన్ యాదవ్, సురేష్, రాజశేఖర్, శ్రీధర్ వాసు నరహరి, రామకృష్ణ, వీకే మహేష్, చిన్న యాదవ్, ఇతర నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి

# రాఖీ కట్టిన మహిళలు



**అల్వాల్, ఆగస్టు 9 (నినాదం న్యూస్) :** మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాం పు కార్యాలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళలు గౌరవనీయ ఎమ్మెల్యే గారికి రాఖీ కట్టి, అక్కాచెల్లెళ్ల బంధాన్ని ప్రతిబింబించే ఈ సాంప్రదాయాన్ని ఎంతో సౌభ్రాతృభావంతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూఅమ్మాయిలు, మహిళలు సమాజ అభివృద్ధికి మూలస్తంభాలు. మహిళల రక్షణ, సంక్షేమం నా మొదటి కర్త వ్యం. ఈ రాఖీ నాకు ఆ బాధ్యతను మరింత గుర్తు చేస్తుందిఅని పేర్కొన్నారు.అదే విధంగా రాఖీ పౌర్ణమి ప్రేమానుబం ధాలకు, సహోదరత్వానికి ప్రతీక అని తెలిపారు. దేశవ్యాప్తంగా జరుపుకునే రక్షా బంధన్ పండుగ, ఆడబిడ్డలు తమ అన్నలకు జీవితాంతం అండగా ఉండా లని ఆశిస్తూ కట్టే రక్షాబంధనం భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనమని అన్నారు. ప్రజల్లో సహోదర భావాన్ని పెంపొందించే ఈ పండుగను నియోజకవర్గ ప్రజలంతా ఆనందోత్సాహాల్లో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీతరాము యాదవ్, బీఆర్ఎస్ మహిళా నాయకులు శ్రీదేవి, సూలోచన, సరిత, శారద దేవి,తో పాటు పార్టీ కార్యకర్తలు, మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు

# రాఖీ కట్టిన మహిళా కాంగ్రెస్ నేతలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 9 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్దకు మహిళ కాంగ్రెస్ నాయకురాళు ్ళ,కార్యకర్తలు,అక్కచెల్లమ్మలు పెద్దసంఖ్యలో తరలివచ్చి మాజీ ఎమ్మెల్యే కు కోలాట నృత్యాలు, శంకు ధ్వనులతో స్వాగతం పలికి ప్రతి ఒక్కరు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం నుండి పెద్దసంఖ్యలో తరలివచ్చిన అక్కచెల్లమ్మలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములతో పాటు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోదర, సోదరిమణుల అందమైన అనుబంధానికి ప్రతీకగా, ప్రేమతో పరస్పర రక్షణకు ప్రతిరూపం రాఖీ పండుగ మాత్రమే అన్నారు. రాఖీ పౌర్ణమి ద్వారా అక్కచెల్లమ్మలు మీ అందరి జీవితంలో వెలుగులుజిమ్మేలా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మహిళ కాంగ్రెస్ నాయకురాళ్ళు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# అక్క చెల్లెల ఆశీర్వాదం అన్నదమ్ముల ఎదుగుదలకు నాంది



**మహేశ్వరం, ఆగస్టు 9 (నినాదం న్యూస్) :** అక్కా చెల్లెళ్ళ ఆశీర్వాదం అన్నదమ్ముల ఎదుగుదలకు నాంది అని టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం రాఖీ పౌర్ణమి రాఖి పండుగ సందర్భంగా టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ రాఖి కడుతున్న అక్కా చెల్లెళ్ళు ఈ కార్యక్రమం లో అమ్మ ఆయిళ్ళ లక్ష్మమ్మ, అక్కా చెల్లెళ్ళు కరుణశ్రీ, ఉమాదేవి, రేణుక దేవి కల్పనా దేవి మరియు రాజేష్ గౌడ్ కరుణశ్రీ, ఫనీంద్ర, తేజశ్విని, శిరీష, ధన్ను, ఫలానీష్, సుఘంద్, నిధి, ధనశ్రీ పాల్గొన్నారు .

# కొలన్ హన్మంత్ రెడ్డికి రాఖీ కట్టిన మహిళలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 9 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, రాఖీ పౌర్ణమి సందర్భంగా పలువురు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మహిళలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని బాచుపల్లి లోని తన నివాసం వద్ద కలిసి, రాఖీలు కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలందరూ సోదర సోదరి అనుబంధాలకు ప్రత్యేకంగా జరుపుకునే రక్షాబంధన్ వేడుకను ఆనందో త్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ మహిళలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపి అక్కా చెల్లెళ్లందరికీ ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా మహిళల రక్షణ, సంక్షేమం అందుబాటులో ఉంటుందని వివరించారు.

## ఘనంగా మహేష్ బాబు జన్మదిన వేడుకలు



**ఖమ్మం, ఆగష్టు 09(నినాదం):** సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దేవ భక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యంలో మహేష్ బాబు 50వ జన్మదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించారు . ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో మహా అన్నదాన , ముందుగా పలు దేవాలయాల్లో మహేష్ బాబు పేరు మీద పూజలు చేసి బాబు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆ దేవుళ్లను వేడుకున్నారు . అనంతరం మహేష్ బాబు పుట్టినరోజు కేకును కట్ చేసి అభిమానులకు మిఠాయిలు పంచారు . అనంతరం జిల్లా గౌరవ అధ్యక్షులు తోట రంగారావు – దమయంతి ఆధ్వర్యంలో 3 టౌన్ లో మహిళలకు చీరలు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దేవాభక్తుని కిషోర్ బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 9 తారీకు మాకు పండుగ రోజు , ఈరోజు కోసం మేమంతా ఎదురు చూస్తామని జిల్లా వ్యాప్తంగా అభిమానులు అందరు కూడా మహేష్ బాబు పుట్టినరోజుని పండుగ లాగా జరుపుకుంటూ ప్రజలకు ఉపయోగపడే సామాజిక సేవ కార్యక్రమాలు ఎన్నో చేయడం జరుగుతుందని తెలిపారు . దీనికి ప్రధానంగా మా ఘట్టమనేని కుటుంబమే కారణమని అన్నారు . మహేష్ బాబు ఇప్పటివరకు సుమారు 3500 మంది పిల్లలకు ఉచితంగా గుండె ఆపరేషన్ చేయించినారని , ఎక్కడ వారి దానగుణం చెప్పుకోవడం జరగలేదని , వారు చేసే దాన ధర్మాల్లో మేము చేసేది చాలా చిన్నదే అయినప్పటికీ వారి బాటలో ప్రయాణిస్తూ ప్రతి సంవత్సరం ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడే అనేక రకాల కార్యక్రమాలు జరుపుకుంటూ పోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మునగాల బాలు , సత్తుపల్లి నుంచి కే వెంకటేశ్వరరావు, ఖమ్మం నగర గౌరవ అధ్యక్షులు నాగర్జునపు బ్రహ్మం , పులిపాటి సంపత్ , గౌతమ్ , బుర్రి మోహన్ రావు , ఎన్ వెంకన్న , జి సుధాకర్ , చింతమల్ల గురుమూర్తి , ఏనుగు మహేష్ , బ్రహ్మం , ఊటుకూరి కృష్ణ , వి వి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుకు తృటిలో తప్పిన ప్రమాదం

### వెనుక చక్రాలు ఊడి స్కూటర్‌ను ఢీకొన్న టైర్లు





**మణుగూరు, ఆగస్టు 9 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు టిఎస్ఆర్టిసి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సుకు తృటిలో శనివారం ఘోర ప్రమాదం తప్పింది. వివరాల్లోకెళ్తే ఇలా ఉన్నాయి మణుగూరు టిఎస్ఆర్టిసి డిపోకు చెందిన TSO4UB0469 పల్లె వెలుగు బస్సు మణుగూరు నుండి భద్రాచలం వెళ్లి భద్రాచలం నుంచి మణుగూరు తిరుగు ప్రయాణంలో మిట్ట గూడెం వద్దకి రాగానే రన్నింగ్ లో బస్సు వెనుక భాగంలో టైర్లు ఊడిపోయి రోడ్డు పక్కన పొదల్లోకి దొల్లుకుంటూ వెళ్ళాయి. ఈ క్రమంలో అటుగా వస్తున్న స్కూటర్ ఈస్ట్ కు ఈ టైర్లు తలిగి దానిపై ఉన్న ఇద్దరు వ్యక్తులుతీవ్రంగా గాయపడటంతో వారిని భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సు వెనకాల టైరు ఊడిపోవడం బస్సు వెనుక భాగం అంతా రహదారికి గుద్దుకొని పెద్ద శబ్దం రావడంతో ప్రయాణికులు కేకలు వేశారు. ఈ బస్సు ప్రైవేట్ అద్దె బస్సుకావడంతో ఈ బస్సు మెయింటినెన్స్ బయట మెకానికల్ ద్వారానే మరమ్మత్తులు నిర్వహిస్తూ ఉంటారు. దీనిలో భాగంగానే మెయింటినెన్స్ లోపం వలన వెనుక టైరు ఊడిపోయి సైడ్ కాల్వలో పడటంతో తృటిలో పెద్ద ప్రమాదం తప్పినట్లు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదానికి గురైనప్పుడు బస్సులో సుమారు 60 మంది ప్రయాణికులతో కిక్కిరిసి ఉన్నట్లు ప్రయాణికులంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బస్సు నుంచి కేకలు పెట్టుకుంటూ రోడ్డుపైకి దూకి ప్రాణాలు రక్షించుకున్నామని ప్రయాణికులు తెలిపారు. బస్సు మెయింటినెన్స్ లో అజాగ్రత్తగా వ్యవహరించడం వలన ఈ ప్రమాదం జరిగినట్లు డిపోలో మెకానికల్ సూపర్వైజర్లు నిపుణుల సమాచారం బట్టి తెలుస్తుంది. ఇటువంటి నిర్లక్ష్య ధోరణి వలన బస్సులో ప్రమాదం జరిగితే ప్రయాణిస్తున్న ప్రయాణికుల ప్రాణాలకు ఎవరు బాధ్యులని వారుఆర్టీసీ యాజమాన్యాన్ని నిలదీస్తున్నారు.


## అవినీతి అన్యాయాలపై పోరాడుదాం

### యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 9 (నినాదం) :** యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హందాన్, నూడ చైర్మన్ కేశ వేణు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్ హాజరయ్యారు. యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్ యూత్ కాంగ్రెస్ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆధ్వర్యంలో 1966లో స్థాపించబడిందని అప్పటి నుండి కాంగ్రెస్ పార్టీలో, జాతీయ రాజకీయాల్లో యూత్ కాంగ్రెస్ క్రియాశీలక పాత్ర పోషించిందని దాని తర్వాత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ నాయకత్వంలో యూత్ కాంగ్రెస్ మరింత బలంగా మారి యువతకు రాజకీయ వేదికగా మారిందని ఆయన అన్నారు. యూత్ కాంగ్రెస్ అతిపెద్ద ప్రజాస్వామ్య యువజన సంఘం అని ,యూత్ కాంగ్రెస్ అనేకమంది సమర్థవంతమైన క్రమశిక్షణ కలిగిన జాతీయ , రాష్ట్ర నాయకులను తయారుచేసిందని, యూత్ కాంగ్రెస్ తయారుచేసిన నాయకులు భారతదేశం అభివృద్ధికి బాటలు వేశారని యూత్ కాంగ్రెస్ అంటే క్రమశిక్షణకు పోరాటానికి త్యాగానికి మారుపేరని ఆయన అన్నారు. మత తత్వ విద్వేష బీజేపీని కేంద్రంలో గద్దె దించి రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే యూత్ కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. యూత్ కాంగ్రెస్ లో పనిచేయడానికి యువ గొంతులు మాతో కలిసి రావాలని, అన్యాయం, అవినీతి, విద్వేషానికి వ్యతిరేకంగా ఐక్యంగా నిలబడాలని,మనమందరం కలిసి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మెరుగైన భారతదేశం కోసం పోరాటం చేద్దామని ,ప్రతి ఒక్కరికీ ఒక ప్రకాశవంతమైన భవిష్యత్తును అందిద్దామని ఆయన యువతను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామ్మర్తి గోపి, జెండా బాలాజీ ఆలయ చైర్మన్ లవంగం ప్రమోద్ ,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షు లు అనుపాల్ కిరణ్ , ఎండి అద్నాన్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆదిత్య పాటిల్, నరేందర్ గౌడ్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన సీపీ




**ఖమ్మం ప్రతినిధి (నినాదం):** ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్వహణను పరిశీలిం చెందుకు ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి, ట్రాఫిక్ నిర్వహణలో ఉన్న సవాళ్లను మరియు అవకాశాలను గురించి చర్చించారు. ముఖ్యంగా నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడానికి మరి యు ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి కృషి చేయాలని,ఎంఫోర్సమెంట్ పై దృష్టి పెట్టాలని అదేశించారు. సిసిటివి కెమెరాల విస్తరణ, ట్రాఫిక్ సమస్య, సంఘటన సమయంలో ప్రతిస్పందన, జరిమానాల వసూలు, ట్రాఫిక్ పరికరాలపై సమీక్ష జరిపారు. అదేవిదంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా వ్యక్తిగత సంస్థలు మరియు మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల సమన్వయంతో సరైన పార్కింగ్ స్థలాలను గుర్తించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాల పార్కింగ్ మరియు నిర్వహణను పరిశీలించారు.

# అన్ని భవనాలపై సోలార్ పవర్‌ప్లాంట్లు

**ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి**

**ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ఓఎఫ్ఆర్ భూముల వివరాలు పంపాలి**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



**ఖమ్మం ప్రతినిధి (నినాదం):** సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇట్టి సమీక్ష లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫారూఖీ, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ.. అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాదు నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఉంటే ఆయా కలెక్టర్లు హైదరాబాద్ కు పంపవచ్చని డిప్యూటీ సీఎం సూచించారు. గ్రామపంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నామని, అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీ భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిందని, ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్టు డిప్యూటీ సీఎం కలెక్టర్లకు వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించామని, ఈ నెలలోనే 16, 17 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, కలెక్టర్లు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా వారంలోగా వివరాలు పంపాలని, ఈ విషయాల్లో ఎలాంటి సందేహాలు ఉన్న విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, ఎన్పిడిసిఎల్ సీఎండీలు, రెడ్కో విసి, ఎండిని సంప్రదించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లను ఆదేశించారు.

సమీక్షలో పాల్గొన్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఖమ్మం కలెక్టరేట్ లో పార్కింగ్ షెడ్ లు సోలార్ ప్యానెళ్లతో నిర్మించినట్లు తెలిపారు. ఆదేశాల మేరకు కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాలు, ఇర్రిగేషన్ భూములు, దేవాదాయ భూముల వివరాలు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష లో విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఏడిఇ కమర్షియల్ నాగమల్లేశ్వర రావు, రెడ్కో జిల్లా మేనేజర్ అజయ్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాకు నువ్వు రక్షా.. నీకు నేను రక్షా...

# మనమిద్దరం ఈ దేశానికి రక్షా

**అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 9 (నినాదం) :** రాఖి పండగ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రాఖి వేడుకల్లో బిజెపి మహిళా నాయకురాళ్లు ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తాకి రాఖి కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని విదంగా కేవలం మన భారత దేశంలో సోదరాభావానికి ప్రతీకగా దేశం అంతట రాఖి పండుగ జరుపుకోవడం మన సోదర భావానికి నిదర్శనమన్నారు. ఇది అనాది కాలంగా వస్తుందని భారతదేశానికి ఒక గొప్ప చరిత్ర సంస్కృతి, సాంప్రదాయలు కలిగి ఉందని భారతీయులంతా నా సోదరిమనులంటు పరాయి స్త్రీ ని కూడా అక్కగా, చెల్లిగా చూసే గొప్ప సంస్కృతి మన దేశంలోనే ఉందని అన్నారు. అలాంటి సంస్కృతిని, సోదరాభావన్నీ పెంపొందించే పండుగే రాఖి అని ఈ రాఖి అనేది అన్న –చెల్లికి, అక్క – తమ్మునికి రక్షాగా ఉంటు మనమంతా ఈ దేశానికి భరతమాతకు రక్షా ఉండాలని సూచించారు. చిన్నప్పటి నుండే పిల్లలో సోదరాభావన్నీ, దేశ భక్తిని నింపే ఇలాంటి సాంప్రదాయ పండుగల ప్రాముఖ్యతను భావి తరాలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచరెడ్డి ప్రవళిక, మమతా, ఇందిరా, సుమిత్ర, హేమలత, వనిత, జ్యోతి, వరలక్ష్మి న్యాలం రాజు, నాగొల్ల లక్ష్మీనారాయణ, మాస్టర్ శంకర్, నారాయణ యాదవ్, మండల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

**అక్షర మహిళ మండలి ఆధ్వర్యంలో**

## రాఖీ వేడుకలు



**మణుగూరు ఆగష్టు 9 (నినాదం):** మణుగూరులో రాఖీ పౌర్ణమి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం రేణుక చౌదరి కాంగ్రెస్ పార్టీ మహిళా మండలి ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి ఆధ్వర్యంలో మహిళలు రాఖీ పౌర్ణమి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గురజాల గోపికి మహిళామూర్తులంతా రాఖీలు కట్టి ఆయన ఆశీర్వాదాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని గురజాల గోపి మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి అనే సందర్భం ప్రేమ అనురాగాలు బాంధవ్యాలు విరబూసే పండగే రాఖీ పౌర్ణమి ఆయన అన్నారు. అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లు రాఖీలు కట్టి పెద్దవారు ఆశీర్వాదం తీసుకోవటం ఈ పండగలో ప్రత్యేకత సంతరించుకుందని ఆయన అన్నారు. ఈ రాఖీ పౌర్ణమి రక్షాబంధన్ రక్షణ ఇచ్చేదే ఈ రాఖీ పౌర్ణమి దేవుడు ఆశీర్వాదంతో రక్షణ కల్పించడమే రాఖీ పౌర్ణమి ప్రత్యేకత. ఈ మహిళా మండలి మహిళలను గురిజాల గోపి వాళ్ళని ఆశీర్వదించి వారు ప్రేమ అనురాగాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మహిళా మణులకు స్వీట్లు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అక్షర మహిళా మండలి మహిళలు ఎండి షబానా, కోరి శ్యామల, దేరంగుల సుజాత, నాంపల్లి రమణ, కోరసపార్వతి పద్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాలు





కొమురం భీమ్ విగ్రహానికి నివాళులర్పించిన డి.ఎస్.పి

**మణుగూరు ఆగష్టు 9 (నినాదం):** ప్రపంచ ఆదివాసి దినోత్సవ ఉత్సవాలను మణుగూరులో శనివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకొని మణుగూరు చుట్టుపక్కల ప్రాంతాల ఆదివాసి బిడ్డలు పెద్ద ఎత్తులో మణుగూరు తరలివచ్చారు. మణుగూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్లో ఉన్న ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీమ్ విగ్రహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కొమరం భీమ్ కి అమర్ రహే కొమరం భీమ్ అంటూ నినాదాలు చేస్తూ ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అంబేద్కర్ సెంటర్లో ఉన్న కొమరం భీమవిగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం స్థానిక పోలీస్ డిఎస్పి రవీంద్రారెడ్డి సీఐ నాగబాబు ఎస్ఐ రంజిత్ ఆధ్వర్యంలో ఆదివాసీల ఆరాధ్య దైవంగా కొలిచే కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులకు ఎదురుండి పోరాడి ముచ్చెమటలు పట్టించిన మన్యం వీరుడు కొమరం భీముని ఆయన స్పష్టం చేశారు. 1901 లో జన్మించిన కొమరం భీము యుక్త వయసు నుంచే బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడుతూ జెల్ జంగల్ జమీన్ అనే నినాదంతో సాయుధ పోరాటం నిర్వహించిన మహాయోధుడని ఆయన స్పష్టం చేశారు. ఆదివాసి గిరిజన బిడ్డల కోసం బ్రిటిష్ పాలకులను వారి తుపాకు తూటాలను ఎదిరించి పోరాడిన ధైర్యవంతుడు కొమరం భీమ్ అని ఆయన అభివర్ణించారు. నేటి గిరిజన యువతరం మొత్తం కొమరం భీమ్ ఆసియా సాధన కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. పేదల హక్కుల కోసం భూమి భుక్తి కోసం ఆనాటి కాలంలో అగ్రవర్ణాలకు భూస్వాములకు పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గిరిజన మన్యం వీరుడు కొమరం భీమని ఆయన పేర్కొన్నారు. ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని గిరిజనులు పెద్ద ఎత్తులో నృత్యాలు చేస్తూ డోలు వాయిద్యాలతో తన జాతి సాంప్రదాయాలను కనువిప్పు కలిగే విధంగా గిరిజన యువకులు నృత్యాలు చేశారు. కొమరం భీమ్ ఆసియా సాధన కోసం ప్రతి ఒక్కరూ పోరాట తరిమిని పట్టించాలని ఆయన చూపిన అడుగుజాడల్లో ప్రతి గిరిజన యువకుడు నడవాలని స్థానిక డిఎస్పి రవీంద్రరెడ్డి స్పష్టం చేశారు. ఎందరో మహానుభావులు మన్యం వీరులు కొమరం భీమ్ లాంటివారు చూపించిన శాంతి మార్గాన్ని అహింస మార్గాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని డిఎస్పి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు.

# మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి



**దమ్మపేట, ఆగష్టు 9(నినాదం):** మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు సాయిల నరసింహారావు(నర్సీ) తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించిగా ఈ క్రమంలో వారి దశదినకర్మలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ క్రమంలో యువ నాయకుడు సాయిల నర్సిని పరామర్శించారు. అనంతరం దమ్మపేట మండల కేంద్రంలో వినాయక ఫంక్షన్ హాల్లో జరుగుతున్న కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి జెట్టి వెంకటేశ్వరరావు వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

**జిజ్జువరపు ప్రతాప్‌కు పొంగులేటి పరామర్శ....**

మండల పరిదిలోని మల్లారం కాలనీకి చెందిన జిజ్జువరపు ప్రతాప్ ను రాష్ట్ర రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం పరామర్శించారు. మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గంగాధర్ శ్రీనివాస్ మేనల్లుడైన ప్రతాప్ హైదరాబాద్ హెటిరో ఫార్మాలో ఉద్యోగం చేస్తూ డ్యూటీ ముగించుకొని తన రూమ్ కు వెళ్ళే క్రమంలో వేరొక ద్విచక్ర వాహనం ఎదురుగా అకస్మాత్తుగా ఆగడంతో దానిని తప్పించే క్రమంలో అదుపు తప్పి సిటి బస్ క్రింద పడ్డాడు. దీంతో వెన్నెముక కాలర్ బోన్, రిబ్స్ విరిగాయి. 45రోజులు హైదరాబాద్ సింధూ వైద్యశాలలో చికిత్స అనంతరం ఇంటికి తీసుకొచ్చారు. చేతులు పూర్తిగా పనిచేయకపోవడంతో విషయం తెలుసుకున్న మంత్రి వారి నివాసానికి వెళ్లి పరామర్శించి తాను అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ దిశలో మంత్రి శ్రీనివాసరెడ్డి కి ప్రతాప్ కుటుంబ సబ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు చామర్తి గోపిశాస్రి, చిన్నశెట్టి యుగంధర్, కక్కిరాల రమేష్,యరగొర్ల రాధాకృష్ణ ,రావు గంగాధరరావు, అన్నవరపు నాగేంద్ర తదితరులు ఉన్నారు.


# అక్కతో రాఖీ కట్టించుకున్న గంటలలోనే సోదరుడు మృతి



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 9 (నినాదం) :** రాఖీ పండుగ పురస్కరించుకుని సోదరుడితో రాఖీ కట్టించుకుని తిరుగు ప్రయాణమైన తమ్ముడికి మృత్యువు కంటైనర్ రూపంలో వచ్చి కబలించింది. దీంతో పండగ నాడు అ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. నిర్మల్ జిల్లా బాసర కు చెందిన సాయిబబ్లూ (21) మరో యువకుడి తో కలిసి బైక్ పై బాసర్ వెలుతుండగా నవీపేట్ మండలం జగ్గారావు ఫారం వద్ద కంటైనర్ డి కొట్టింది. ఈ ఘటనలో బబ్లూ అక్కడికక్కడే మృతి చెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డారు. సాయి బబ్లూ సోదరి నిజామాబాద్ నగరంలోని ఖిల్లా రోడ్డులో అత్తారింటిలో ఉండగా అక్క రాఖీ పండుగ బాసర్ నుంచి శనివారం ఉదయం వచ్చాడు. అక్కతో రాఖీ కట్టించుకుని బైక్ పై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సోదరుడు చనిపోయిన విషయం తెలిసి అక్క తో పాటు వారి తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. సాయిబబ్లూ స్థానిక దేవాలయంలో తాత్కాలిక ఉద్యోగి పనిచేస్తున్నట్లు సమాచారం.

**నూతన వధూవరులకు**

## ఆశీర్వాదం



**ఖమ్మం, ఆగష్టు 09(నినాదం):** కామేపల్లి మండలం టేకుల తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సపావట్ శంకర్ –పద్మ ల కూతురు శ్రీ దివ్య – తులసి గోపాలకృష్ణుడు ( ఆంధ్ర ప్రదేశ్, ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం, కలగర గ్రామ వాస్తవ్యులు బాణావత్ లచ్య – రాజమ్మ ల కుమారుడు) ల వివాహం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శనివారం నాడు ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి, కలకాలంమంచి దాంపత్యంతో, సుఖంగా జీవించాలని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అంతకుముందు ఉదయం రాఖీ పౌర్ణమి వేడుకలలో భాగంగా సోదరి తో రాఖీ కట్టించుకుని, ఆశీర్వాదం తీసుకుని ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ రాఖీ పౌర్ణమి రోజున, అక్క తమ్ముళ్లు, అన్నా చెల్లెలు ఎక్కడ ఉన్నా తమ సోదరులకు రాఖీలు కట్టడం వలన తమ బంధం మరింత బలపడే అవకాశం ఉందని, జీవితంలో కొన్ని సందర్భాల్లో జరిగే పొరపాట్లను కూడా సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని, నిజమైన బంధానికి రాఖి గుర్తుగా నిలిచిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెల్లెలు సైదమ్మ, కుటుంబ సభ్యులు మహేష్ బాబు, ధనలక్ష్మి కవిత, బానోతు నరసింహ నాయక్, బంధువులు మరియు తదితరులు పాల్గొన్నారు

# భిక్షాటనకు చిన్నారిని కొనుగోలు చేసిన జంట

**తండ్రే సూత్రధారి**

**కేసు ఛేదించిన రైల్వే పోలీసులు**

**రూ.5 వేలకు బాలికను భిక్షాటనకు విక్రయం**

**తండ్రితో పాటు**

**మరో ఇద్దరు నిందితుల అరెస్టు**




**విజయవాడ, ఆగస్టు9(నినాదం):** వ్యసనాలకు బానిసైన భర్త.. భార్యకు తెలియకుండా మూడేళ్ల కూతురును అపహరించి సహజీవనం చేస్తున్న ఒక జంటకు విక్రయించాడు.. తర్వాత ఏం తెలియనట్లుగా విజయవాడ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ కేసులో అసలు నిందితుడు తండ్రే అని పోలీసులు నిగ్గు తేల్చారు. ఈ మేరకు విజయవాడ ప్రభుత్వ రైల్వే పోలీసులు (జీఆర్పీ) ఇన్‌స్పెక్టర్ జె.వి.రమణ, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఫతేఆలీబేగ్‌లు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. బాపట్ల జిల్లా వేటపాలెం గ్రామానికి చెందిన సైకం మస్తాన్, వెంకటేశ్వరమ్మ భార్యాభర్తలు. వీరికి ఏడుగురు సంతానం. చెడు వ్యసనాలకు బానిసైన భర్త తరచూ భార్యతో గొడవలు పడుతుండేవాడు. నాలుగు నెలల క్రితం కుటుంబంలో గొడవలు జరగటంతో భార్య పిల్లలతో కలసి భర్తకు వేటపాలంలోనే దూరంగా ఉంటోంది. ఈ క్రమంలో ఈ నెల 6న సైకం మస్తాన్ భార్య ఇంటికి వెళ్లి ఆమెకు తెలియకుండా తన ఏడో సంతానం మూడేళ్ల శ్రావణిని తీసుకుని విజయవాడలో విక్రయించడానికి ప్రయత్నిస్తున్నాడు. విజయవాడ రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫాంపై మజ్జిగ ప్యాకెట్‌లు విక్రయిస్తున్న ప్రకాశం జిల్లా వేమవవరానికి చెందిన బొల్లా శ్రీనివాసులు, స్టేషన్ పరిసరాల్లో భిక్షాటన చేసుకుంటున్న సడేల చిన్నారి సహజీవనం చేస్తున్నారు. ఈ నెల 7న విజయవాడ స్టేషన్‌లో వారిని సైకం మస్తాన్ పరిచయం చేసుకుని తన బిడ్డను విక్రయిస్తానని తెలపడంతో ఆ చిన్నారితో భిక్షాటన చేయిస్తూ ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆలోచించారు. వారు రూ.5 వేలు ఇచ్చి చిన్నారిని కొనుగోలు చేసుకున్నారు. విజయవాడలోనే ఉంటే బాలిక ఆచూకీ తెలిసిపోతుందని భావించిన వారు రాజమండ్రిలో బాలికతో భిక్షాటన చేయించడానికి తీసుకువెళ్లారు. అనంతరం ఎక్కడ తనపై అనుమానం వస్తుందోనని తండ్రి మస్తాన్ ఏంతెలియ నట్లుగా అదే రోజు రాత్రి 10.30 గంటలకు తన బిడ్డను ఎవరో కిడ్నాప్ చేశారని ఒకసారి, రిజర్వేషన్ కౌంటర్ వద్ద తప్పిపో యిందని పొంతన లేకుండా జీఆర్పీ పోలీసులకు తెలిపాడు.

**ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన జీఆర్పీ**

తండ్రి ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు తల్లి లేకుండా మూడేళ్ల బిడ్డతో ఎందుకు వచ్చావని విచారణ చేయగా ఒకసారి భార్య చనిపోయిందని, మరోసారి ఆమె వదిలేసి వెళ్లిపోయిందని చెప్పాడు. పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తల్లి ఆచూకీ తెలుసుకుని ఆమెను పిలిపించారు. ఆర్పీఎఫ్ సహకారంతో స్టేషన్‌లోని సీసీ కెమేరాలను పరిశీలించిన పోలీసులు.. నిందితులు బాలికను తీసుకువెళ్తున్నట్లు గుర్తించారు. బస్‌స్టేషన్‌లోని సీసీ కెమేరాలను పరిశీలించగా విజయవాడ నుంచి రాజమండ్రి వెళ్లే బస్సు ఎక్కినట్లు గుర్తించి డ్రైవర్ నంబర్ తెలుసుకుని ఫోన్ చేసి అనుమానితుల వివరాలు చెప్పడంతో బాలికను తీసుకుని ఒక మహిళ, పురుషుడు బస్సులో ప్రయా ణిస్తున్నట్లు తెలుసుకున్నారు. రాజమండ్రి జీఆర్పీ పోలీసులకు సమాచారం అందించి వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీసులు అక్కడకు చేరుకుని బాలికతో పాటు ఇద్దరు నిందితులను విజయవాడ తీసుకువచ్చి బాలికను తల్లికి అప్పగించారు. తండ్రితో పాటు బాలికను కొనుగోలు చేసిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
www.hindujahousingfinanace.com
CIN U65922TN2015PLC10093

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్ఎఫ్ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్ఎఫ్ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | **1. శ్రీ కోటయ్య కోసనం ....రుణగ్రహీత, 2. శ్రీమతి రమాదేవి కోసనం ...1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీ జమదాగ్ని కోసనం 2వ సహ-రుణగ్రహీత,** నివాసం: డోర్ నెం. 6-95, బ్రహ్మంగారి దేవాలయం దగ్గర, మెయిన్ రోడ్, పసుమర్రు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616. **రుణ ఖాతా నెం. AP/VWD/VJDA/A000000410.** | **14/05/2025, రూ. 7,33,738/- (రూపాయలు ఏడు లక్షల ముప్పై మూడు వేల ఏడు వందల ముప్పై ఎనిమిది మాత్రమే)** | **06.08.2025** |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఐటం నెం. 1:** (రిజిస్టర్డ్ గిఫ్ట్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 1168/2015) ప్రకాశం జిల్లా, బల్లికురవ మం॥, కొనిదెన గ్రామపంచాయతీ, కొనిదెన శివారు, గంగపాలెం గ్రా॥ అసెస్‌మెంట్ నెం. 914, డోర్ నెం. 5-130/1 వద్ద ఉన్న ఆర్.ఎస్. నెం. 397/1లో 60.6 చ॥గ॥లు లేదా 50.6 చ॥మీ॥ల విస్తీర్ణము గల స్థలంలోని ఆర్‌సిసి దాబా గృహము యావదాస్తి అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా సరిహద్దులు: ఆర్‌సిసి 407 చ॥అ॥లు: తూర్పు: కోసనం రమేష్ ఆస్తి - 45.5 అడుగులు, దక్షిణం: రోడ్డు - 12.0 అడుగులు, పడమర: కోసనం కోటయ్య ఆస్తి (ఐటం నెం. 2) -45.5 అడుగులు, ఉత్తరం: రోడ్డు 12.0 అడుగులు, **ఐటం నెం. 2:** (రిజిస్టర్డ్ గిఫ్ట్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 1167/2015) ప్రకాశం జిల్లా, బల్లికురవ మం॥, కొనిదెన గ్రామపంచాయతీ, కొనిదెన శివారు, గంగపాలెం గ్రా॥ అసెస్‌మెంట్ నెం. 914, డోర్ నెం. 5-130/1 వద్ద ఉన్న ఆర్.ఎస్. నెం. 397/1లో 60.6 చ॥గ॥లు లేదా 50.6 చ॥మీ॥ల విస్తీర్ణము గల స్థలంలోని ఆర్‌సిసి దాబా గృహము యావదాస్తి అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా సరిహద్దులు: ఆర్‌సిసి 407 చ॥అ॥లు: తూర్పు: కోసనం కోటయ్య ఆస్తి (ఐటం నెం. 1) - 45.5 అడుగులు, దక్షిణం: రోడ్డు - 12.0 అడుగులు, పడమర: కోసనం కోటయ్య శ్రీనివాసులు ఆస్తి -45.5 అడుగులు, ఉత్తరం: రోడ్డు 12.0 అడుగులు, మొత్తం ఐటం నెం. 1 మరియు 2 కలిపి 121.2 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలంలోని ఆర్‌సిసి దాబా ఇల్లు. | | |
| 2 | **1. శ్రీ వర్ల బాబు ....రుణగ్రహీత, 2. శ్రీమతి వర్ల దీనమ్మ ...సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 15-98-18/7, పిడుగురాళ్ళ, మిలిటరీ కాలనీ దగ్గర, 3వ లైన్, సెమీ అర్బన్, పిడుగురాళ్ళ, ఆంధ్రప్రదేశ్, ఇండియా-522413. **రుణ ఖాతా నెం. AP/GNT/GNTR/A000000648.** | **14/05/2025, రూ. 14,46,285/- (రూపాయలు పధ్నాలుగు లక్షల నలభై ఆరు వేల రెండు వందల ఎనభై ఐదు మాత్రమే)** | **07.08.2025** |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** షెడ్యూల్: పల్నాడు జిల్లా, నరసరావుపేట (ఆర్.డి), పిడుగురాళ్ల ఉప జిల్లా, పిడుగురాళ్ల మున్సిపాలిటీ, మిలటరీ కాలనీ, పిడుగురాళ్ల గ్రా॥, డి.నెం. 229/3ఏ1, డోర్ నెం. 15/304, 70.2 చ॥గ॥ల విస్తీర్ణము స్థలంలోని గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మల్లవరపు దయమ్మ ఆస్తి, దక్షిణం: చల్లగుండ్ల మార్క్ ఆస్తి. పడమర: మున్సిపల్ బజారు. ఉత్తరం: సుద్దపల్లి జ్ఞానరత్నం ఆస్తి. | | |
| 3 | **1. శ్రీ సువర్ణరాజు కూరెళ్ళ ....రుణగ్రహీత, 2. శ్రీమతి రాణి ప్రవలిక కూరెళ్ళ ...సహ-రుణగ్రహీత,** నివాసం: ఇం.నెం. 3-136, పెరికెగూడెం, పెరికెగూడెం గ్రా॥, మండవల్లి మం॥, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ -521345. **రుణ ఖాతా నెం. AP/VWD/ELRU/A000000258.** | **14/05/2025, రూ. 6,22,475/- (రూపాయలు ఆరు లక్షల ఇరవై రెండు వేల నాలుగు వందల డెభ్బై ఐదు మాత్రమే)** | **08.08.2025** |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఏలూరు జిల్లా, మండవల్లి ఉప జిల్లా, మండవల్లి మండలం, పెరికెగూడెం గ్రామ పంచాయతీ ఏరియా, పెరికెగూడెం గ్రామం, ఆర్.ఎస్. నెం. 577/8లో 145.2 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములోని ఆర్‌సిసి దాబా గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బేతపూడి యేసు దాసు స్థలం, ఇల్లు, దక్షిణం: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: వద్దే శివ గోవిందం స్థలం. | | |
| 4 | **1. శ్రీ రాజు జాల ....రుణగ్రహీత, 2. శ్రీమతి అనూష జాల ...సహ-రుణగ్రహీత,** నివాసం: డోర్ నెం. 5-323/1, వెటర్నరీ హాస్పిటల్ దగ్గర, నందిగామ, నందిగామ, రూరల్, సత్తెనపల్లి మం॥, ఆంధ్రప్రదేశ్ - -522403. **రుణ ఖాతా నెం. AP/GNT/GNTR/A000000337.** | **27/02/2025, రూ. 12,57,170/- (రూపాయలు పన్నెండు లక్షల యాభై ఏడు వేల నూట డెభ్బై మాత్రమే)** | **05.08.2025** |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి ఉప జిల్లా, సత్తెనపల్లి మండలం, నందిగామ గ్రామ పంచాయితీ ఏరియా, నడిగామ గ్రామ కంఠం, డి.నెం. 189, ఎ. 27-30 సెంట్లలలో డోర్ నెం. 5-323/1, అసెస్‌మెంట్ నెం. 15026, 266.66 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములోని ఆర్‌సిసి భవనముతో పాటు అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లతో యావదాస్తి. సరిహద్దులు: 900 ఆర్‌సిసి: తూర్పు: మేడి విద్యా సాగర్ ఇల్లు - 50 అడుగులు, దక్షిణం: పంచాయతీ బజార్ 48 అడుగులు, పడమర: అంకం యలమందయ్య ఆస్తి 50 అడుగులు, ఉత్తరం: తాతగిరి నీలాంబరి మరియు ఇతరుల ఇల్లు 48 అడుగులు. | | |
| 5 | **1. శ్రీ పఠాన్ అటవుల్ల ఖాన్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి రజియ పఠాన్ ...సహ-రుణగ్రహీత,** నివాసం: డోర్ నెం. 6-467, ఇస్లాంపేట, ఎంవి రాజు పాలెం, కార్లపాలెం, బాపట్ల, ఆంధ్రప్రదేశ్ - 522111. **రుణ ఖాతా నెం. AP/GNT/CHRL/A000000097.** | **14/05/2025, రూ. 8,25,990/- (రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై ఐదు వేల తొమ్మిది వందల తొంభై మాత్రమే)** | **06.08.2025** |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, ఎస్ఆర్ఓ బాపట్ల, కర్లపాలెం మం॥, కర్లపాలెం గ్రా॥, కర్లపాలెం గ్రామ పంచాయతీ, ఎంవి రాజుపాలెం ఏరియా, అసెస్‌మెంట్ నెం. 1397, డోర్ నెం. 6-467, డి.నెం. 481/1 వద్ద ఉన్న 121 చ॥గ॥లు లేదా 101.64 చ॥మీ॥ల విస్తీర్ణములోని 476 చ॥గ॥ల విస్తీర్ణం గల గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణంతో భూమి మరియు ఆర్.సి.సి. భవనం, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, దక్షిణం: పంచాయతీ రోడ్డు, పడమర: షేక్ బాబు కు చెందిన ఇల్లు, ఉత్తరం: పఠాన్ ఖైరున్ కు చెందిన మిగిలిన స్థలం. | | |
| 6 | **1. శ్రీ కిషోర్‌బాబు వేముల్లపల్లి ....రుణగ్రహీత, 2. శ్రీమతి విజయ లక్ష్మి వేములపల్లి ...1వ సహ-రుణగ్రహీత, 3. కుమారి సాయి రేష్మ వేములపల్లి ...2వ సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 74-17-6/2ఎ, మలయప్ప స్వామి నగర్, న్యూ ఆర్‌టిసి కాలనీ, అర్బన్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520007. **రుణ ఖాతా నెం. AP/VWD/BENZ/A000000729.** | **14/05/2025, రూ. 21,29,595/- (రూపాయలు ఇరవై ఒక్క లక్ష ఇరవై తొమ్మిది వేల ఐదు వందల తొంభై ఐదు మాత్రమే)** | **07.08.2025** |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** షెడ్యూల్: కృష్ణా జిల్లా, కాకిపాడు ఉప జిల్లా, పెనమలూరు మండలం, పోరంకి గ్రామ పంచాయతీ ఏరియా, పోరంకి గ్రామం, ఆర్.ఎస్ నెం. 457/2లో 194.03 చ॥గ॥ల స్థలం మరియు "ఎస్.ఆర్. రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజారు, దక్షిణం: గోలి లక్ష్మయ్య ఆస్తి, పడమర: కిలారు అనిల్ ఎస్టేట్స్ ఆస్తి, ఉత్తరం: కల్యాణపు శ్రీ లక్ష్మి, కళ్యాణపు శ్రీనివాసు ఆస్తి. ఈ సరిహద్దుల లోపల 194.03 చ॥గ॥ల స్థలం మరియు "ఎస్.ఆర్. రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్, దీనిలో 1008 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా, 275 చ॥అ॥ల బాల్కనీ ఏరియా, 232 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 100 చ॥అ॥ల పార్కింగ్ ఏరియా, 232 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 100 చ॥అ॥ల పార్కింగ్ ఏరియాతో సహా 44 చ॥గ॥ల స్థలం యొక్క విభజించబడని వాటా, మొత్తం మూడవ అంతస్తుతో సహా యావదాస్తి. సరిహద్దులు: డి.నెం. 10-42/3. తూర్పు: మెట్లు, లిఫ్ట్ మరియు కామన్ కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ఖాళీ ప్రదేశం. | | |
| 7 | **1. శ్రీ గోపి కృష్ణ తన్నీరు ....రుణగ్రహీత, 2. శ్రీమతి విజయ తన్నీరు ...సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 1-59, కొనెదేన, అర్బన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 523301. **రుణ ఖాతా నెం. AP/VWD/VJDA/A000000818.** | **27/02/2025, రూ. 8,07,990/- (రూపాయలు ఎనిమిది లక్షల ఏడు వేల తొమ్మిది వందల తొంభై మాత్రమే)** | **06.08.2025** |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** బాపట్ల జిల్లా, మార్టూరు ఉప జిల్లా, బల్లికురవ మండలం, కొణిదెన గ్రామ పంచాయతీ ఏరియా, కొణిదెన గ్రామం, సర్వే నెం. 517లో 120 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలంలోని డి.నెం. 1/59 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: తన్నీరు మోహనరావు స్థలం, దక్షిణం: బజార్, పడమర: తన్నీరు మోహనరావు ఇల్లు, ఉత్తరం: తన్నీరు మణికంఠ స్థలం. | | |
| 8 | **1. శ్రీ బెల్లంకొండ వినయ్ కుమార్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి బెల్లంకొండ మౌనిక ...సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 24-12-159, నల్లచెరువు, అర్బన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. **రుణ ఖాతా నెం. AP/VWD/BENZ/A000000943.** | **24/04/2025, రూ. 14,18,459/- (రూపాయిలు పధ్నాలుగు లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల యాభై తొమ్మిది మాత్రమే)** | **06.08.2025** |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఎ-షెడ్యూల్: గుంటూరు జిల్లా, మంగళగిరి మం॥, నౌలూరు గ్రామము మరియు గ్రామపంచాయ,డోర్ నెం. 21-3-305/1 వద్ద అసెస్‌మెంట్ నెం. 1023038944, డెమోక్రేషన్ నెం. 196/1లో 104.86 చ॥గ॥లు లేదా 87.67 చ॥మీ॥ల విస్తీర్ణములోని స్థలంతోపాటు ఆర్‌సిసి & ఎసిసి భవనము, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: (ఆర్‌సిసి 200 చ॥అ॥లు & ఎసిసి 150 చ॥అ॥లు): తూర్పు: వేమూరి సురేష్ ఆస్తి 25.0 అడుగులు, దక్షిణం: తెనాలి లబాను ఆస్తి 37.6 అడుగులు, పడమర: బజారు 25.0 అడుగులు, ఉత్తరం: బజారు 38.0 అడుగులు. | | |

**ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 10.08.2025,** **(అధీకృత అధికారి)- హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

## పులివెందులలో
# ఈసీ నిద్ర నటిస్తోంది

**వైఎస్సార్‌సీపీ**



**విజయవాడ, ఆగస్టు9(నినాదం):** రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఎన్నికల కమిషనర్‌ను కలిసేందుకు వచ్చిన వైఎస్సార్‌సీపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో, ఎన్నికల కార్యాలయం ఎదుట బైఠాయించి వైఎస్సార్‌సీపీ శ్రేణులు నిరసన తెలియజేస్తున్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో అరాచకాలను అరికట్టాలంటూ నిరసనలు తెలుపుతున్నారు. తర్వాత.. వారికి లోపలికి అనుమతి ఇవ్వడంతో పులివెందులలో పరిస్థితులపై కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఇక, ఎన్నికల కమిషనర్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, రమేష్ యాదవ్, మాజీ మంత్రులు పేర్ని నాని, మేరుగ నాగార్జున, మాజీ ఎమ్మెల్యేలు టీజేఆర్ సుధాకర్ బాబు , కైలే అనిల్ కుమార్ , ఎన్టీఆర్ జిల్లా దేవినేని అవినాష్, పూనూరు గౌతమ్ రెడ్డి, నారాయణ మూర్తి ఉన్నారు. అనంతరం ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ..'ప్రశాంతంగా ఉన్న పులివెందులను రక్త చరిత్ర పులివెందులగా మార్చారు. పులివెందుల పౌరుషానికి అమరావతి పెత్తందారులకి మధ్య జరుగుతున్న ఎన్నికలు ఇవి. నామినేషన్లు వేయకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. ప్రచారానికి వెళ్లిన మాపై దాడి చేశారు. మమ్మల్ని హతమార్చేందుకు టీడీపీ గూండాలు ప్రయత్నించారు. దేవుడి దయ, జగనన్న ఆశీస్సులతో నేను ప్రాణాలతో బయటపడ్డా. తాజాగా పోలింగ్ కేంద్రాలను మార్చేశారు. దోచుకున్న డబ్బును పులివెందులలో పంచుతున్నారు. మద్యం ఏరులై పారుతోంది. ఎన్నికల కమిషనర్‌ను కలిసి పరిస్థితులను వివరించాం. ఎమ్మెల్సీనైన నాకే భద్రత లేకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి?. పోలీసులు పచ్చ చొక్కాలు వేసుకున్నారు. టీడీపీ తరపున పోలీసులే ఎన్నికల ప్రచారాన్ని చేస్తున్నారు. మాజీమంత్రి పేర్ని నాని మాట్లాడుతూ..'దేశంలో ఇంత ఘోరంగా ఎప్పుడూ ఎన్నికలు జరగలేదు. ఎన్నికల కమిషన్ కళ్లుమూసుకుని నిద్ర నటిస్తోంది. నిద్రపోయేవాడిని నిద్రలేపొచ్చు. నిద్ర నటించే వారిని ఏమీ చేయలేం. ఎన్నికల కమిషన్ సీట్లో కూర్చున్న వాళ్లే ఇలా వ్యవహరిస్తే ప్రజాస్వామ్యం ఎలా బ్రతుకుతుంది. ఓటర్‌కి దూరంగా పోలింగ్ స్టేషన్లను మారుస్తున్నారు. ఎన్నికల కమిషనర్ సీట్లో కూర్చునే ముందు చేసిన ప్రమాణాలను గుర్తుచేసుకోవాలని కోరాం. కేవలం జెడ్పీటీసీ ఎన్నికల కోసం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి చంద్రబాబు కాళ్ల వద్ద పడేశారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. టీజేఆర్ సుధాకర్ బాబు మాట్లాడుతూ.. జెడ్పీటీసీ ఎన్నికల్లో అక్రమాలకు తెరలేపారని, రమేష యాదవను హత్య చేయాలని చూశారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఈసీ మొద్దు నిద్ర వీడాలని ఆయన హెచ్చరించారు.

## వైఎస్ సునీతారెడ్డి ఆవేదన
# అర్థం చేసుకోవాలి

**ఆమెకు అంతా అండగా నిలవాల్సిందే : లోక్‌సత్తా**

**విజయనగరం, ఆగస్టు9(నినాదం):** తన తండ్రి మాజీమంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య జరిగి ఆరేళ్ల అయినా తమ కుటుంబానికి న్యాయం జరగలేదంటున్న వైఎస్ సునీత రెడ్డి ఆవేదనను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అర్థం చేసుకోవాలి లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. తన తండ్రిని హత్య చేసిన వారు.. దానికి సహకరించిన వారు.. రాజకీయాల నీడలో పబ్లిక్‌గా తిరుగుతుంటే ఎవ్వరు ఏమి చెయ్యలేని పరిస్థితి నెలకొందని ఆమె ఆందోళన చెందుతున్నారన్నారు. హైకోర్టులో 6 కేసులు, సుప్రీంకోర్టులో 6 కేసులు ఉన్నాయని,ఆమె చెబుతున్నారని ఒక ఆడపిల్ల ఆధారాలతో ఎవరు హత్య చేశారో, దానికి ఎవరు సహకరించారో,ఎవరు తమ కుటుంబాన్ని ఎలా తప్పుత్రోవ పట్టించారో వివరాలతో ప్రాణాలకు తెగించి బయట పెడుతున్నా,పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ,కేంద్ర దర్యాప్తు సంస్థలు త్వరగతిన న్యాయం చేయకపోవడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరగా తగిన న్యాయం సునీత రెడ్డికి జరిగేలా చర్యలు తీసుకోవాలని భీశెట్టి కోరారు. రాజకీయాల్లో వివేకా హత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోందని,దర్యాప్తు సంస్థలు మొద్దు నిద్రలో ఉన్నట్టు- కనిపిస్తోందని భీశెట్టి ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా కుట్రలు ఛేదించడంలో విఫలం కావడం వెనుక రాజకీయ కారణాలు ఉన్నట్టు- ప్రజలు అభిప్రాయపడుతున్నారని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకి మంచిది కాదన్నారు.


# జైలు అధికారుల ఓవరాక్షన్..

**మిథున్ రెడ్డికి తన సోదరి రాఖీ కడితే తప్పా?**



**తూర్పుగోదావరి, ఆగస్టు9(నినాదం):** రాజమండ్రి సెంట్రల్ జైల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డికి తన సోదరితో రాఖీ కట్టే అవకాశం ఇవ్వకపోవడం దారుణమని వైఎస్సార్‌సీపీ నేతలు మండిపడ్డారు. కోర్టు డైరెక్షన్లను కూడా జైలు అధికారులు అమలు చేయడం లేదన్నారు. మిథున్‌రెడ్డికి సరైన సదుపాయాలు కల్పించడం లేదని ఆరోపించారు.రాజమండ్రి సెంట్రల్ జైలులో ఎంపీ మిథున్ రెడ్డిని ఆయన సోదరి శక్తి రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ ఎంపీ మార్గాని భరత్ కలిసేందుకు వెళ్లారు. ఈ క్రమంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరుడికి రాఖీ కట్టేందుకు తీసుకు వెళుతున్న రాఖీలను జైలు అధికారులు వాటిని వెనక్కి పంపించారు. దీంతో, రాఖీలు లేకుండానే ఆమె ములాఖత్‌కు వెళ్లారు. అనంతరం, ఎంపీ గురుమూర్తి మీడియాతో మాట్లాడుతూ..'ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉంది. చేదు అనుభవాలతో జైలులోకి వెళ్లాల్సి వచ్చింది. రక్షాబంధన్ రోజున సోదరితో రాఖీ కట్టడానికి కూడా అవకాశం ఇవ్వలేదు. కోర్టు ఇచ్చిన డైరెక్షన్‌ను సైతం జైలు అధికారులు అమలు చేయడం లేదు. కేవలం ప్రతిపక్ష నేతలు ములాఖత్‌కు వెళితే జైలు ఎదుట ఇంత భారీ భద్రత అవసరమా?. అసలు తప్పు చేసిందే కూటమి ప్రభుత్వం. కేబినెట్ అనుమతులు లేకుండా జీవోలు జారీ చేసింది అప్పటి టీడీపీ ప్రభుత్వమే. 2014-19 మధ్యలో వేల కొద్దీ బెల్ట్ షాపులు ఏర్పాటు చేశారు. పాదయాత్రలో మహిళలు కోరిన మీదట 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ జగన్ మద్యం నియంత్రణ చేసే కార్యక్రమం ప్రారంభించారు. ప్రభుత్వానికి ఆదాయం తగ్గకుండా, విచ్చలవిడిగా మద్యం చలామణి కాకుండా వైఎస్ జగన్ చర్యలు చేపట్టారు. కూటమి ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుంది అంటూ మండిపడ్డారు. మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ మాట్లాడుతూ..'కనీసం పోలీసుల సమక్షంలోనైనా రాఖీ కట్టడానికి మిథున్ రెడ్డి సోదరికి అవకాశం ఇవ్వకపోవడం దారుణం. కూటమిలో మిగిలిన పార్టీలకు వాయిస్ లేదు.. కూటమి అంటే కేవలం టీడీపీ మాత్రమే. ఏపీలో మద్యం పాలసీ దారుణంగా ఉంది. మందుబాబులు రోడ్లపైనే తాగేస్తున్నారు. ప్రతి మద్యం షాప్‌నకు అనధికార పర్మిట్ రూమ్ ఉంది. టీడీపీ నేతలు బందిపోటు ముఠాలా మారి ప్రజలపై రాబందుల్లా పడ్డారు. మద్యం పాలసీ రూపొందించిన తరువాత కమీషన్లు ఎలా పెంచారు. పెరిగిన కమీషన్లు కరకట్ట ప్యాలెస్‌కి వెళ్లాలా?. ఇది కదా స్కామ్ అంటే. డిస్టలరీలకు ప్రివిలైజ్ ఫీజు మీరు ఎందుకు మాఫీ చేశారు. రాష్ట్ర ప్రజలకు 3000 కోట్లు ఎందుకు నష్టం చేశారు. ప్రస్తుతం ఏపీలో 60 వేలకు తగ్గకుండా బెల్ట్ షాపులు ఉన్నాయి. 2019-24 వరకూ రాష్ట్రంలో ఒక్క బెల్ట్ అయినా ఉందా?. ఆలస్యమైనా అంతిమంగా న్యాయమే గెలుస్తుంది' అని అన్నారు.

## వివేకా హత్య కేసు.. ఆ సమయంలో సీబీఐకి ఎందుకు అప్పగించలేదు?



**విశాఖ, ఆగస్టు9(నినాదం):** వైఎస్ వివేకానంద హత్య కేసుకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. వివేకానంద హత్య కేసులో లేనిపోని ఆరోపణలు చేసే బదులు.. ఆ కేసును సీబీఐతో విచారణ చేయించడానికి ఎందుకు వెనకడుగు వేస్తున్నారని బొత్స నిలదీశారు. అసలు వివేకా హత్య కేసు చంద్రబాబు హయాంలో జరిగిందని, మరి ఆ సమయంలో ఎందుకు సీబీఐకి అప్పగించ లేదన్నారు. వైఎస్ జగన్ హయాంలో ఆ కేసును సీబీఐకి అప్పగించిన విషయాన్ని ఈ సందర్భంగా బొత్స గుర్తు చేశారు. మరి ఇప్పుడు కూడా చంద్రబాబు ప్రభుత్వం ఆ కేసును ఎందుకు సీబీఐకి అప్పగించడం లేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలైందని, మరి వివేకా హత్య కేసును సీబీఐకి అప్పగించకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారన్నారు. శనివారం విశాఖ నుంచి మాట్లాడిన బొత్స.. వివేకా హత్య కేసులో ఆధారాలుంటే బయటపెట్టొచ్చు కదా అని బాబును సూటిగా ప్రశ్నించారు. '14 నెలలు నుంచి చంద్రబాబు ఏమి చేస్తున్నారు. సిగ్గు లేకుండా చంద్రబాబు మాట్లాడుతున్నారు. ఎన్నికలు కోసమే వివేకానంద హత్య గురించి మాట్లాడుతున్నారు. వచ్చే నాలుగు ఏళ్ళు ఇదే అంశం చంద్రబాబు మాట్లాడుతారు' అంటూ మండిపడ్డారు.

## ఒక గ్రామంలో ఓట్లు మరో గ్రామంలో వినియోగించకోవడం ఏంటీ?

**వైఎస్ఆర్ జిల్లా, ఆగస్టు9(నినాదం):** వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల రూరల్ మండలం జెడ్పీటీసీ ఉప ఎన్నిక పోలింగ్ బూత్‌ల మార్పుతో ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి మండిపడ్డారు. ఒక గ్రామంలోని ఓట్లను మరో గ్రామంలోకి వెళ్లి ఓటేసేలా చేయడం వెనుకు ప్రభుత్వం కుట్ర దాగి ఉందని విమర్శించారు. ఒక గ్రామంలో ఓట్లు మరో గ్రామానికి వెళ్లి వినియోగించుకోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. శనివారం మాట్లాడిన రాచమల్లు.. 'వింత పోకడలకు చంద్రబాబు ప్రేరేపిస్తే, ఎన్నికల కమిషన్ సహకరిస్తోంది. చంద్రబాబు ఇగోను సంతృప్తిని పరచడానికి పోలీస్ శాఖ పని చేస్తుంది. మేము శాంతియుతమైన వాతావరణంలో ఎన్నికలు కోరుకుంటున్నాం. మాపై మేము దాడులు చేసుకోవడానికి మాకు పిచ్చి, వెర్రి లేదు. వైఎస్సార్‌సీపీకి సంబంధించిన చివరి కార్యకర్తలను అరెస్టు చేసినా మేము భయపడం. మా పార్టీ మహిళలు బూత్‌కు వెళ్లి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారు. దాడులు, విధ్వంసాలతో నెగ్గాలి అనుకోవడం కుటిల ఆలోచన. 12వ తేదీ పులివెందుల రూరల్ ప్రజలు వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టడం ఖాయం' అని రాచమల్లు స్పష్టం చేశారు.



## ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డిపై కేసు నమోదు

**కడప, ఆగస్టు9(నినాదం):** వైసిపి కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డితో పాటు పలువురు వైసీపీ నేతలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక నేపథ్యంలో అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారిన సం గతి తెలిసిందే. మరోవైపు, పులివెందుల మండలం తుమ్మలపల్లికి చెందిన విశ్వనాథరెడ్డి వైసీపీని వీడి టీడీపీలో చేరా రు. అయితే పార్టీ మారినందుకు అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి వైఎస్ భాస్కరరెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, అవినాశ్ పీఏ రాఘవరెడ్డిలతో పాటు- తమ గ్రామానికి చెందిన గంగాధర్ రెడ్డిలు తనను తీవ్రంగా బెదిరించారని విశ్వనాథరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫోన్ కాల్ డేటాను కూడా పోలీసులకు అందజేశారు. విశ్వనాథరెడ్డి ఫిర్యాదు మేరకు పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. 41ఏ కింద నిందితులకు నోటీ-సులు ఇచ్చారు. మాజీ మంత్రి వివేకా హత్య కేసులో నిందితులుగా ఉన్న భాస్కరరెడ్డి, శివశంకర్ రెడ్డి బెయిల్ షరతుల మేరకు హైదరాబాద్ లో ఉన్నారు. దీంతో, పులివెందుల పోలీసులు హైదరాబాద్‌కు వెళ్లి వారికి నోటీ-సులు అందించారు. మూడురోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీ-సుల్లో పేర్కొన్నారు. మిగిలిన నిందితులకు పులివెందులలోనే నోటీసులు అందించారు.

## సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆభరణాల తనిఖీ

**విశాఖ, ఆగస్టు9(నినాదం):** సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆభరణాలను ఫైవ్‌మాన్ కమిటీ సభ్యులు తనిఖీలు చేస్తున్నారు. గత ఏడాది కడప ప్రాంతానికి చెందిన ప్రభాకరాచారి అప్పన్న భక్తులు సమర్పించిన రజిత, స్వర్ణ ఆభరణాల తూనికల్లో తేడాలున్నాయని, కొన్ని ఆభరణాలు మాయమయ్యాయని, వాటి నిజాలు నిగ్గు తేల్చాలని దేవదాయశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి దేవదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ కె.సుబ్బారావు విచారణకు ఆదేశించారు. ఈ మేరకు దేవదాయశాఖ జ్యువలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ పల్లం రాజు ఈ ఏడాది జనవరి 17, 18 తేదీల్లో రికార్డులను పరిశీలించా రు. ఆలయం, పద్మనిధి, ట్రెజరీలో ఆభరణాలను తూనికలు వేసీ రికార్డులను సిద్ధం చేశారు.
కానీ ఆభరణ ప్రదర్శనశాలలోని వస్తువులు తనిఖీ చేయలేదు. ఈ నేపథ్యంలో ప్రక్రియను పూర్తిచేయాలని విజయనగరం మాన్సాస్, అరసవల్లి దేవస్థానం ఈఓ ప్రసాద్ చైర్మన్‌గా ఫైవ్‌మాన్ కమిటీని నియమించారు. ఈ మేరకు ఫైవ్‌మాన్ కమిటీ శనివారం ఆభరణాలు తనిఖీలు చేపట్టారు.

## ధర్మస్థలిపై సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు



**తిరుమల, ఆగస్టు9(నినాదం):** కర్ణాటకలోని ధర్మస్థలిలో అనుమానాస్పద మిస్టరీ మరణాలపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రస్ట్ చైర్మన్, సభ్యులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు 500 మంది అమ్మాయిలపై లైంగిక దాడి చేసి, హత్య చేసి పూడ్చి పెట్టారంటూ ఆరోపణలు చేశారు. సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తిరుమలలో మీడియాతో మాట్లాడుతూ.. 'కర్ణాటకలోని ధర్మస్థళ ట్రస్ట్ ఒక కుటుంబం చేతిలో ఉంది. ధర్మస్థళ ట్రస్ట్‌కు ఏడాదికి రూ.100 కోట్లు ఆదాయం వస్తుంది. ట్రస్ట్ చైర్మన్, సభ్యులను వెంటనే అరెస్ట్ చేయాలి. ట్రస్ట్‌ను ఎండోమెంట్ విభాగం స్వాధీనం చేసుకోవాలి. 500 మందిపై లైంగిక దాడి చేసి హత్య చేసి పూడ్చి పెట్టారు. అది దేవస్థానమా లేక స్మశాన వాటికా?. తవ్వే కొద్దీ పుర్రెలు, ఎముకలు బయటపడుతున్నాయి. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కాబట్టి సిట్ వేశారు.. మరో ప్రభుత్వం అయితే ఇది బయటకు వచ్చేది కాదు' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

**సిట్ తవ్వకాలు..**

ఇదిలా ఉండగా.. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న కర్ణాటకలోని ధర్మస్థళ ఖననాల కేసులో మరో కీలక పరిణామం జరిగింది. ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) మరో కొత్త ప్రదేశంలో తవ్వకాలను చేపట్టింది. గుర్తు తెలియని ఫిర్యాదుదారుడు ఇచ్చిన సమాచారం ఆధారంగానే ఈ ప్రదేశంలో తవ్వకాలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం ఆ ప్రాంతంలో సిట్‌తో పాటు ఫోరెన్సిక్ నిపుణులు, సాంకేతిక సిబ్బంది కూడా ఉన్నారు. ఈ తవ్వకాలు కఠినమైన భద్రత మధ్య నిర్వహించినట్లు అధికారులు చెప్పారు. అయితే ఆ స్థలం నుంచి కనుగొన్న వాటి గురించి ఇప్పటివరకు వెల్లడించలేదు. అన్ని ఆధారాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని అన్నారు. తదుపరి చర్యలు, ఫోరెన్సిక్ నివేదికలు చట్టపరమైన ప్రక్రియల ఆధారంగా ఉంటాయని తెలిపారు. అయితే, ఈ దర్యాప్తు ప్రజలు, రాజకీయ వర్గాల్లో విస్తృతమైన చర్చలకు దారి తీసిందని అధికారులు అన్నారు.

**సుప్రీం కోర్టు కీలక నిర్ణయం**

మరోవైపు ధర్మస్థలలో సామూహిక అంత్యక్రియల కేసును నివేదించకుండా మీడియాను నిరోధించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆలయాన్ని నిర్వహిస్తున్న కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని మీడియా కథనాలు వస్తున్నాయని ధర్మస్థళ ఆలయ కార్యదర్శి వేసిన పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ మేరకు పేర్కొంది. పరువు నష్టం కలిగించే కంటెంట్‌ను తొలగించాలని కోరుతూ ధర్మస్థళ ఆలయ కార్యదర్శి దాఖలు చేసిన పిటిషన్‌ను పునఃపరిశీలించాలని కర్ణాటకలోని ట్రయల్ కోర్టును ఆదేశించింది. చాలా అరుదైన కేసుల్లో మాత్రమే గ్యాగ్ ఆర్డర్లు జారీ చేస్తారని సుప్రీంకోర్టు పేర్కొంది. అన్ని విషయాలను ట్రయల్ కోర్టు ముందు ఉంచాలని పిటిషనర్‌ను ఆదేశించింది.

## మంత్రాలయ ఉత్సవాలకు
# టిటిడి పట్టువస్త్రాలు



**మంత్రాలయం, ఆగస్టు9(నినాదం):** తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన పట్టువస్త్రాలు ఊరేగింపుతో రాఘవేంద్రస్వామి మఠం చేరుకున్నాయి. శనివారం రాఘవేంద్రస్వామి సప్త రాత్రోత్సవాల సందర్భంగా టిటిడి ఎఇఓ రామకృష్ణ తిరుమల తిరుపతి దేవస్థానాల నుండి శ్రీవారి వస్త్రాన్ని తీసుకువచ్చారు. శ్రీ మఠం అధికారులు,పండితుల వేద మంత్రాల మధ్య మంగళ వాయిద్యాల నడుమ ప్రధాన ఆర్చి మహాద్వారం వద్ద నుంచి సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. మధ్వ కారిడార్ గుండా శ్రీ మఠానికి చేరుకున్న వారు గ్రామ దేవత శ్రీ మంచలమ్మకు చీరను అందజేసి విశేష పూజలతో సమర్పణతో మంగళ హారతులు స్వీకరించారు. అనంతరం శ్రీవారి వస్త్రాన్ని స్వామీజీకి అప్పగించారు. శ్రీ స్వామీజీ భక్తితో శ్రీ స్వామి వారి మూల బందావనం వద్ద వస్త్రాన్ని సమర్పించారు. అనంతరం టీటీడీ అధికారులు శ్రీవారీ శేషవస్త్రం, ప్రసాదాలను స్వామీజీకి సమర్పించారు. ఈ సందర్భంగా స్వామీజీ శ్రీరామకృష్ణ ను అతని కుటుంబ సభ్యులకు ఆశీర్వదించారు, వారిని శేషవస్త్రం, మెమెంటో మరియు ఫల మంత్రాక్షతలు అందజేసి సత్కరించారు.

# గాలికొదిలేసిన గిరిజన సంక్షేమం

ఎడిటోరియల్

గిరిజనుల అభివృద్ధి విషయంలో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నచందంగా తయారయ్యింది. కనీస రహదారులు, వైద్యం, విద్య, మంచినీరు వంటి సదుపాయాలు నేటికీ గిరిజన గూడాల్లో కనిపించవు. ఆపదొస్తే డోలీలో మోసుకు ఆవడం ఇప్పటికీ ఈచూస్తున్నాం. ఇటీవల ఓ గర్భిణిని కాన్పు కోసం డోలీలో వర్షంలో తడుచుకుంటూ మోసుకొచ్చారు. అంటే ఇంకా మనం వారి అభివృద్ధి విషయంలో వెనకబడే ఉన్నామని చెప్పాలి. ఎపిలో పవన్ కళ్యాణ్ డిప్యూటీ సిఎం అయ్యాక కొన్ని సమస్యలపై దృష్టి సారించారు. అందుకు ఆయనను అభినందించాల్సిందే. అలాగే తెలంగాణలో సీతక్క అడవిబిడ్డ కావడంతో వారి కష్టాలు తెలుసుకుని ముందుకు సాగుతున్నారు. తనవంతుగా వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అయితే మిగతా రాష్ట్రాల సంగతి పక్కన పెడితే తెలుగు రాష్ట్రాల్లో వారి జీవితాల్లో ఇంకా వెలుగులు నిండలేదు. ప్రభుత్వాలు చెబుతున్నంతగా అభివృద్ధి జరగడంలేదు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం 1994లో ఐక్యరాజ్య సమితి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవంగా ప్రకటించింది. ఏటా ఉత్సవాలు చేయడం, వారికి తాయిలాలు ప్రకటించడం తప్ప గట్టిగా చర్యలకు మాత్రం పూనుకోవడం లేదు. ప్రభుత్వాలు మారినా ఆదివాసీల పట్ల పాలకుల నిర్లక్ష్యం కొనసాగుతోంది. నేటికీ వైద్యం అందుబాటులో లేదు. ప్రతి సంవత్సరం మలేరియా, – టైఫాయిడ్ వంటి విష జ్వరాలతో వందలాది మంది మరణిస్తున్నారు. ఆసుపత్రులు ఎన్ని ఉన్నా సరైన మందుల, వైద్యులు, ఇతర సిబ్బంది కొరత వెంటాడుతుంది. సరైన రహదారి సౌకర్యాలు లేక నేటికీ గిరిజనులు డోలీమోతతోనే ఆసుపత్రికి చేరుతున్నారు. కొన్ని సందర్భాల్లో సమయానికి వైద్యం అందక దారి మధ్యలోనే మరణిస్తున్నారు. గిరిజన ప్రాంతంలో విద్య అందనంత దూరంలో ఉంది. ప్రతి సంవత్సరం ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ గురుకులాల్లో సీట్ల కోసం ఎదురుచూస్తూ ఉంటారు. అంతంత మాత్రమే సీట్లు ఉండడంతో చదువు మధ్యలోనే ఆగిపోతుంది. సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు లేమి, పౌష్టికాహారం లోపంతో పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నారు. చదువుకున్న విద్యార్థులకు సరైన ఉపాధి లేక రోజురోజుకూ నిరుద్యోగ సమస్య తీవ్రంగా తయారైంది. చదువుకున్న యువతీయువకులు వలసలు వెళ్తున్నారు. లక్షల కోట్ల రూపాయల విలువైన ఖనిజ సంపద ఉన్న ప్రకృతి మధ్యలో నిరుపేదలుగా జీవనం కొనసాగిస్తున్నారు. మనదేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 8.6 శాతం ఆదివాసీలు ఉన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో వీరి సంఖ్య ఎక్కువగా ఉంది. అక్షరాస్యతతో పోలిస్తే గిరిజన ప్రాంతంలో అక్షరాస్యత అతి తక్కువ. మహిళ అక్షరాస్యత 34.67 శాతం. గిరిజనులకు ప్రత్యేక చట్టాలు, హక్కులు రాజ్యాంగం కల్పించింది. వీరి అభివృద్ధికి ప్రత్యేకమైన నిధులు, పరిపాలన వ్యవస్థ ఉండాలని రాజ్యాంగం లోని 5వ షెడ్యూల్లో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ అమలు జరగడం లేదు. షెడ్యూల్ ప్రాంతానికి ఆనుకుని ఉన్న నాన్ షెడ్యూల్ మండలాల్లో వేలాదిమంది గిరిజనులు ఉన్నారు. వీరి గ్రామాలను షెడ్యూల్ ప్రాంతంలో కలపాలని అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నా గిరిజన చట్టాలు, హక్కులు, సంక్షేమ పథకాలు వర్తించడం లేదు. మెజార్టీ గిరిజనులు అడవిలో జీవిస్తున్నారు. విలువైన ఖనిజాలు కూడా వీరి నిర్వాసిత ప్రాంతాల్లో ఉన్నాయి. ఇంత విలువైన సంపదను గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ఉపయోగించాల్సిన పాలకులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఆదివాసీలకు రక్షణగా ఉన్న చట్టాలను బలహీనం చేసి, అటవీ భూమి, సహజ వనరులను బహుళజాతి, కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారు. మనం ఎంతో అభివృద్ధి చెందామని భావిస్తున్న ఈ రోజుల్లో కూడా ఆదివాసీలు కనీస సౌకర్యాలు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలకు నోచుకోలేదు. ఆదివాసీలను భూముల నుండి దూరం చేసే కుట్రలు సాగుతున్నాయి.

గిరిజనులకు రక్షణగా ఉన్న 1/70, అటవీ హక్కుల చట్టాలను ఒక్కొక్కదాన్ని నీరు గారుస్తున్నారు. అటవీ భూముల్ని సాగు చేసుకున్న వారికి అటవీహక్కుల చట్టం ప్రకారం 10 ఎకరాల వరకూ హక్కుపత్రాలు ఇవ్వాలి. కానీ గిరిజనుల సాగులో ఉన్న భూములకు నేటికీ పట్టాలు ఇవ్వడం లేదు. హక్కు పత్రాలు ఇచ్చిన అరెకరం, ఎకరం లోపునే ఎక్కువ మందికి ఇచ్చారు. అడవులను నమ్ముకుని బతుకుతున్న కోట్లాదిమంది బతుకు నాశనం చేసే నిర్ణయం కేంద్రం తీసుకొచ్చింది. గ్రామసభ అనుమతి లేకుండా అటవీ భూములను వివిధ ప్రాజెక్టులకు వినియోగించే ప్రక్రియకు కేంద్రం ఆమోదముద్ర వేసింది. అటవీ పరిరక్షణ నిబంధనలకి 2022లో నోటిఫైడ్ చేస్తూ కేంద్ర పర్యావరణ అటవీశాఖ ఆదేశాలు జారీ చేసింది. అడవుల్లో నివసించే గిరిజనుల అనుమతి అవసరం లేకుండా భూములు కేటాయింపు జరుగుతోంది. ఇది అత్యంత ప్రమాదకర మని ఇప్పటికే గిరిజన సంఘాలు, పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మన దేశంలో అడవులను నమ్ముకుని కోట్లాదిమంది జీవిస్తున్నారు. గిరిజన ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. నదీ జలాలన్నీ ఏజెన్సీల్లోనే ఉన్నాయి. కానీ ఆదివాసీలకు రక్షిత మంచినీరు అందుబాటులో లేదు. ఏజెన్సీ గ్రామాలకు సంపూర్ణంగా విద్యుత్ సదుపాయం లేదు. ఈ సమస్యలను పరిష్కరించకుండా ఎన్ఇన హామీలు ఇచ్చినా గిరిజన సంక్షేమం నెరవేరదని పాలకులు గుర్తించాలి. కనీస సౌకర్యాల కల్పన విద్యవిద్యం వంటి విషయాల్లో అడుగులు పడాలి.

# స్వతంత్ర భావుకుడు శంకరంబాడి

## శంకరంబాడి సుందరాచారి జయంతి



శంకరంబాడి సుందరాచారి (ఆగస్టు 10, 1914 – ఏప్రిల్ 8, 1977) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతమైన మా తెలుగు తల్లికి మల్లె పూదండ రచయిత. శంకరంబాడి సుందరాచారిని శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయము ప్రసన్న కవి అని గౌరవించింది. ఆయనను సుందరకవి, భావకవి అని, అసాంభావకవి అని కూడా అనేవారు. సుందరాచారి, 1914 ఆగష్టు 10 న తిరుపతిలో జన్మించారు. ఆయన మాతృభాష తమిళం. మదనపల్లెలో బిసెంట్ థియోసాఫికల్ కళాశాలలో ఇంటర్మీడియట్ వరకు చదివారు. చిన్నతనం నుండే ఆయన స్వతంత్ర భావాలు కలిగి ఉండేవారు. సనాతన సంప్రదాయాలను వ్యతిరేకించే వారు. కన్న తండ్రి మందలిస్తే, కోపం తెచ్చుకుని, పంతానికి పోయి, ఇంటి నుండి బయటికి వెళ్ళి పోయారు. భుక్తి కొరకు ఎన్నో పనులు చేసారు. తిరుపతిలో హోటలు సర్వరుగా పనిచేసారు. రైల్వే స్టేషనులో కూలీగా కూడా పనిచేసారు. ఆంధ్ర పత్రికలో అచ్చుతప్పులు దిద్దేవాడిగా, ఉపాధ్యాయుడిగా, పాఠశాల పర్యవేక్షకుడిగా ఎన్నో వైవిధ్య భరితమైన పనులు చేసారాయన. అమితమైన ఆత్మాభిమానం ఆయన సొంతం. ఒకసారి ఏదైనా పని వెతుక్కుందామని మద్రాసు వెళ్లారు. ఆంధ్ర పత్రిక ఆఫీసుకు వెళ్లి పని కావాలని అడిగారు. దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వర రావు పంతులు "నీకు తెలుగు వచ్చా" అని అడిగారు. దానికి సమాధానంగా "మీకు తెలుగు రాదా" అని అడిగారు. నివ్వెరపోయిన పంతులుగారు ఇప్పటి వరకు తెలుగు లోనే కదా మాట్లాడాను, అందుకే మీ ప్రశ్నకు సమాధానం ఎలా ఇవ్వాలో తెలియ లేదు అని అన్నారు. ఆంధ్ర పత్రికలో ఉద్యోగం చేస్తుండగా, ఒక ప్రముఖునిపై పద్యం వ్రాయవలసి వచ్చింది. నేను వ్యక్తులపై పద్యాలు వ్రాయను అని భీష్మించుకుని, దాని కోసం ఆ ఉద్యోగాన్ని కూడా వదులు కున్నారు. సుందరాచారి. తరువాత విద్యాశాఖలో పాఠశాల పర్యవేక్షకుడిగా పనిచేసారు. నందనూ రులో ఉండగా ఒకసారి పాఠశాల సంచాలకుడు వచ్చారు. ఆ సంచాలకుడు సుందరాచారిని బంట్రోతుగాను, బంట్రోతును సుందరాచారిగాను పొరబడ్డారు.

దానికి కోపగించి, సుందరాచారి ఆ ఉద్యోగానికి తక్షణమే రాజీనామా చేసారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య వేదమ్మాళ్ మనో వ్యాధిగ్రస్తురాలైన కారణంగా ఆయన వేదన చెంది, జీవిత చరమాంకంలో ఒక రకమైన నిర్లిప్త జీవితం గడిపారు. సుందరా చారి 1977 ఏప్రిల్ 8న తిరుపతి, గంగుండ్ర మండపం వీధిలో నివాస ముంటున్న ఇంట్లో మరణించారు. 2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తిరుపతి పట్టణం తిరుచానూరు రోడ్డులోని అన్నపూర్ణేశ్వరి సర్కిల్లో సుందరాచారి జ్ఞాపకార్థం, ఆయన కాంస్య విగ్రహాన్ని నెలకొల్పింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆయన పట్ల కృతజ్ఞతా సూచకంగా విగ్రహం దగ్గర ధ్వనివర్ధకం ద్వారా నిరంతరం మా తెలుగు తల్లికి పాట నిరంతరంగా ధ్వనించే ఏర్పాటు చేసింది. మహాత్మాగాంధీ హత్య జరిగినపుడు ఆవేదన చెంది, బలిదానం అనే కావ్యం వ్రాసారు. ఆ పద్యాలను పాఠశాలలో పిల్లలకు ఆయనే చదివి వినిపించారట. సుందర రామాయణం అనే పేరుతో రామాయణం రచించారు. అలాగే సుందర భారతం కూడా వ్రాసారు. తిరుపతి వేంకటేశ్వర స్వామి పేరు మకుటంగా శ్రీనివాస శతకం రచించారు. ఇవే కాక జపమాల, బుద్ధగీతి అనే పేరుతో బుద్ధ చరిత్ర కూడా రాసారు.

రవీంద్రుని గీతాంజలిని అనువదించారు. మూలంలోని భావాన్ని మాత్రమే తీసుకుని, భావం చెడకుండా, తెలుగు నుడికారం పోకుండా చేసిన ఆ స్వతంత్ర అనువాదం బహుళ ప్రశంసలు పొందింది. ఏకలవ్యుడు అనే ఖండకావ్యం, కెరటాలు అనే గ్రంథం కూడా రచించారు. సుందర సుధా బిందువులు అనే పేరుతో భావ గీతాలు వ్రాసారు. జానపద గీతాలు వ్రాసారు, స్థల పురాణ రచనలు చేసారు. ఇవే కాక అపరాధి, పేదకవి, నాస్తిమి, నీలి కవిత్వము, బలిదానము, కార్మిక నగరోజ నీరాజనము మొదలైనవి ఆయన ఇతర రచనలు. మహాత్మా గాంధీ, బిల్హణీయం, దీనబంధు అనే సినిమాలకు పాటలు కూడా వ్రాసారు. దీనబంధు సినిమాలో నటించారు కూడా. సుందరాచారి "మా తెలుగు తల్లికి" గీతాన్ని 1942లో దీనబంధు సినిమా కోసం రచించారు. కానీ ఆ చిత్ర నిర్మాతకు యుగళ గీతంగా వాడడానికి నచ్చక పోవటం వల్ల ఆ సినిమాలో చేర్చలేదు. టంగుటూరి సూర్యకు మారి గ్రామఫోన్ రికార్డు కోసం ఆ పాటను మధురంగా పాడిన తరువాతనే ఆ గీతానికి గుర్తింపు లభించింది.ఒకసారి ఢిల్లీ వెళ్లి అక్కడ నెహ్రూను కలిసారు. తాను రచించిన బుద్ధ చరిత్ర లోని ఒక పద్యాన్ని ఇంగ్లీషులోకి అనువదించి ఆయనకు వినిపించారు. నెహ్రూ ముగ్ధులై ఆయనను మెచ్చుకుని 500 రూపాయలు బహూకరించారు.

**సుందరాచారి గురించి పలువురి అభిప్రాయాలు ఇలా ఉన్నాయి...**

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి ... మృదువైన పదములు, మధురమైన శైలి, మంచి కల్పన కలిగి వీరి కవిత్వము ఆనందము నాపాదించకలిగి ఉంది. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ... తెలుగు పలుకు, కవితాశక్తి, సౌకుమార్యము, ఈమూడు గుణములు మూటకట్టి వీరు పద్యములను రచించు చున్నట్లున్నది. ఈ యుగములో వీరిదొక ప్రత్యేక వాఙ్మయముగా ఏర్పాటు కాబోవు చున్నట్లున్నది. వీరిశైలి సంస్కృత సమాసముల నుండియు, మారుమూల పదముల నుండియు విడివడి సరళమైనది.

గడియారం వేంకటశేష శాస్త్రి ...ఈతని శైలి మిక్కిలి సరళమైనది. భాష సుగమమైనది. ధార సహజమైనది. పోకడలు, ఎత్తుగడలు, అలంకారములు చమత్కారములు, మున్నగు ప్రసాదమును లన్నియు సముచిత సన్నివేశములే భావ శ్రుతిలో మేళవించినవి.

శ్రీరాయప్రోలు సుబ్బారావు... సుందరాచారి సూక్తి ఎంత తేలిగా సూటిగా వినబడుతుందో అంతే స్ఫురితంగా హృదయంగా ధ్వనిస్తుంది. ఇది ఈ కవి రచనలలోని అనన్య విశిష్టత.

శ్రీమాన్ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ...తేటగీతుల తెలుగు తీడీపించిన యాటి...కొలకుపోకు కొన రుల కాటుపడక సారతమిది సుందరాచారి కవిత.శంకరంబాడి సుందరాచారి గొప్ప కవి. పద్య కవిత్వం ఆయనకు ప్రీతిపాత్రమైన కవితా ప్రక్రియ. వేదాలలోనా తేటగీతి ఆయన ఎంతో ఇష్టపడ్డ ఛందస్సు. తేటగీతిలో ఎన్నో పద్యాలు వ్రాసారు. "నా కైపు తంరా (శంకరంబాడి సుందరాచారి) తేటగీతిలో ఇమిడింది, అందుకనే నాకది బాగా ఇష్టం" అనేవారు ఆయన. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గీతమైన తేటగీతులలోనే రాసిన మా తెలుగు తల్లికి.. ఆయన రచనలలో మణిపూస వంటిది. రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని రమ్యంగా వర్ణించిన నాలుగు పద్యాలు అవి. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆ గీతాన్ని రాష్ట్ర గీతంగా గుర్తించి గౌరవించింది. మా తెలుగు తల్లికి మల్లె పూదండ, మా కన్న తల్లికి మంగళారతులు.కడుపులో బంగారు కనుచూపులో కరుణ, చిరునవ్వు లో సిరులు దొరలించు మా తల్లి, గల గల గోదారి కదలి పోతుంటేను, బిర బిరా కృష్ణమ్మ పరుగులిడు తుంటేను, బంగారు పంటలే పండుతాయి, మురిపాల ముత్యాలు దొరలుతాయి. అమరావతీ నగర అపురూప శిల్పాలు, త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు, తిక్కయ్య కలములో తియ్యందనాలు, నిత్యమై నిఖిలమై నిలచి ఉండేదాక. రుద్రమ్మ భుజ శక్తి మల్లమ్మ పతి భక్తి, తిమ్మరుసు ధీయుక్తి కృష్ణ రాయని కీర్తి, మా చెవులు రింగుమని మారు మ్రోగేదాక, నీ పాటలే పాడుతాం నీ ఆటలే ఆడుతాంబీ జై తెలుగు తల్లీ, జై తెలుగు తల్లీ,జై తెలుగు తల్లీ.

– రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# దేశంలో ఊపందుకున్న ట్రంప్ వ్యతిరేక ప్రచారం

## అమెరికా ఉత్పత్తులు బ్యాన్ చేయాలన్న డిమాండ్.. ఎక్స్ వేదికగా కోకాకోలా, పిజ్జా,కెఎఫ్‌సిల బహిష్కరణ ఉద్యమం




**న్యూఢిల్లీ,(నినాదం):** ట్రంప్ తీరుపై ఆగ్రహం తో ఉన్న భారతీయులు ఆయనకు వ్యతిరేకంగా ఏకమవుతున్నారు. అమెరికా ఉత్పత్తులను నిషేధించాలన్న స్థాయికి ప్రచారం చేస్తున్నారు. ఇది ఒక భారత్‌లోనే కాదు...ప్రపంచ వ్యాపంగా వస్తోంది. ట్రంప్‌కు వ్యతిరేకంగా సొంత దేశంతోపాటు అంతటా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల ట్రంప్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన ఆన్‌లైన్ క్యాంపెయిన్లలో భాగస్వాములవుతున్నారు. 1500కు పైగా పోస్టులు 'ట్రంప్ ఈజ్ అన్‌ఫిట్ ఫర్ ఆఫీస్' అనే హ్యాష్ ట్యాగ్‌తో,'అరెస్ట్ ట్రంప్' అనే హ్యాష్‌ట్యాగ్, కీలక పదాలతో కూడిన పోస్టులు 1900 ఉన్నాయి. దాదాపు 300మంది నెటిజన్లు వ్యక్తిగత దూషణలు, అవమానపర్చే పదాలతో 3000కు పైగా పోస్టులు చేశారు. అమెరికా అధ్యక్షుడిని టార్గెట్ చేసుకుంటూ ఇలాంటి పదాలను వినియోగించే ధోరణి ఇటీవల ప్రపంచవ్యాప్తంగా విపరీతంగా పెరిగిపోయింది. అమెరికా ఉత్పత్తులు, వ్యాపారాలను బహిష్కరించాలంటూ భారత్ నుంచి విస్తృతస్థాయిలో పిలుపులు రావటం బహుశా ఇదే మొదటిసారి అని విశ్లేషకులు చెప్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహార శైలిపై భారతీయుల్లో వ్యతిరేకత పెరిగిపోతున్నది. భారత్‌తో పాటు ఇతర దేశాలపై ఎడాపెడా సుంకాలు విధిస్తున్న ఆయన తీరును వారు తప్పుబడుతున్నారు. ఒకప్పుడు ట్రంపనకు మద్దతిచ్చినవారు, అమెరికాకు ఆయనే మళ్లీ అధ్యక్షుడు కావాలని కోరుకున్నవారు సైతం ఇప్పుడు ఆయన వద్దంటే వద్దు అని తెగేసి చెప్తున్నారు. ఈ మేరకు ఆన్‌లైన్ వేదికగా పలు సామాజిక మాధ్యమాల్లో ట్రంప్‌నకు, అమెరికా ఉత్పత్తులు, కంపెనీలకు వ్యతిరేకంగా ప్రచారం తీవ్రమైంది. అమెరికా కంపెనీలను బాయ్ కాట్ చేయాలని, ట్రంప్ చర్యలను ప్రతిఘటించాలని కొందరు భారతీయులు పిలుపునిస్తున్నారు. భారత్‌లో 'ఎక్స్' వేదికగా ట్రంప్ వ్యతిరేక వైఖరి పెరిగిపోయిందని గుర్తించింది. రష్యా నుంచి చమురు ఉత్పత్తుల కొనుగోలు చేస్తున్నదన్న కారణంతో భారత్‌పై ట్రంప్ ఇప్పటికే 25శాతం సుంకాన్ని విధించారు. పెనాల్టీగా పేర్కొంటూ ఈనెల28న మరో 25 శాతం టారిఫ్‌ను విధించేందుకు ట్రంప్ యంత్రాంగం సిద్ధమైన విషయం తెలిసిందే. తాజా విశ్లేషణ ప్రకారం.. భారత్‌పై ఆయన విధించిన టారిఫ్ పెరుగుదల భారతీయుల్లో ఈ ఆగ్రహానికి కారణమైంది. అమెరికా కంపెనీలను టార్గెట్ చేసుకుంటూ వాటిని బాయ్ కాట్ చేయాలన్న క్యాంపెయిన్ 'ఎక్స్'లో తీవ్రమైంది. అమెరికాకు చెందిన ప్రముఖ వ్యాపారాలే లక్ష్యంగా వేలాదిగా ఎక్స్ పోస్టులు వచ్చి పడుతున్నాయి. ఇందులో పది వేల వరకు పోస్టులు కోకా – కోలాను బ్యాన్ చేయాలన్నవే ఉన్నాయి. 9,100కు పైగా పోస్టులు మెటాకు చెందిన ప్రముఖ సామాజిక మాధ్యమం ఫేస్‌బుక్‌ను టార్గెట్ చేసుకున్నాయి. స్టార్‌బక్స్‌ను బాయ్‌కాట్ చేయాలని 5,200కు పైగా పోస్టులు డిమాండ్ చేశాయి. ఇక 2,700 పోస్టులు పిజ్జాహట్‌ను, ఐదు వేలకు పైగా పోస్టులు కెఎఫ్‌సిని టార్గెట్ చేశాయి. కనీసం పదివేల పోస్టులు 'బాయ్‌కాట్ యుఎస్‌ఎ', 'బాయ్ కాట్ యుఎస్', 'బాయ్ కాట్ అమెరికా' అనే కీలక పదాలను కలిగి ఉన్నాయి. ట్రంప్ టారిఫ్ వార్‌పై భారత్ మాత్రమే కాదు.. ప్రపంచంలోని పలు దేశాలు సైతం ఇదే వైఖరిని అవలంభిస్తున్నాయి. ఈ ఆగ్రహం కెనడాలో 3నెలల క్రితమే ప్రారంభమైంది. అమెరికా ఆధిపత్యానికి చెక్ పెట్టాలని నిర్ణయిం చుకున్నది. ఈ మేరకు అత్యంత ప్రాచుర్యం కలిగిన అమెరికానో కాఫీని 'కెనడియానో'గా పేరు మార్చింది. ఇటు యూరప్‌లో సైతం అక్కడి వినియోగదారులు యూఎస్ అవలంబిస్తున్న విదేశాంగ విధానంపై కూడా ఇదే స్థాయిలో ఆగ్రహం వ్యక్తమ వుతున్నది. సుంకాలతో గందరగోళం సృష్టిస్తున్న ట్రంప్ వ్యవహారం విషయంలో ఆయనకు చెందిన 'ట్రంప్ టవర్'పై చర్చ నడుస్తున్నది. ట్రంప్ విధిస్తున్న సుంకాలకు ప్రతిగా హైదరా బాద్‌తో పాటు గురుగ్రామ్, కోల్‌కతా, ముంబ యి, పూణేలలో గల 'ట్రంప్ టవర్' రెసిడెన్షి యల్ కాంప్లెక్స్‌లో విలాసవంతమైన అపార్ట్ మెంట్ల కొనుగోళ్లపై భారీ పన్నులు విధించాలని పలువురు సోషల్ మీడియా యూజర్లు అభిప్రాయపడుతున్నారు.

## ఆదివాసీల జీవితాల్లో

# వెలుగులు నింపే లక్ష్యం

## చంద్రబాబు ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు



**అమరావతి,(నినాదం):** అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ సోదర సోదరీమణు లకు ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఏజెన్సీ ప్రాంతాలను మైదాన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో చేపట్టే కార్యక్రమాలపై వారితో చర్చించి నేడు నిర్ణయాలు ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఆదివాసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. మంత్రి లోకేశ్ గిరిజనులకు 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే జీవనశైలి ఆదివాసుల సొంతమన్నారు. కూటమి ప్రభుత్వంలో వారి సంక్షేమం కోసం నిత్యం కృషి చేస్తున్నామని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.7,557 కోట్ల నిధులు విడుదల చేసినట్లు వివరించారు. భవిష్యత్తులోనూ వారికి అన్నివిధాలా అండగా నిలుస్తామన్నారు.

## ధర్మస్థల వ్యవహారంలో

# కానరాని పురోగతి

## చూపిన చోటల్లా తవ్వుతున్నా బయటపడని ఆనవాళ్లు




**బెంగళూరు,ఆగస్ట్ 9(నినాదం):** ధర్మస్థలలో సిట్ దర్యాప్తు ఒకవైపు, తవ్వకాలు మరోవైపు కొనసాగు తున్నాయి. అయితే ఆధారాలు పెద్దగా లభించడం లేదు. తవ్వకాలు, తమ కు దొరికిన ఎముకలు, ఇతర అవశేషాలకు సంబంధించి సిట్ అధికారులు వివరాలను వెల్లడించ కుండా గోప్యంగా ఉంచారు. తవ్వ కాలు చేస్తున్న చోటుకు ఉప్పుమూటల్ని తీసుకువెళుతున్నారు. దొరికిన వాటిని సంచుల్లో ఉంచుకుని, వాటికి తెల్ల వస్త్రాన్ని చుట్టి తీసుకువెళుతున్నారు. బెళ్తంగడి సిట్ కార్యాలయానికి తీసుకువెళ్లి, అక్కడి నుంచి మణిపాల్ కేఎంసీకి పంపిస్తున్నారు. మణిపాల్ నుంచి బెంగళూరులోని ఫోరెన్సిక్ ప్రయోగశాలకు ఆయా సంచులను చేరవేస్తున్న ఘట్టం నిగూఢంగా సాగుతోంది. ధర్మస్థలలో సిట్ చేపట్టిన కార్యాచరణకు, తమకు సంబంధాన్ని అంటగడుతూ కొన్ని ప్రచార మాధ్యమాలు, యూట్యూబర్లు చేస్తున్న ప్రచారాన్ని అడ్డుకోవాలని కోరుతూ ఆలయ ప్రముఖుడు హర్షేంద్రకుమార్ హెగ్గడే వేసుకున్న అర్జీని సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం తోసిపుచ్చింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను ప్రశ్నిస్తూ ధర్మస్థల కార్యదర్శి హర్షేంద్ర కుమార్ సర్వో న్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రచార మాధ్యమా లను నియంత్రిం చాలని పదేపదే న్యాయస్థానాలను ఆశ్రయించవల సిన అవసరం ఏముందని జస్టిస్ రాజేశ్ బిందాల్, జస్టిస్ మన్మోహన్ నేతృత్వం లోని పీఠం అనుమానాన్ని వ్యక్తం చేసింది.మీ మ్లు, అభ్యంతంకరమైన అంశాలపై కర్ణాటకలోని న్యాయస్థానంలో అర్జీవేసుకోవాలన్నారు. మీకు వ్యతిరేకంగా తప్పుడు ప్రచారం చేయవలసిన అవసరం మాధ్యమ ప్రతినిధులకు ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. ఇకపోతే తాను వందలాది శవాలను పూడ్చి పెట్టానని ప్రకటించిన ఒకప్పటి పారిశుద్ధ్య కార్మికుడు భీమ సహకారం తో ప్రత్యేక దర్యాప్తు దళం సిట్ తవ్వ కాలను కొనసాగిస్తోంది.అయిత అక్కడ పెద్దగా ఎలాంటి శవాల ఆనావాళ్లు కానరావడం లేదు. మొదట 13 ప్రాం తాలు, అనంతరం ఒక కొత్త ప్రదేశం తోపాటు, మరో మూడు ప్రాంతాలను ఆ వ్యక్తి చూపించాడు. వాటిలో మొ దటి 12 ప్రాంతాల్లో తవ్వకాలు పూర్తి చేయగా, ఆరో ప్రాం తంలో మాత్రమే ఎముకలు లభించా యి. మరో చోట ఉరి వేసుకున్న వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు. 13వ ప్రాంతంలో తాను ఎనిమిదికిపైగా మృతదేహాలను పూడ్చి పెట్టానని ఆ వ్యక్తి చెప్పడం గమనార్హం. ఆ ప్రాం తాన్ని కాదని.. గురువారం కొత్తగా గుర్తించిన ప్రాంతంలో తవ్వకాలు చేపట్టినా ఏమీ లభించలేదు. శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భీమను సిట్ అధికారులు విచారించారు. అతను కొత్తగా చూపించిన మూడుప్రాంతాల్లో ఒకచోట సాయంత్రం వరకు తవ్వారు. అయినా తాను మరో 30 ప్రాంతా లను చూపిస్తానని, అక్కడ తవ్వకాలు చేయాలని కోరాడు.

**జీపీఆర్ కోసం...:**

భీమ చూపించిన 13వ ప్రాంతంలో తవ్వకాలకు ముందస్తుగా జీపీఆర్ పరికరాన్ని వినియో గించి తవ్వకాలు కొనసాగించాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాకపోవడం, జీపీఆర్ పరికరాన్ని బాడుగకు తీసుకో వలసిన అవసరం ఉండడంతో ఆ ప్రదేశంలో తవ్వకాలు సాగలేదు. ఎవరూ అక్కడకు రాకుండా సాయుధ దళాన్ని భద్రతకు నియమించారు. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వెంటనే జీపీఆర్ పరికరాన్ని బాడుగకు తీసు కుంటామని సిట్ అధికారి తెలిపారు. మొత్తంగా భీమ చెప్పిన ప్రాంతాల్లో ఎక్కడా బలమైన ఆధారాలు దొరక లేదు. దీంతో ఇప్పుడు భీమపై అనుమానాలు కూడా వస్తున్నాయి.

# పాత్రికేయ ఘనాపాఠి తుర్లపాటి


## తుర్లపాటి జయంతి



పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు (1933 ఆగస్టు 10–జనవరి 11, 2021) ప్రముఖ పాత్రికేయుడు, రచయిత, వక్త. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం వద్ద కార్యదర్శిగా పనిచేశారు. పాత్రికేయుడిగా, రచయితగా, వ్యాఖ్యాతగా, సభాధ్యక్షుడిగా, అనువాద ప్రాసంగికునిగా ప్రసిద్ధికెక్కారు.18 మంది ముఖ్య మంత్రులతో సన్నిహితంగా మెలిగిన వారు. ఆయన రాసిన '18 మంది ముఖ్యమంత్రులతో నా ముచ్చట్లు' అనే పుస్తకంలో అనేక ఆసక్తికర విషయాలు గ్రంథస్థం చేశారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డు, అష్టాదశ సహస్రసభా కేసరి బిరుదు కూడా పొందారు. 2002లో కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న తొలి తెలుగు జర్నలిస్టుగా నిలిచారు. రాజకీయ, సినీ తదితర రంగాల ప్రముఖులతో సన్నిహిత పరిచయాలు కలిగి, అక్కినేని నాగేశ్వరరావు కు " నట సామ్రాట్ " బిరుదుని " ప్రతిపాదించినది తుర్లపాటే. 1933 లో విజయవాడ లో జన్మించారు. 1946లో 14 సంవత్సరాల వయసులోనే తుర్లపాటి పాత్రికేయ వృత్తిలోకి అడుగు పెట్టారు. 1947 లో రచనా ప్రస్థానంలో భాగంగా మాతృభూమి పత్రికలో 'స్వరాజ్యంలో స్వాతంత్ర్యం' అనే ఆయన తొలివ్యాసం 1947 మార్చి 22న ప్రచురితమైంది. 1951లో ఆచార్య ఎన్‌జీ రంగారావు వాహిని పత్రికలో మొదటిసారిగా కుటుంబరావు ఉప సంపాదకుడిగా పనిచేశారు. తర్వాత చలసాని రామారాయ్ 'ప్రతిభ' పత్రికకు ఎడిటర్‌గా విధులు నిర్వర్తించారు. టంగుటూరి ప్రకాశం పంతులు ఆయన్ని చెన్నైకి పిలిపించి, తను నడుపుతున్న ప్రజాపత్రికలో సహాయ సంపాదకుడిగా నియమించారు. అంతే కాకుండా సహాయ సంపాదకుడితో పాటు ప్రకాశం పంతులుకు కార్యదర్శిగానూ ఏక కాలంలో పని చేశారు. అనంతర కాలంలో 1960 మే 21 నుండి 1963 జూన్ వరకు, 1965 నుండి 1991చివరి వరకు ఆంధ్రజ్యోతికి ఎడిటర్‌గా పనిచేసి తదుపరి స్వేచ్ఛా పాత్రికేయనిగా తన వ్యాసంగం కొనసాగించాడు. ప్రముఖ నాయకులు అంబేద్కర్, నెహ్రూ, రాజాజీలను ఇంటర్వ్యూ చేసే అవకాశాలు వచ్చాయి.1960లో ప్రారంభించిన వార్తలలోని వ్యక్తి అనే శీర్షికను మొదటి నాలుగు సంవత్సరాలు రోజువారీ శీర్షికగా ఆ తరువాత వారంవారీ శీర్షికగా 1991 వరకు కొనసాగించి ఆ తరువాత వార్త పత్రికలో 2010 నాటికి 50 సంవత్సరాలు నిర్వహించిన ఘనత తుర్లపాటిదే.ఈ శీర్షికలో భాగంగా నాలుగు వేలకుపైగా వ్యక్తుల జీవిత రేఖాచిత్రాలు రచించారు. స్వాతంత్ర్య సమర యోధులు, జాతీయ వాదులు, ప్రముఖ వ్యక్తులు దాదాపు 6 వేల జీవిత చరిత్రలను రాసి, తెలుగు సాహిత్యంలో వ్యక్తుల జీవిత చరిత్రల రచయితగా ముద్ర వేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో, ఇతర రాష్ట్రాల్లో, విదేశాల్లో వేలాది సమావేశాలకు అధ్యక్షునిగా, దాదాపు 20 వేల సమావేశాల్లో వక్తగా ప్రసంగించారు. 1969లో నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ కమిటీలో సభ్యునిగా కేంద్రం ప్రభుత్వం తుర్లపాటి నియమితులు అయినారు. నేషనల్ ఫిల్మ్ అడ్వైజరీ కమిటీలో, సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డులో సభ్యుడిగా విధులు నిర్వర్తించారు. సుమారు మూడు దశాబ్దాల పాటు ఏపీ ఫిల్మ్ ఫ్యాన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా విధులు నిర్వహించారు. 1989లో ముట్నూరి కృష్ణారావు నుంచి ఉత్తమ ఎడిటర్ అవార్డు పొందిన కుటుంబరావు, 1990లో ఉత్తమ జీవిత చరిత్రల రచయితగా తెలుగు విశ్వవిద్యాలయం నుంచి అవార్డు అందుకున్నారు. ఉపన్యాస కేసరి బిరుదు వరించింది. ఆంధ్రా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. 1994లో కాశీనాథుని నాగేశ్వరరావు నుంచి ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్నారు. 1993లో గిన్నిస్ బుక్ అవార్డు, 1998లో అమెరికా నుంచి వరల్డ్ లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు పొందారు. 2002లో పద్మశ్రీ అవార్డు పొందారు. 2010 జూన్ 21 న ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు. 87 సంవత్సరాల వయసులో 2021 జనవరి 11న విజయవాడలోని ఓ ప్రైవేటులో చికిత్స పొందుతూ, గుండెపోటు రావడంతో తుదిశ్వాస విడిచారు. తుర్లపాటి గురించి ప్రముఖుల వ్యాఖ్యానాలు ఇలా ఉన్నాయి...తుర్లపాటి కేవలం ప్రఖ్యాత జర్నలిస్టు మాత్రమే కాదు... మరెన్నో రంగాలలో ప్రతిభా వంతుడు" – కె.ఆర్. నారాయణన్ , భారత మాజీ రాష్ట్రపతి. "గార్డియన్ ఆఫ్ తెలుగు" – రాజాజీ, భారత మాజీ గవర్నర్ జనరల్. "పత్రికానిర్వహణలో కుటుంబరావు దిట్ట, సభానిర్వహణలో దక్షుడు, జంకు గొంకూ లేకుండా మట్లాడే ఉపన్యాసకుడు"– ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. "ఆధునిక రాజకీయ జర్నలిస్టులలో అందె వేసిన చెయ్యి, యువతరానికి మార్గదర్శకుడు"–నీలం సంజీవరెడ్డి, మాజీ భారత రాష్ట్రపతి."ప్రెస్, పిక్చర్, ప్లాట్ ఫారం – ఈ మూడు తుర్లపాటి చేతిలోని పదునైన ఆయుధాలు. ఆయన అంతగా రాణించడానికి ఇవే కారణాలు."– వందేమాతరం రామచంద్రరావు, అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షుడు.

– రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# పిల్లల ఆరోగ్య రక్షణకు సమష్టి యజ్ఞం - జాతీయ నులిపురుగుల నిర్మూలనం



జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ప్రతిసంవత్సరం ఆగస్టు 10న దేశ వ్యాప్తంగా పాటించబడే ఒక సమగ్ర ఆరోగ్య యజ్ఞం. ఇది కేవలం ఒక ప్రభుత్వ ప్రణాళిక మాత్రమే కాదు, భవిష్యత్ తరాల ఆరోగ్య భద్రతకు పునాది వేసే జాతీయ సంకల్పం. పేగుల్లో నివసించే నులి పురుగులు లేదా పరాన్న జీవులు పిల్లల ఆరోగ్యానికి ముప్పు కలిగించే ప్రధాన కారణాలలో ఒకటి. కలు షితమైన నీరు, పరిశుభ్రత లేని ఆహారం, మట్టి ద్వారా ఇవి పిల్లల శరీరంలోకి ప్రవేశించి, ఎదుగుదలకు కావలసిన పోషకాలను తినేసి బలహీనత, పోషకాహార లోపం, రక్తహీనత వంటి తీవ్రమైన సమ స్యలకు దారితీస్తాయి. గుండ్రటి పురుగులు, కొక్కెం పురుగులు, చాబుకపు పురుగులు భారతదేశంలో ఎక్కువగా కనిపించే రకాలుగా గుర్తించ బడ్డాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా సుమారు 1.5 బిలియన్ మంది నులి పురుగుల బారిన పడ్డారు. ఇందులో పెద్ద భాగం 5 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలే. భారతదేశంలో 2022 నాటికి సుమారు 22కోట్ల పిల్లలు నులి పురుగుల ప్రభావానికి లోనవుతుం డగా, వీరిలో 70 శాతం గ్రామీణ ప్రాంతాల వారే. ఈ సమస్యను నిర్మూలించేందుకు కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 2015 లో జాతీయ స్థాయిలో నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 10, ఆగస్టు 10 తేదీల్లో రెండు విడతలుగా ఈ కార్యక్రమం అమలవు తోంది. ఆల్బెండజోల్ అనే సురక్షితమైన మందును పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సుగల పిల్లలకు ఉచితంగా అందిస్తు న్నారు. 2023లో మా త్రమే సుమారు 26.3 కోట్ల పిల్లలకు ఈ మాత్రలు పంపిణీ చేయ బడ్డాయి, ఇది లక్ష్య జనాభాలో 94శాతం కవరేజీగా గుర్తించ బడింది. నులి పురుగుల వల్ల పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, ఎదుగుదల లోపం, బరువు తగ్గడం, మానసిక అలసట, పాఠశాల హాజరు తగ్గడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఒక అధ్యయనం ప్రకారం, నులి పురుగుల బారినపడ్డ పిల్లల్లో విద్యా సంబంధ పనితీరు సగటున 20 శాతం వరకు పడిపోతుంది. కాబట్టి ఈ సమస్యను నిర్మూలించడం విద్యా అభివృద్ధి, శారీరక–మానసిక శ్రేయస్సు, దేశ ఆర్థికాభివృద్ధి కోసం కీలకం. నులి పురుగుల నిర్మూలనతోపాటు, నులి పురుగుల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, ఫైలేరియా వంటి వ్యాధుల నియంత్రణకూ ఇది పరోక్షంగా తోడ్పడుతుంది. 1953లో ప్రారంభమైన జాతీయ మలేరియా నియంత్రణ కార్యక్రమం, తరు వాతి దశల్లో ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన సమగ్ర దోమ నియంత్రణ చర్యలు ఈ దిశగా పెద్ద మార్పు తీసుకు వచ్చాయి. గత పది సంవత్సరాలలో దేశ వ్యాప్తంగా మలేరియా కేసులు 85 శాతం తగ్గాయి. అయినప్పటికీ డెంగ్యూ, చికున్ గున్యా వంటి వైరల్ వ్యాధులు పట్టణాల్లో ఇంకా విస్తృతంగా ఉన్నాయి. కాబట్టి నీటి నిల్వలను తొలగించడం, మురుగు నీటి కాలువలు, గుంతలను శుభ్ర పరచడం, నిల్వ నీటిలో లార్వా తినే చేపలను వదలడం, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించిన రసాయనాలతో పిచికారీ చేయడం, దోమ తెరలు, దోమల నివారణ క్రీములు ఉపయోగించడం వంటి చర్యలు నిరంతరంగా అమలవ్వాలి.

పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటానికి ప్రతి కుటుంబం పరిశుభ్రతను జీవన విధానంగా అలవర్చు కోవాలి. తాగే నీరు మరిగించి తాగడం, ఆహారం తినే ముందు చేతులు సబ్బుతో కడుక్కోవడం, పండ్లు%–%కూరగాయలను శుభ్రంగా కడిగి తినడం, కాలుష్యం ఉన్న ప్రదేశాల్లో చెప్పులు లేకుండా నడవక పోవడం వంటి అలవాట్లు నులి పురుగుల వ్యాప్తిని గణనీయంగా తగ్గిస్తాయి. అదేవిధంగా ప్రతి వారం ఒకరోజు "డ్రై డే" పాటించి నిల్వ నీటిని తొలగించడం, పాఠశాలలు%–%కాలనీల్లో అవగాహన సమావేశాలు నిర్వహించడం, ఆరోగ్య సిబ్బందికి సహకరించడం ప్రజల బాధ్యత. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం ఒక రోజు జరిపే కార్యక్రమం మాత్రమే కాదుబీ ఇది నిరంతర ఆరోగ్య పోరాటం. పిల్లల ఆరోగ్యం మెరుగు పడితేనే దేశం భవిష్యత్తు బలపడుతుంది. చిన్న పరిశుభ్రత అలవాట్లు, సకాలంలో ఔషధం వాడకం, సామూహిక సహకారం కలిసివస్తే నులి పురుగులను నిర్మూలించడం సాధ్యమే. ఆరోగ్యవంతమైన పిల్లలు, శక్తివంతమైన యువత తోనే దేశం నిజమైన అభివృద్ధి మార్గంలో పయనిస్తుంది.

– రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్.. .9440595494



# ముదురు నారు నాటుకోవచ్చు

వరి నారు కొనలను తుంచుకోవాలి

కుదురుకు నాలుగైదు వేయాలి

మెళుకువలు పాటించాలి

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):

ఈ ఏడాది ఖరీఫ్ లో వర్షాలు ఆలస్యమ వుతున్నాయి. దీంతో తెలంగాణ వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో వరి నాటు ఆలస్యమవుతుంది. మొదట్లో చిరు జల్లులకు రైతులు దుక్కులు దున్నుకుని నారు మడులను ముందుగా తయారు చేసుకుని నారు పోసుకున్నారు. అయితే సాధారణంగా సుమారు నెల రోజుల వయస్సు గల నారును నాటుకుంటారు. ప్రస్తుతం రైతులు అనుకున్న సమయంలో నాటు వేయలేక పోతున్నారు. దీంతో నారుమడులు ముదిరిపోతున్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు గ్రామాల్లో చెరువులు, కుంటలు, బోరుబావులు, బోర్ల కింద సాగు చేస్తున్న రైతులు నాటు వేసేటప్పుడు సరైన మెళుకువలు పాటించడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాఖ ఆఫీసర్లు సూచిస్తున్నారు. గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

**రైతులు పాటించాల్సిన మెళకువలు..!**

ముదురు నారు నాటాల్సి వచ్చినప్పుడు మొదట నారు కొనలు తుంచాలి. ఈ విధంగా వేయడం వల్ల కాండం తొలుచు పురుగు పెట్టిన గుడ్లు నశించి పురుగుల ఉధృతి పొలంలో తగ్గుతుంది. చదరపు మీటరులో సుమారు 44 మొక్కలకు తగ్గకుండా నాటాలి. ప్రతి నాలుగు లేదా ఐదు మొక్కలు నాటాలి.

ముదురు నారు నాటేటప్పుడు నత్రజని ఎరువును సిఫారసు చేసిన మోతాదు కంటే 25 శాతం పెంచి మూడు దఫాలుగా లేదా రెండు దఫాలుగా అంటే 70శాతం అంకురం ఏర్పడిన దశలో వేయాలి. నాలుగు నత్రజని ఎరువులు వేసినప్పుడు పొలంలో నీరు ఎక్కువగా లేకుండా బురద పదనులో చల్లాలి.

50 కిలోల యూరియాకు 10 కిలోల వేప పిండి లేక 250 కిలోల తేమ కలిగిన మెత్తటి మట్టిని కలిపి రెండు రోజులు నిల్వ ఉంచి వెదజల్లితే నత్రజని వినియోగం పెరుగుతుంది.

ముదురు నారు నాటడం వల్ల కాండం తొలిచే పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. అందుకే నారు కొనలు తుంచి నాటాలి. ఆ తర్వాత పురుగు ఆర్థిక నష్ట పరిమితి స్థాయిని అంచనా వేసుకుని సిఫారసు చేసిన సమగ్ర సస్యరక్షణ చర్లు పాటించాలి.

ముదురు నారు నాటిన పొలంలో ఉల్లి కోడు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. దుబ్బకు ఉల్లికోడు సోకిన పిలక ఉన్నట్టయితే ఎకరాకు 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు నాటు వేసిన పది రోజుల తర్వాత వేసుకోవాలి.

ఆలస్యంగా ముదురు నారు నాటిన పొలంలో ఇతర పురుగులైన ఆకుముడత, దోమ ఉధృతిని కూడా గమనించి సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపడితే ఆశించిన దిగుబడులు సాధించవచ్చు.



**నారు కొనలు తుంచి నాటుకోవాలి..!**

**అనూష , ఎంఏవో మహాముత్తారం.**

**(జయశంకర్ భూపాలపల్లి)**




ముదురు నారు నాటాల్సి వచ్చినప్పుడు కొనలు తుంచి నాటుకోవడం మేలు. ఇలా కొనలు తుంచడం వల్ల వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి తగ్గుతుంది. అలాగే నత్రజనిని మూడు దఫాలుగా కాకుండా రెండు సార్లు మాత్రమే వేసుకోవాలి. సస్యరక్షణ చర్యలు చేపడితే ఫలితాలు మెరుగ్గానే ఉంటాయి. మెళుకువలు పాటిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు.

## ఉదయాన్నే పసుపుతో ఇది కలిపి

# తీసుకుంటే చాలు

దెబ్బకు లివర్‌ను సర్ఫ్ వేసి కడిగినట్టే..



నేటి బిజీ లైఫ్‌లో మనం తీసుకునే ఆహారం, పానీయాలపై పెద్దగా శ్రద్ధ చూపలేకపోతున్నాము. కొన్నిసార్లు మనం బయటి ఆహారం తింటాము.. కొన్నిసార్లు ఆలస్యంగా ఆహారం తీసుకుంటాము.. ఆలస్యంగా నిద్రపోతాము.. సరిగ్గా నీరు కూడా తాగము. ఇవన్నీ మన మొత్తం శరీరంపై ఎక్కువ ప్రభావం చూపుతాయి.. కానీ వీటన్నిటిలో అతిపెద్ద ప్రభావం కాలేయంపై ఉంటుంది. లివర్ శరీరాన్ని శుభ్రపరుస్తుంది.. కానీ దానిపై ఎక్కువ ఒత్తిడి ఉన్నప్పుడు, అది మురికితో నిండిపోవడం ప్రారంభిస్తుంది. అటువంటి పరిస్థితిలో, కాలేయం సరైన సంరక్షణ చాలా ముఖ్యం.. అయితే.. మీరు ఉదయం పసుపుతో ఒక ప్రత్యేకమైన పదార్థాన్ని తింటే, కాలేయం స్వయంచాలకంగా శుభ్రపడటం ప్రారంభమవుతుంది. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ పద్ధతి ఖరీదైనది కాదు లేదా కష్టం అస్సలే కాదు. కాబట్టి ఆ పదార్థం ఏమిటి.. దానిని ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం..

కాలేయాన్ని శుభ్రం చేయడానికి, మీకు రెండు పదార్థాలు మాత్రమే అవసరం.. వాటి సహాయంతో కాలేయాన్ని శుభ్రం చేయవచ్చు. అవేంటో కాదు పసుపు.. అతిమధురం.. ఆయుర్వేదం ప్రకారం.. ఈ రెండు కూడా పవర్‌ఫుల్.. పసుపు, అతిమధురంలో ఎన్నో పోషకాలు, ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.

**పసుపులో ఎన్నో ఔషధగుణాలు..**

ఆయుర్వేదంలో పసుపును కాలేయ రక్షకుడు అని కూడా పిలుస్తారు. దీనిలో ఉండే కర్కుమిన్ అనే మూలకం కాలేయం నుండి పేరుకుపోయిన మురికిని తొలగించడంలో సహాయపడుతుంది. పసుపును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కాలేయంలో మంట నయం అవుతుందని, జీర్ణక్రియ మెరుగుపడుతుందని, పిత్త రసం ప్రవాహం పెరుగుతుందని, దీనివల్ల కొవ్వులు సులభంగా జీర్ణమవుతాయని ఆరోగ్య నిపుణులు విశ్వసిస్తున్నారు.

**అతిమధురం..**

అతిమధురం ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది కాలేయం వేడిని చల్లబరుస్తుంది.. కాలేయం దెబ్బతిన్న కణాలను మరమ్మతు చేస్తుంది. అలాగే, అతిమధురం వినియోగం హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది.పసుపు అతిమధురం క్రమం తప్పకుండా తీసుకుంటే, కాలేయం పూర్తిగా శుభ్రం అవుతుంది.. అలాగే.. దెబ్బతిన్న కాలేయం స్వయంచాలకంగా మరమ్మత్తు చేయబడుతుంది. పసుపు విష పదార్థాలను శుభ్రపరుస్తుంది.. అతిమధురం కాలేయాన్ని మరమ్మతు చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

**ఎలా తీసుకోవాలి:**


దీని కోసం, అర టీస్పూన్ పసుపు, సగం అతిమధురం పొడి కలపండి.

ఈ పొడిని ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో వేసి బాగా కలపండి. ప్రతి ఉదయం అల్పాహారానికి ముందు ఖాళీ కడుపుతో త్రాగాలి.ఈ సులభమైన గృహ నివారణ మీ కాలేయాన్ని ప్రతిరోజూ డీటాక్స్ చేయడంలో సహాయపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పసుపు, అతిమధురం రెండూ ఆయుర్వేదంలో చాలా సంవత్సరాలుగా ఉపయోగించబడుతున్నాయి. దీన్ని మీ ఉదయం దినచర్యలో చేర్చుకోవడం ద్వారా, మీరు మీ కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.



# మీ బ్రెయిన్ షార్ప్‌గా పని చేయాలంటే

శరీరంలో అత్యంత ముఖ్యమైన భాగాల్లో మెదడు కూడా ఒకటి. బ్రెయిన్‌పైన శారీరక స్థితి, మానసిక స్థితి అనేది ఆధారపడి ఉంటుంది. మెదడు ఆరోగ్యంగా ఉండక పోతే..ఆ ఎఫెక్ట్ బాడీ, మనసుపై కూడా పడుతుంది. మెదడును యాక్టివ్‌గా, షార్ప్‌గా ఉంటే అందరిలో మీరే ముందు ఉంటారు.శరీరానికే కాదు మెదడు కూడా పలు రకాల పోషకాలు అందించాలి. అప్పుడే యాక్టీవ్‌గా పని చేస్తుంది. మెదడును షార్ప్‌గా చేసే వాటిల్లో ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ చాలా ముఖ్యం. ఇవి బ్రెయిన్ కణాలను రక్షిస్తాయి. కాబట్టి ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్న ఆహారాలు తీసుకోవాలి.మెదడు చురుకుగా పని చేస్తూ షార్ప్‌గా ఉండాలంటే యాంటీ ఆక్సిడెంట్లు కూడా కావాలి. ఇవి ఎక్కువగా బెర్రీస్ జాతికి చెందిన పండ్లు, ఆకు కూరలు, టమాటా వంటి వాటిల్లో లభిస్తాయి. ఇవి మెదడుపై పడే ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి.మెదడు హెల్తీగా ఉండాలంటే లీన్ ప్రోటీన్ కూడా చాలా అవసరం. ఇవి చికెన్, మటన్, గుడ్లు, బీన్స్ వంటి వాటిల్లో లభిస్తాయి. అదే విధంగా విటమిన్లు బి12, ఇ, జింక్ వంటివి చాలా అవసరం. ఇవి మెదడు ఆరోగ్యంగా ఉంటాయి. కేవలం ఆహారమే కాకుండా మెదడుకు ఎక్సర్ సైజ్ కూడా చాలా ముఖ్యం. మెదడుకు ఎప్పుడూ కొత్త విషయాలను అందిస్తూ ఉండాలి. ఆప్టికల్ ఇల్యూషన్స్, పజిల్స్, బుక్స్ చదవడం వల్ల బ్రెయిన్‌కి ఎక్సర్ సైజ్‌గా ఉంటుంది.



నినాదం

# మార్కెట్

## ఓపెన్‌ఏఐ

# మైక్రోసాఫ్ట్‌ను తినేస్తుంది




**సత్య నాదెళ్లకు ఎలాన్ మస్క్ వార్నింగ్!**

మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల -5 ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. దీనిని ఆయన ఇప్పటివరకు అత్యంత శక్తివంత మైన మోడల్‌గా అభివర్ణించారు.దీనిపై, టెక్ దిగ్గజం ఎలోన్ మస్క్ రాబోయే రోజుల్లో ఓపెన్ మైక్రోసాఫ్ట్‌ను తినేస్తుందని వ్యంగ్యం గా వ్యాఖ్యానించారు. సత్య నాదెళ్ల అతనికి బదులిస్తూ, 50 సంవత్సరాలలో చాలా మంది వచ్చి వెళ్లిపోయారని చమత్కరించా రు. ఇది అజూర్ క్లౌడ్‌పై శిక్షణ పొందిందని, ఇప్పుడు ఇది మైక్రోసాఫ్ట్ 365 కోపిలట్, మైక్రోసాఫ్ట్ కోపిలట్, గిట్‌హబ్ కోపిలట్, అజూర్ ఫౌండ్రీలకు శక్తినిస్తుందని ఆయన అన్నారు.-5 మెరుగైన కోడింగ్ నైపుణ్యాలు, అధునాతన చాట్ ఫీచర్లను తీసుకువస్తుంద ని, ఇది వినియోగదారులు, డెవలపర్లు, సంస్థలకు గేమ్-ఛేంజర్‌గా ఉంటుందని సత్య నాదెళ్ల అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో పోస్ట్ చేస్తూ, రెండున్నర సంవత్సరాల క్రితం బింగ్‌లో -4 ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు ప్రయాణం అద్భుతంగా ఉందని పేర్కొ న్నారు. పురోగతి వేగం మరింత పెరుగు తోందని ఆయన అన్నారు.-5 ను మైక్రోసాఫ్ట్ పర్యావరణ వ్యవస్థలో విలీనం చేస్తారు. మైక్రోసాఫ్ట్ కోపైలట్ ఇప్పుడు -5 ద్వారా శక్తినిచ్చే స్మార్ట్ మోడ్‌ను కలిగి ఉంటుంది. ఇది మెరుగైన సమాధానాలు, సృజనాత్మక అవుట్‌పుట్‌లను అందిస్తుంది. సందర్భాన్ని బట్టి స్పందిస్తుంది. మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్ వినియోగదారులు సంక్లిష్ట మైన ప్రశ్నలకు సమాధానాలు, సుదీర్ఘ సంభాషణలలో స్థిరత్వం, ఇమెయిల్-పత్రాల విశ్లేషణను చేస్తుంది. డెవలపర్‌ల కోసం, గిట్‌హబ్ కోపైలట్, విజువల్ స్టూడియో కోడ్‌లోని -5 దీర్ఘ, సంక్లిష్టమైన కోడింగ్ ప నులను నిర్వహిస్తాయి. అజూర్ ఫౌండ్రీలోని కొత్త మోడల్ రౌటర్ పనితీరు, ఖర్చు ఆధా రంగా ప్రశ్నను ఉత్తమ మోడల్‌కు సరిపోల్చు తుంది.కానీ ఈ ప్రకటన తర్వాత, సోషల్ మీడియా పై ఒక సంచలనం చెలరేగింది. నాదెళ్ల పోస్ట్ పై టెస్లా, స్పేస్ ఎక్స్ ఎలోన్ మస్క్, మైక్రోసాఫ్ట్ ను సజీ వంగా తినబో తోందని వ్యాఖ్యానించారు. తో మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యం కంపెనీకి హాని కలిగించ వచ్చని మస్క్ సూచించాడు. అయితే, కొంత మంది నెటిజన్లు 2030 వరకు మోడళ్లను ఉపయోగించే, విక్రయించే హక్కులు మైక్రో సాఫ్ట్ కు ఉన్నాయని ఎత్తి చూపారు.ఎలన్ మస్క్‌కు సత్య నాదెళ్ల బదులిస్తూ, ప్రజలు 50 సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నారు, అదే సరదా! ప్రతిరోజూ మనం కొత్తది నేర్చుకుం టాము, ఆవిష్కరణ లు చేస్తాము, భాగస్వా మ్యాలు చేసుకుం టాము. ఆయన అజూర్ లో గ్రోక్ 4 కోసం ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. గ్రోక్ 5 కోసం వేచి ఉండమని అన్నారు. నాదెళ్ల సానుకూ లతను ప్రజలు ప్రశంసించారు, కొందరు ఆయన దౌత్య శైలిని భారత సంతతికి చెందినల ప్రత్యేకత గా అభివర్ణించారు. మైక్రోసాఫ్ట్ వ్యూహాత్మక, ఆర్థిక బలాన్ని కూడా ప్రశంసించారు.చాలా మంది మస్క్ వ్యాఖ్యను అకాలమైనదిగా భావించారు. ప్ర స్తుతం, మైక్రోసాఫ్ట్ లో తన పట్టును బలో పేతం చేసుకుంటోంది.

## వాహనదారులకు గుడ్‌న్యూస్..

# ఇక టోల్ ఛార్జ్ రూ.15లే..




దేశంలోని వాహనదారులకు శుభవార్త తెలిపింది కేంద్రం. కేంద్ర రోడ్డు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ నిన్న జూన్ 18న ఒక కీలక ప్రకటన చేశారు. వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ప్రారంభం గురించి తెలియజేశారు.ఈ కొత్త పాస్ ప్రవేశపెట్టడం వల్ల ప్రైవేట్ వాహనదారులకు చాలా డబ్బు, సమయం ఆదా అవుతుంది. ఈ కొత్త ఫాస్ట్ ట్యాగ్ పాస్ ద్వారా డ్రైవర్లు కేవలం రూ. 15కే టోల్ ప్లాజాను దాటగలరని, ఇది ప్రస్తుత ఖర్చు కంటే చాలా తక్కువ అని గడ్కరీ అన్నారు.

వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ధర రూ.3000 వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ప్రయోజనాలను వివరిస్తూ నితిన్ గడ్కరీ ఈ పాస్ ధర రూ.3000గా నిర్ణయించినట్లు చెప్పారు. దీనిలో వాహనదారులు 200 ప్రయాణాలు చేయవచ్చని చెప్పారు. ఇక్కడ 'ఒక ప్రయాణం' అంటే ఒక టోల్ ప్లాజాను దాటడం. ఈ లెక్క ప్రకారం.. రూ.3000కి 200 టోల్‌లను దాటడం అంటే టోల్‌కు కేవలం రూ.15 మాత్రమే ఖర్చవుతుందని అన్నారు.

హైదరాబాద్‌లో తలం ధర ఎంతంటే.. సాధారణంగా, మీరు ఏదైనా టోల్ ప్లాజా గుండా ఒకసారి వెళ్లడానికి సగటున రూ.50 చెల్లిస్తే, 200 టోల్ ప్లాజాలను దాటడానికి మీరు మొత్తం రూ.10,000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. కానీ వార్షిక ఫాస్టాగ్ పాస్‌ని ఉపయోగించడం ద్వారా మీరు నేరుగా రూ.7000 వరకు ఆదా చేయవచ్చు.

**వార్షిక పాస్ ప్రయోజనాలు:**

కొత్త వార్షిక ఫాస్టాగ్ పాస్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. మీరు ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఫాస్టాగ్ ను తరచుగా రీఛార్జ్ చేసుకోవాలి. అయితే వార్షిక పాస్‌ను సంవత్సరానికి ఒకసారి మాత్రమే రీఛార్జ్ చేసుకోవాలి. దాని చెల్లుబాటు గడువు ముగిసిన తర్వాత మీరు దానిని మళ్ళీ పునరుద్ధరించాలి. ఈ వార్షిక పాస్ జారీ చేసిన తర్వాత ప్రజలు టోల్ చెల్లించడానికి పొడవైన క్యూలలో నిలబడే ఇబ్బంది నుండి కూడా బయటపడతారు. ఇది చాలా సమయాన్ని ఆదా చేస్తుంది.ఈ వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ఆగస్టు 15, 2025 నుండి దేశవ్యాప్తంగా ప్రారంభం కానుంది. అయితే ఇది జాతీయ రహదారులపై మాత్రమే చెల్లుతుంది. రాష్ట్ర రహదారులపై దీని ఉపయోగం చెల్లదు. ఈ చొరవ రవాణాను మరింత సౌకర్యవంతంగా, ఆర్థికంగా మారుస్తుందని భావిస్తున్నారు.

**ఫాస్టాగ్ వార్షిక పాస్ కోసం ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలి**

ఆగస్టు 15 నుండి ఇప్పటికే ఉన్న ఫాస్టాగ్ వినియోగదారులు వార్షిక ఫాస్టాగ్ పాస్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి రాజ్‌మార్గ్ యాత్ర యాప్, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారిక వెబ్‌సైట్ (www.nhai.gov.in) ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు.

# రైల్వే టికెట్ కొనుగోలు చేస్తే 20 శాతం డిస్కౌంట్..

దేశవ్యాప్తంగా పండుగలు వచ్చినప్పుడల్లా దాదాపు ప్రతి రైల్వే స్టేషన్‌లో భారీ జన సమూహం కనిపిస్తుంది. ప్రజలు వేల కిలో మీటర్లు నిలబడి ప్రయాణించాల్సి ఉంటుం ది.ఈ రద్దీ, సురక్షితమైన ప్రయాణం కోసం రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రయాణికుల కోసం శుభవార్త అందించారు. దీని ప్రకారం.. మీరు అప్ అండ్ డౌన్ టిక్కెట్లు బుక్ చేసుకుంటే మీకు 20 శాతం తగ్గింపు అందించనుంది రైల్వే. దీనికి సంబంధించి, రైల్వే మంత్రిత్వ శాఖ "రౌండ్ ట్రిప్ ప్యాకేజీ"ని ప్రారంభించింది.పండుగ సీజన్‌లో రైళ్లలో భారీ రద్దీని, టిక్కెట్ల కోసం రద్దీని నివారించడానికి భారతీయ రైల్వేలు ఒక కొత్త పథకాన్ని ప్రారంభించాయి. దీని పేరు రౌండ్ ట్రిప్ ప్యాకేజీ ఫర్ ఫెస్టివల్ రష్. ప్రయాణం సౌకర్యవంతంగా, సౌకర్యవంతంగా ఉండేలా రెండు ట్రిప్పులకు తక్కువ ధరలకు టిక్కెట్లు ఇవ్వడం ద్వారా వేర్వేరు రోజులలో జనాన్ని విభజించడం ఈ పథకం లక్ష్యం.

**ఈ స్కీమ్ వల్ల ఎవరు ప్రయోజనం పొందు తారు?**

రైల్వేల ప్రకారం.. ఈ పథకం కింద ఒక ప్రయాణీకుడు వెళ్లేందుకు, తిరుగు ప్రయాణానికి రెండు టిక్కెట్లను కలిపి బుక్ చేసుకుంటే తిరుగు ప్రయాణానికి సంబంధించిన ప్రాథమిక ఛార్జీపై 20% తగ్గింపు ఉంటుంది. ఒకే పేరు, వివరాలతో రిటర్న్, యు రిటర్న్ టిక్కెట్లను బుక్ చేసుకునే ప్రయాణికులకు మాత్రమే ఈ డిస్కౌంట్ అందుబాటులో ఉంటుంది. రెండు టిక్కెట్లు ఒకే తరగతి, ఒకే స్టేషన్ జత పెయిర్) అయి ఉండాలి. వెళ్లేందుకు టికెట్ 2025 అక్టోబర్ 13 నుండి 26 అక్టోబర్ మధ్య ప్రయాణానికి ఉండాలి. రిటర్న్ టికెట్ నవంబర్ 17 నుండి 2025 డిసెంబర్ 1 మధ్య ప్రయాణానికి ఉండాలి. ఉదాహరణకు టికెట్ రూ.1000 అయితే రూ.800 మాత్రమే చెల్లించాలి.



**ఏ విషయాలను గుర్తుంచుకోవాలి?**


ఈ కొత్త పథకం ప్రకారం, ముందుగా రిటర్న్ టికెట్ బుక్ చేసుకోవాలి. ఆపై కనెక్టింగ్ జర్నీ ఫీచర్ ఉపయోగించి రిటర్న్ టికెట్ బుక్ చేసుకోవాలి. రిటర్న్ టికెట్ బుక్ చేసుకునే టప్పుడు అడ్వాన్స్ రిజర్వేషన్ పీరియడ్ నియమం వర్తించదు. రెండు వైపులా ఉన్న టిక్కెట్లను మాత్రమే నిర్ధారించాలి అనేది షరతు. టికెట్‌లో ఎటువంటి మార్పులు చేయలేరు. వాపసు సౌకర్యం ఉండదు. రిటర్న్ టికెట్ బుక్ చేసుకునేటప్పుడు ఇతర డిస్కౌంట్, వోచర్, పాస్, లేదా రైలు ప్రయాణ కూపన్ వర్తించదు.ఈ పథకం అన్ని తరగతులు, ప్రత్యేక రైళ్లు సహా అన్ని రైళ్లకు వర్తిస్తుంది. ఫ్లెక్సీ ఫేర్ ఉన్న రైళ్లలో ఈ సౌకర్యం అందుబాటులో ఉండదు. రెండు టిక్కెట్లను ఒకే మాధ్యమం ద్వారా బుక్ చేసుకోవాలి ఆన్‌లైన్ (ఇంటర్నెట్) లేదా రిజర్వేషన్ కౌంటర్ నుండి. చార్ట్ తయారీ సమయంలో ఛార్జీలో ఏదైనా తేడా ఉంటే ప్రయాణికుల నుండి అదనపు డబ్బు వసూలు చేయరు.

**ఈ స్కీమ్ వెనుక కారణం ఏమిటి?**

పండుగ సీజన్‌లో వేర్వేరు తేదీల్లో ప్రయాణి కుల రద్దీని ఈ ఆఫర్ విభజిస్తుందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ అభిప్రాయపడ్డారు.

## ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీలో

# కొత్త మోసం..!



**జాగ్రత్త పడకుంటే తీవ్రంగా నష్టపోతారు..**

ఈ రోజుల్లో అందరూ ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేస్తున్నారు. మీరు కూడా అలాగే చేస్తుంటే, కొంచెం జాగ్రత్తగా ఉండండి. ఎందుకంటే మార్కెట్లో కొత్త స్కామ్ వెలుగు చూసింది.ఈ మోసం చాలా సైలెంట్‌గా జరుగుతోంది. ఈ స్కామ్ గురించి తెలుసుకుంటే.. అది కేవలం సిస్టమ్ లోపం అని మీరు అనుకుంటారు. కానీ వాస్తవానికి ఇది రెస్టారెంట్‌కు హాని కలిగించే, కస్టమర్‌లను తప్పుదారి పట్టించే ఉచ్చు. తాజాగా సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్ అవుతోంది. దీనిలో ఒక కంటెంట్ సృష్టికర్త తనతో జరిగిన సంఘటనను అందరితో పంచుకున్నాడు. అది కాస్త వైరల్ అయింది. ఆ వీడియోలో.. నేను నా కోసం పిజ్జా ఆర్డర్ చేశాను. 15-20 నిమిషాల తర్వాత డెలివరీ బాయ్‌కి ప్రమాదం జరిగిందని మాకు కాల్ వచ్చింది. కాబట్టి రెస్టారెంట్ నేరుగా ఆర్డర్ డెలివరీ చేస్తుందని అతను చెప్పాడు. దీని తర్వాత నేను స్వయంగా రెస్టారెంట్ వారిని సంప్రదించాను, అక్కడ మేం డైరెక్ట్ డెలివరీ చేయమని నాకు సమాధానం వచ్చింది. ఇది విన్న తర్వాత నాకు కొంచెం అనుమానం వచ్చింది. దీని తర్వాత అతను స్విగ్గీ కస్టమర్ కేర్‌తో మాట్లాడాడు. ఆ తర్వాత నాకు సమాధానం వచ్చింది. ఆర్డర్ పూర్తి కాలేదు, కాబట్టి మొత్తం డబ్బు తిరిగి ఇచ్చారు. కొద్ది సేపటి తర్వాత డెలవరీ బాయ్ పిజ్జా తీసుకొని వచ్చాడు. మీకు రీఫండ్ వచ్చి ఉంటుంది..

# 100 కి.మీ రేంజ్..

**- కేవలం రూ.60 వేలకే..**

**-మార్కెట్‌ను షేక్ చేసే ఈవీ**

భారతీయ ద్విచక్ర వాహన సంస్థ జెలో ఎలక్ట్రిక్ దేశంలోనే అత్యంత చౌకైన హై స్పీడ్ ఎలక్ట్రిక్ స్కూటర్ జెలో నైట్‌ం ను విడుదల చేసింది. ఈ స్కూటర్ ఎక్స్-షోరూమ్ ధర కేవలం రూ.59,990. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఈ ధరలోపు కూడా కంపెనీ ఎలక్ట్రిక్ స్కూటర్ అన్ని లక్షణాలను అందిస్తోంది. ఈ స్కూటర్ 100 కి.మీ పరిధిని, క్రూయిజ్ కంట్రోల్ వంటి అధునాతన లక్షణాలను కలిగి ఉంది.దీనికి ఫాలో మీ హోమ్ హెడ్‌ల్యాంప్, ఛార్జింగ్ పోర్ట్, క్రూయిజ్ కంట్రోల్, పోర్టబుల్ బ్యాటరీ ఉన్నాయి. భద్రత కోసం దీనికి ముందు, వెనుక రెండింటిలోనూ డ్రమ్ బ్రేక్‌లు, హిల్ హోల్డ్ కంట్రోల్ ఉన్నాయి. ఈ స్కూటర్‌లో 1.8 పోర్టబుల్ (లిథియం ఫెర్రస్ ఫాస్ఫేట్) బ్యాటరీ ఉంది. ఇది 100 కి.మీ పరిధిని, థర్మల్ భద్రతను, ఇంట్లో సులభంగా ఛార్జింగ్‌ను అందిస్తుంది.ఈ స్కూటర్ 1.5 మోటారుతో పనిచేస్తుంది. ఇది ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ గరిష్టంగా 55 వేగాన్ని చేరుకోవడానికి వీలు కల్పిస్తుంది. అన్ని Jello డీలర్‌షిప్‌లలో బుకింగ్‌లు ప్రారంభమయ్యాయి.

### కార్పొరేటర్ రావుల శేషగిరికి రాఖీ కట్టిన
# తోబుట్టువు, మహిళా నాయకులు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు9 (నినాదం) :** కుత్బులా ్లపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ బిజెపి నేత రావుల శేషగిరి కి అతనితో బిట్టు మహిళా నాయకురాలు ఆయన నివాసానికి వచ్చి సోదర భావాన్ని ప్రకటిస్తూ రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రావుల శేషగిరి మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన సోదర భావాన్ని తెలిపే రక్షాబంధన్ పండుగను ప్రతి వ్యక్తి జరుపుకోవాలని సూచించారు. ఈ పండుగ ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఆపద లో ఉన్న మహిళను జీవితాంతం రక్షణగా ఉండి ప్రతిక్షణం కాపాడుతానని సూచనగా ఈ రాఖీలు మగవారు సోదరుడిగా భావించి కట్టించుకుంటారని పేర్కొన్నారు. రాఖీ కట్టిన ప్రతి మహిళను సోదరిగా భావిస్తూ విపత్కర తాపత్కాల పరిస్థితుల్లో వారికి అండగా ఉండి రక్షణ కల్పించాలని ఈ పండుగ ప్రత్యేకతను కార్పొరేటర్ తెలిపారు.

### కార్పొరేషన్ పరిధిలో ఘనంగా యువజన
# కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


**యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్ల వినయ్ కుమార్**



**జవహర్ నగర్ ఆగస్టు 9 (నినాదం) :** జాతీయ యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం ముందు వైయస్ఆర్ విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ యువత రాజకీయాలలోకి వచ్చి ప్రజాసేవకు అంకితం కావాలని, మన ప్రభుత్వం చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేసే దిశగా ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సంక్షేమ ప్రభుత్వమని పేదల ప్రభుత్వమని పేద ప్రజల అభివృద్ధి కొరకు పాటుపడే ప్రభుత్వమని తెలిపారు. 6 గ్యారంటీ పథకాలు ప్రభుత్వ ప్రగతికి సూచికలని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నాడని తెలిపారు. ముఖ్యఅతిథులుగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు కోటేష్ గౌడ్, వీర్లబుజ్జి, సేవాదళ్ అధ్యక్షులు శంకర్, యువజన కాంగ్రెస్ నాయకులు అజయ్, సాయిక్రిష్ణ మిట్టు, సోమేష్ చారి, అజిత్,అనిల్, బి. సాయి, భరత్, శ్రీకాంత్, బిట్టు, సాయి, మధు, సూరజ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల రక్షణ బీఆర్‌టీయూతోనే సాధ్యం

**కనీస వేతనాల బోర్డు మాజీ చైర్మన్ పి. నారాయణ**



**జవహర్‌నగర్, ఆగస్టు9 (నినాదం) :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలంలోని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న డంపింగ్ యార్డ్ బిఆర్‌టియు అనుబంధ యూనియన్ జనరల్ బాడీ సమావేశం యూనియన్ ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి అధ్యక్షత శనివారం జరిగింది. ఈ ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా పి.నారాయణ హాజరయ్యారు. అతిథులుగా పాలుగొన్న బి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు వేముల మారయ్య, హమాలీ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు శంబు ప్రభాకర్ నాయకులు శివన్న,ఓర్సు రాములు,నాగాయపల్లి శ్రీనివాస్ యూనియన్ నాయకులు ప్రభాకర్,మల్లికార్జున్,సురేష్,వెంకటయ్య,మల్లేష్,రాజు,హరినాథ్,ప్రవీణ్ రెడ్డి,ధశరతరాజు,కృష్ణ,రాంరెడ్డి, ఇమ్రాన్, రాజుకుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అనేక మంది కార్యకర్తలు సిఐటియునుండి బి ఆర్ టి యు యూనియన్ లో చేరడం జరిగింది.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు బి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు నారాయణ మాట్లాదూతు డంపింగ్ యార్డ్ లో పని చేసే కార్మికుల సమస్యల పరిస్కారానికి బి ఆర్ టి యు కృషి చేస్తోందని . ప్రస్తుతం గుర్తుంపులో ఉన్న సిఐటియు యూనియన్ నాయకులు మేనేజ్‌మెంట్ కి వత్తాసు పాడుతూ కార్మిక హక్కులు కాలరాస్తున్నారు అన్నారు. అగ్రిమెంట్ విషయంలో పూర్తిగా విఫలం విఫలమయ్యారన్నారు.కార్మికుల ఆరోగ్య భద్రత గాలికి ఒదిలేశారన్నారు. యాజమాన్యం యూనియన్ మిలాకత్ అయ్యి కా కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారు ఇక వారి ఆటలు ఎక్కువ కాలం సాగవ్వన్నారు.కార్మికులందరు చైతన్యం అయ్యారన్నారు.కార్మికుల హక్కుల రక్షణ కి బి ఆర్ టి యు నిరంతరం రాజీ లేని పోరాటం చేస్తుంధని తెలిపారు. బి ఆర్ టి యు పై విశ్వాసం తో యూనియన్ లో చేరిన వారి ఆశలు వమ్ము కానీయమని తెలిపారు.ఈ సందర్బంగా యూనియన్ సలహాదారులు గా శంబు ప్రభాకర్, ఓర్సు రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా నాగాయపల్లి శ్రీనివాసులు ఎన్నుకోవడం జరిగింది.యూనియన్ కార్యవర్గం నర్సిహ్మారెడ్డి, మల్లికార్జున్,ప్రభాకర్,ప్రవీణ్ రెడ్డి, మల్లేష్, కృష్ణ, వెంకటయ్య, రాంరెడ్డి, దశరథరాజు, రాజు సురేష్, హరినాథ్, ఇమ్రాన్ రాజుకుమార్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

### మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా
# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**కీసర, ఆగస్టు09, (నినాదం) :** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ నాగారం మున్సిపాలిటీకి చెందిన ముగ్గురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ఇవ్వడం జరిగింది. చెక్కులు అందుకున్న వారిలో కావడి కుమార్, నరసింహులు, విజయలక్ష్మిలకు చెక్కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రాంపల్లిలో రక్షాబంధన్ వేడుకలు



**కీసర, ఆగస్టు09, (నినాదం) :** రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు. అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకుగాని, తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ. సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు. ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త య్ఞపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపల్ సమీపంలో ఉన్న రామలింగేశ్వర నగర్ అన్నా చెల్లెల రక్షాబంధన్ పండుగ అత్యంత వైభవంగా జరుపుకున్నారు.

# గూడెం వారింట రాఖీ పండుగ వేడుకలు

**ఎమ్మెల్యే జీఎంఆర్‌కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన సోదరిమణులు**



**జిన్నారం ఆగస్టు 9 (నినాదం) :** సోదరి సోదరుల మధ్య అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సంబరాలు గూడెం వారి ఇంట వెల్లి విరి శాయి. రాఖీ పండుగ పురస్కరించుకొని శనివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నివాసానికి చేరుకున్న వారి సోదరీమణులు నర్సమ్మ, సువర్ణలు ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు మరో సోదరుడు గూడెం మధు సూదన్ రెడ్డిలకు రాఖీలు కట్టి తమ అనుబంధాన్ని చాటుకున్నారు. వీరి తోపాటు గూడెం మహిపాల్ రెడ్డి కుమార్తె కొలన్ రాజేశ్వరి రెడ్డి తమ సోదరుడు గూడెం విక్రం రెడ్డికి రాఖీ కట్టారు. కీర్తిశేషులు గూడెం విష్ణు వర్ధన్ రెడ్డి కుమార్తె రుధిర, గూడెం విక్రం రెడ్డి కుమార్తె మహిరలు వారి సోదరులు అక్షయ్ రెడ్డి, నిహాన్ రెడ్డి లకు రాఖీలు కట్టారు. కుటుం బమ ంతా రాఖీ పండుగ సంబరాలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... అక్కా చెల్లెలు, అక్క తమ్ముళ్ల మధ్య ప్రేమాను రాగాల సూచికగా నిర్వహించుకుని గొప్ప పండుగ రాఖీ అని అన్నారు. నియోజకవర్గప్రజలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

### విద్యుత్ సమస్య తొలగించేందుకు
# ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



**కొడంగల్, ఆగష్టు 09 (నినాదం) :** కొడంగల్ మండలం లోని పెద్దనందిగామ గ్రామంలో ఉన్న 63 కెవి ట్రాన్స్ఫర్మర్ కి అధిక లోడ్ భారంతో వెంటవెంటనే కాలిపోతుందనీ రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు శనివారం నూతనంగా 25 కెవి ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటు చేసినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫర్మర్ కు గ్రామ పంచాయతీ తాగునీటి బోరుమోటారు కనెక్షన్ ఇవ్వడంతో తాగునీటి సమస్య తీరుతుందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో విద్యుత్ ఏడిఈ అర్జున్ కుమార్, ఏఈ ప్రవీణ్ కుమార్, లైన్ మన్ శేఖర్, గ్రామస్తులు సంజీవరెడ్డి,సత్తిరెడ్డి, భీరప్ప, ఆరిఫ్, లింగం చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఔషధ అభివృద్ధిలో నాణ్యత, భద్రత, సమర్ధత ముఖ్యం

**గీతం ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న డాక్టర్ ఎం.వీ. నరేంద్ర కుమార్ తళ్లూరి**



**జిన్నారం ఆగస్టు 9 (నినాదం) :** ఔషధ అభివృద్ధిలో నాణ్యత, భద్రత, సమర్థత చాలా ముఖ్యమని, ఇవి అత్యంత కీలకమైన అంశాలని డైసెల్ చీరల్ టెక్నాలజీస్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ ఎం.వీ. నరేంద్ర కుమార్ తళ్లూరి పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో చిరల్ ఇంప్యూరిటీస్ సెపరేషన్స్, ఇంప్యూరిటీ ప్రొఫైలింగ్: ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో ఖచ్చితత్వం కోసం అభివృద్ధి చెందుతున్న సాధనాలు అనే అంశంపై శనివారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఔషధ అభివృద్ధిలో నాణ్యత మార్గదర్శకాలు, ఫార్మకోపోయియల్ ప్రమాణాలు, నియంత్రణ అంశాలు, మలినాల మూలం, లక్షణం, క్రోమాటోగ్రాఫిక్ వర్గాలు, విశ్లేషణాత్మకత-ముందస్తు జాగ్రత్తలు, చిరల్ స్టేషనరీ దశల రకాలు, చిరల్ గుర్తింపు విధానాలు, కొత్త తరం స్థిరీకరించిన చిరల్ సెలెక్టర్లతో సహా విస్తృత శ్రేణి అంశాలను డాక్టర్ నరేంద్ర కుమార్ చర్చించారు. చిరల్ క్రోమాటోగ్రఫీలో ఎలుషన్ మోడ్లు, చిరల్ స్టేషనరీ దశల్లో పురోగతి, పద్ధతి అభివృద్ధి వ్యూహాలు, సూపర్ క్రిటికల్ ఫ్లూయిడ్ క్రోమాటోగ్రఫీ, డిజైన్ ద్వారా నాణ్యత లక్ష్యాలను కూడా ఆయన వివరించారు. విద్యార్థులతో ముఖాముఖితో అనంతరం ఈ ఉపన్యాస కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా డాక్టర్ తళ్లూరి విద్యార్థులు, అధ్యాపకులు లేవనెత్తిన పలు ప్రశ్నలకు జవాబులిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథిని స్వాగతించి, సత్కరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గటడి శ్రీకాంత్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయడంతో పాటు వందన సమర్పణ కూడా చేశారు.

### కార్పొరేటర్‌కు రాఖీ కట్టిన
# మహిళా కార్మికులు



**నాచారం, ఆగస్టు 9 (నినాదం న్యూస్) :** రాఖీ పండుగ సందర్భంగా మీర్పెట్ - హెచ్ బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్‌కి పారిశుద్ధ్య కార్మికులు బీఆర్ఎస్ మహిళా నాయకులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉల్లెం బాలరాజు, సాయి కుమార్, నిసార్ అహ్మద్ గోరి, భాగ్యమ్మ, భారతీ, రత్నమాల, లక్ష్మి, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా నాయకుడికి రాఖీ పండుగ
# శుభాకాంక్షలు తెలిపిన మహిళలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 9 (నినాదం) :** సోదర, సోదరీమణుల పవిత్ర బంధానికి ప్రతీక రాఖీ పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బులా ్లపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు మహిళా ప్రజాప్రతినిధులు, నాయకురాలు, మహిళా విభాగం సభ్యులు, కార్యకర్తలు బిఆర్ ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుతూ మంగళ హారతితో, గజమాలలతో సత్కరిస్తూ, కేకులు కట్ చేయించి తమ సోదర భావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకా నంద్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతీ సాంప్ర దాయాలలో ప్రతీ పండుగకు ఒక ప్రత్యేకత ఉంటుందన్నారు. సోదర భావాన్ని తెలిపే రాఖీ పండుగ ప్రత్యేకమని, నా గెలుపులో ప్రత్యక్షంగా, పరోక్షంగా నా వెంట ఉండి నన్ను ప్రోత్సహించే మహిళామనులందరికీ ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలిపారు.

# ముంపు ఏరియాలో కార్పొరేటర్ పర్యటన



**అల్వాల్, ఆగస్టు 9 (నినాదం న్యూస్) :** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ దొడ్లబస్తీలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ స్థానికుల పిలుపుమేరకు ముంపు ఏరియాలలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు రోడ్లు, డ్రైనేజీ, సమస్య పరిష్కరించాలని కోరడం జరిగింది వర్షం వచ్చినప్పుడు తీవ్ర ఇబ్బందులు అవు తున్నాయని తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కు బస్తీవాసులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ రజనీకాంత్, డివిజన్ ప్రెసిడెంట్ సత్యమూర్తి, బాబు, బ్రహ్మయ్య, మోసిన్, అశోక్, రత్న భూషణరావు, కాలనీ అధ్యక్షుడు నరసింహారెడ్డి చారి జాలయ్య రామకృష్ణ, రాము, శ్రీనివాస్,

# యువజన కాంగ్రెస్ జెండావిష్కరించిన మాజీ ఎమ్మెల్యే




**కుత్బుల్లాపూర్, ఆగస్టు 9 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ చౌరస్తా లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి జాతీయ యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ దేశానికి ఎంతోమంది గొప్పనాయకులను అందించిందని కొనియాడారు. జాతీయ యువజన కాంగ్రెస్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులకు, మహిళ నాయకురాల్లకు,కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎన్ ఎస్ యు ఐ మాజీ అధ్యక్షులు కూన రఘు గౌడ్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ సురేష్, మల్కాజ్గిరి జిల్లా జనరల్ సెక్రటరీ నిఖిల్ సాయి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, జిల్లా యువజన నాయకులు, నియోజకవర్గం యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# సమాజ అభివృద్ధిలో ఆదివాసులను భాగస్వామ్యం చేయాలి

**పర్యావరణ పరిరక్షణ ఆదివాసుల మనుగడ కోసం కేంద్రం కృషి చేయాలి**

**బహుజన సత్తా రాష్ట్ర అధ్యక్షులు సింగారయ్య గౌడ్**



**జవహర్‌నగర్, ఆగస్టు9 (నినాదం):** సమాజ అభివృద్ధిలో ఆదివాసులను భాగస్వామ్యం చేయాలని పర్యావరణ పరిరక్షణ కొరకు ఆదివాసీల మనుగడ కోసం కేంద్రం ఆదివాసుల అభివృద్ధి కోసం వివిధ పథకాలను చేపట్టాలని బహుజన సత్త రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బండ కింది సింగారయ్య గౌడ్ స్పష్టం చేశారు. శనివారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ లో బాబు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ విగ్రహాల దగ్గర ఆదివాసీల సమస్యలపై కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి బహుజన సత్తా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బండకింది సింగరాయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసుల దినం వర్ధిల్లాలని ఆదివాసులకు స్వయం నిర్ణయాధికారం సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు ప్రపంచ దేశాలతో పాటు మన దేశం కూడా పాటుపడాలని 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో పోరాడి సాధించుకున్న అటవీ హక్కుల చట్టాల పరిరక్షణకు పాటుపడాలని ఆదివాసులను అడవి నుండి గెంటివేతకు అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడుతున్న మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరపాలని ఆపరేషన్ కగార్ ను వెంటనే ఎత్తివేయాలని అటవీ సంపదలను పరిరక్షించాలని అభివృద్ధి పేరిట జరుగుతున్న పర్యావరణ విద్వాంసాన్ని పశుపక్షాదులను మానవ హారాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు చేత బూనారు. ప్రపంచ జనాభాలో ఐదున్నర శాతంగా ఉన్న ఆదివాసుల ఉనికి హక్కులకు జరుగుతున్న నష్టాన్ని 1982 లో ఐక్యరాజ్యసమితి గుర్తించి 1992 డిసెంబర్ 22న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని ఆగస్టు 9న జరపాలని పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలన్నీ ఆదివాసుల మనుగడకు సంరక్షణకు మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా మెరుగైన చట్టాలు చేయాలని ఐక్యరాజ్యసమితి సూచించిందని తెలిపారు. భారతదేశంలో వివిధ తెగలకు చెందిన 11 కోట్ల మంది ఆదివాసీల హక్కుల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వాలు చేపట్టే చట్టాలు అభివృద్ధి మెజార్టీ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చేస్తున్నవే కానీ తరతరాలుగా అడవి నీ జీవనాధారంగా చేసుకొని ఆదివాసులను నిర్లక్ష్యానికి గురి చేయడం తగదని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చల ప్రక్రియకు దిగి వచ్చేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకులు కోటేష్ గౌడ్, సిపిఐ శంకర్, దర్శనం యాదగిరి, రైతు సంఘం నరసింహ, సిపిఎం శివన్నారాయణ, నాగేష్, యాక స్వామి, ఇష్టషేక్షావలి, పిడిఎమ్ చంద్రమౌళి, క్రాంతి కళా బృందం వెంకటాచారి , మల్లేష్, ముస్లిం కమిటీ మహమ్మద్ పాషా మియా, జావేద్, ఏఐటియుసి ఎల్లయ్య, మహమ్మద్ రషీ ద్రావిడ, నరసన్న, లక్ష్మీనారాయణ, నరసింహ, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### శ్రీశైలం హైవే-తుమ్మలూరు రోడ్డు దుస్థితి
### ప్రయాణికుల ఆగ్రహం



**మహేశ్వరం, ఆగస్టు 9 ( నినాదం న్యూస్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం శ్రీశైలం హైవే నుండి తుమ్మలూరు వైపు వెళ్లే రహదారి ప్రస్తుతం తీవ్రమైన దురస్థితిలో ఉంది. రోడ్డు మొత్తం గుంతలతో, పగుళ్లతో నిండిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుండి పరిస్థితి మరింత దారుణంగా మారింది. వాహనాలు నెమ్మదిగా నడిపక తప్పదని ప్రయాణికులు చెబుతున్నారు. గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి. ప్రత్యేకంగా రాత్రి వేళల్లో, వెలుతురు తక్కువగా ఉండటంతో గుంతలు కనిపించక వాహనాలు నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు పలు మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకు ఎటువంటి రిపేర్లు చేపట్టలేదని ఆరోపిస్తున్నారు. తక్షణమే రహదారి మరమ్మతులు చేసి, శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు. "ఇలా కొనసాగితే చిన్న చిన్న ప్రమాదాలు పెద్ద ప్రాణనష్టానికి దారితీసే అవకాశం ఉంది" అని ఒక స్థానికుడు హెచ్చరించారు.

### వ్యవసాయ శాస్త్రంలో డాక్టరేట్
# సాధించిన చేవెళ్ళ యువతి




**చేవెళ్ల ఆగస్టు 09( నినాదం):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని అల్లవాడ అనుబంధ గ్రామమైన జాలగూడ కు చెందిన యువతి వ్యవసాయ శాస్త్రంలో అమెరికాలోని ఫ్లోరిడా యూనివర్సిటీ నుంచి పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకుంది. అతెల్లి రవీందర్ రెడ్డి, అనిత దంపతుల కుమార్తె అక్షర పదో తరగతి వరకు చేవెళ్లలోని సత్యసాయి గ్రామర్ హైస్కూల్లో చదువుకుంది. హైదరాబాదులో ఇంటర్ పూర్తి చేసి రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న పాలెం వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చర్ చేసింది. ఉన్నత విద్యను అభ్యసిం చాలన్న ఉద్దేశంతో మాస్టర్ చేసేందుకు అమెరికాలోని లూథియానా యూనివర్సిటీలో చేరింది. అక్కడ అగ్రికల్చర్ ఎమ్మెస్ పూర్తి చేసుకుని ఫ్లోరిడా యూనివర్సిటీలో పిహెచ్డీలో చేరిన యువతి దాదాపు నాలుగేళ్లు కష్టపడి డాక్టరేట్ సాధించింది. ఫ్లోరిడా యూనివర్సిటీ నుంచి వ్యవసాయ శాస్త్రంలో డాక్టరేట్ సాధించడం పట్ల ఆమె కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## బీసీల బహిరంగ సభను విజయవంతం చేయాలి

**శాసనమండలి బీఆర్ఎస్ పక్ష నేత మధుసూదనా చారి, మాజీ మంత్రి గంగుల కమలాకర్**



**కరీంనగర్, ఆగస్టు9 (నినాదం) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కనిపించాలన్న డిమాండ్తో బీఆర ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 14న స్థానిక సర్కస్ గ్రౌండ్లో నిర్వహించే బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో బీసీలు రావాలని బిఆర్ఎస్ నేతలు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శాసనమండలి బిఆర్ఎస్ పక్ష నేత మధుసూదనా చారి, మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యేలు ఒడితెల సతీష్ కుమార్, రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ఐదు నియోజక వర్గాల నుండి ఎంత మంది బీసీలను తరలించాలని చర్చించారు. బీసీలు ఈ సభకు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు అన్ని నియోజకవర్గాల నుండి బీసీలను తరలించాలని నిర్ణయించారు. బీసీల రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రజలు ప్రజల్లో ఎండకడతామని తెలిపారు కాంగ్రెస్ పార్టీ కి చిత్తశుద్ధి లేదని బీసీలను మోసం చేస్తుందని విమర్శించారు. ఈ నెల 11న మరోసారి నియోజకవర్గాలకు చెందిన నాయకులతో సమావేశం అవుతున్నట్లు తెలిపారు. బీసీలు పెద్ద సంఖ్యలో సభకు తరలిరావాలని కోరారు.

## వేద ఇతిహాస పురాణాలు మన పునాదులు

**వేద పాఠశాల ఆచార్యులు వర ప్రసాద్**



**కరీంనగర్, ఆగస్టు 9(నినాదం) :** భారత సనాతన నాగరికతకు, హిందూ సమాజ జీవన విధానా లకు పునాదులుగా మన సంస్కృత భాషలో బోధించిన వేద, ఇతిహాస, పురాణాలు పునాదులని శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి ట్రస్ట్కు సంబంధించిన వేద పాఠశాల ఆచార్యులు వర ప్రసాద్? గురుజీ పేర్కొన్నారు. ఈ రోజు కరినగరం మానేరు డ్యామ్ సమీప వేద పాఠశాల ఆవరణలో లీడ్ ఇండియా నేషనల్ క్లబ్, శాతవాహన లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో నిర్వహించిన ప్రపంచ సంస్కృత దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, విద్యా వ్యవస్థ సంపన్నులు కావడానికి మన చదువులు ఉపయుక్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న లీడ్ ఇండియా అధ్యక్షులు లయన్: కెప్టెన్: డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయుడి మాటలు తన విద్యార్థులు మాత్రమే వింటారని, వేద అధ్యయనం చేసిన రుషితుల్యులైన గురువుల సలహాలను, బోధనలను పౌర సమాజం మొత్తం వింటుందని అన్నారు. మన వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు అన్ని సంస్కృత భాషలో ఉన్నాయని, అన్ని భాషలకు తల్లి వలె సంస్కృతం భాష నిలుస్తున్నదని అన్నారు. దేవతల భాష అయిన సంస్కృతం తగిన వారు సదా పౌర సమాజంలో పూజలు అందుకుంటున్నారని తెలిపారు. సంస్కృత భాష అధ్యయనంతో ఉచ్చరణ, మాటలో స్పష్టత, చిన్న పదాల్లో పెద్ద భావాలను వ్యక్తం చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్కృత పండితులు ఆచార్య శ్రీ వర ప్రసాద్? గురువులను ఘనంగా సన్మానించి, వేద పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ డి. తిరుపతి రెడ్డి, లయన్ ఎం సత్య నారాయణ రావు, ఎం మహెందర్లతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెళ్ల దృఢమైన బంధానికి చిహ్నం రక్షాబంధన్

**బీజేపీ నాయకులు, మాజీ మేయర్ వై.సునీల్ రావు**



**కరీంనగర్, ఆగస్టు 9(నినాదం) :** అన్నా చెల్లెలు, అక్కా తమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ పండుగ అని బిజెపి నాయకులు- మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం 33వ డివిజన్ భగత్ నగర్ లో మాజీ మేయర్ వై.సునీల్ రావుకు ఆయన సోదరీ సుధీర తో పాటు, క్యాంపు కార్యాలయంలో బ్రహ్మకుమారీలు, బీజేపీ సౌత్ జోన్ అధ్యక్షురాలు గాయత్రీ దేవి, పలువురు మహిళలు, యువతులు రాఖీని కట్టి స్వీట్ తినిపించి అన్నాచెల్లెల, అక్క తమ్ముళ్ల ప్రేమానురాగాన్ని పంచుకున్నారు. నగర ప్రజలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.


## భక్త మార్కండేయ ఆలయంలో జంధ్యాల పౌర్ణమి



**మల్యాల, ఆగస్టు9 (నినాదం):** మల్యాల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర భక్త మార్కం డేయ ఆంజనేయస్వామి ఆలయంలో శని వారం జంధ్యాల పౌర్ణ మి ఘనంగా నిర్వ హించారు. జంధ్యాల పౌర్ణమి పురస్కరిం చుకొని పద్మశాలి కుల బంధువులు గాయ త్రి మంత్రాన్ని 108 పర్యాయములు పఠించి జంధ్యా ధారణ చేశారు. అంతకు ముందు ఆల య అర్చకులు వడ్లకొండ శ్రీకాంత్ శ్రీ వెంకటేశ్వర పద్మావతి అలి వేలుమంగ మార్కండే ఆంజనేయస్వామి మూలవిరట్టు లకు అభిషేకం చేశారు. అనంతరం ఆలయంలో మగ్గం నేసి బట్టను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు బోడ గోవర్ధన్, మాజీ ఎంపీపీ భోగ రాజలింగం, సంఘం నాయకులు వేముల సంతోష్ ,తాటి పాముల రాజేందర్, దూస నాగభూషణం, కటకం శ్రీనివాస్, గుండేటి మోహన్ దూస దేవరా జం, భోగ రాధా కిషన్, బేతి రామాంజనేయులు, గాలి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## వీర తిలకం దిద్దిన అక్క చెల్లెల్లు

**అక్క చెల్లెళ్ల కు రాఖీ శుభాకాంక్షలు తెలిపిన ఎల్వీ అర్జున్**



**జమ్మికుంట, ఆగస్టు 9 (నినాదం) :** రాఖీ పౌర్ణమి సందర్భంగా హుజురాబాద్ పట్టణానికి చెందిన తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్వి అర్జున్ ని ఆయన నివాసంలో సోదరి అశ్విని, తదితర సోదరీమణులు రాఖీలు కట్టారు. ముందుగా హారతి ఇచ్చి తిలకం దిద్ది రాఖీ కట్టిన అనంతరం నోరు తీపి చేసి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎల్ వి అర్జున్ మాట్లాడుతూ, రక్షాబంధన్ పండుగ కులమతాలకు అతీతంగా సోదర సోదరీమణుల అనుబంధానికి ప్రతీక. ఈ పండుగ మనసుల్లో ప్రేమ, విశ్వాసం, ఐక్యతను పెంపొందిస్తుంది. ప్రతి సోదరుడు సోదరీమణుల రక్షణ బాధ్యతను హృదయపూర్వకంగా స్వీకరించి, సమాజంలో సౌభ్రాతృత్వాన్ని కాపాడాలి అని పేర్కొన్నారు. ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## హెల్మెట్ ఒక రక్షణ కవచం లాంటిది

**ట్రాఫిక్ ఎస్ఐ ఎన్.రాములు**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ఒక రక్షణ కవ చం లాంటిదని, హెల్మెట్ ధరించి వాహ నం నడపాలని ట్రాఫిక్ ఎస్ఐ ఎన్.రాములు సూచిం చారు. శుక్రవారం మాదాపూర్ ట్రాఫిక్ లిమిట్స్ లో స్విగ్గిలో పనిచేసే ఒక స్విగ్గి బాయ్ కి ట్రాఫిక్ ఎస్ఐ ఎన్.రాములు ఒక హెల్మెట్ ను కొని బహుకరించి తన మానవత్వాన్ని చాటుకు న్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, తోటి మిత్రులకు కూడా హెల్మెట్ ధరించాలని ప్రోత్సహించాలని తెలిపారు.

## ఇల్లంతకుంటలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 9 (నినాదం) :** ఇల్లంద కుంట మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది శివ కుమార్ ఆధ్వర్యం లో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్య క్షుడు పెద్ది శివకుమార్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ 1960వ సంవత్సరంలో రాజకీయాలలో యువతకు ప్రాముఖ్యం ఇవ్వాలని ఉద్దేశంతో యువజన కాంగ్రెస్ విభాగాన్ని స్థాపించడం జరిగిందని తెలిపారు. అప్పటినుండి దేశంలో ఎంతో మంది యువకులు నాయకులుగా ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరుకున్నారు అని అన్నారు. మన తెలంగాణ రాష్ట్రం నుండి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అనిల్ కుమార్ యాదవ్ శివసేన రెడ్డి లు రాజకీయంగా ఉన్నత పదవులకు చేరుకున్నారని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ విభాగానికి 20 శాతం సీట్లను కేటాయించడం హర్షనీయం అని అలాగే ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్క రించుకొని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశానుసారం భారత్ కి భేటీయో కే భాయ్, నారి సురక్ష కా రక్షక్ రాహుల్ భయ్యా అనే తీమ్ తో మా తెలం గాణ రాష్ట్ర ఆడపడుచులచే ఎవరైతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలైనటువంటి ఉచిత బస్సు గృహ జ్యోతి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఉన్నారో వారితో వారు స్వయంగా చేతులతో తయారుచేసిన రాఖీల ను ఒక కృతజ్ఞత లేక తో రాహుల్ గాంధీకి పంపడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కుమార్ గారితో పాటు యువజన కాంగ్రెస్. నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మారపల్లి ప్రశాంత్, జిల్లా కార్యదర్శి గంగారం మహేష్, నియోజకవర్గ కార్యదర్శి గొడుగు మానస, మండల ఉపాధ్యక్షులు వలసాని సుమన్, బొమ్మ శ్రీనివాస్, జిల్లెల్ల సందీప్ రెడ్డి, వీరారెడ్డి, అర్ పాషా, కొండల్ రెడ్డి, భోగం సాయి, గుట్ట శేఖర్, మరపల్లి వంశీ,బోయిన విష్ణు, బూర్గుల రాజు, గొర్రె రాజు, తోటరాజు, మడిపల్లి కుమార్, మధు, హరీష్ , బాబార్ నాగరాజు ,అభిలాష్, తదితరులు పాల్గొన్నారు

## మానేరుపై చెక్ డ్యాం నిర్మించండి

**నీరు నిల్వ లేక పంట పొలాలు ఎండిపోతున్నాయి**

**పెద్దపెల్లి ఎమ్మెల్యే ను కలిసిన విలాసాగర్ గ్రామస్తులు**

**సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే విజయ రమణారావు**



**జమ్మికుంట, ఆగస్టు 9 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని విలా సాగర్ గ్రామ సమీపానగల మానేరుపై చెక్ డాం నిర్మించి పంటలకు నీళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమ ణారావు ను కలిసి తమ గోడును తెలిపిన విలాసాగర్ గ్రామానికి చెందిన పలువురు రైతులు. పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం రూపు నారాయణపేట జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామాల మధ్య ఉన్న మానేరుపై గతంలో చెక్ డాం ఉండేది. గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా చెక్ డాం తెగిపోవడంతో ప్రస్తుతం మానేరు లో నీరు నిలువలేక రెండు గ్రామాల రైతులు పంట పొలాలు ఎండిపో వడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెక్ డాం నిర్మాణం చేపడితే వేల ఎకరాలకు నీరు ఉంటుందని ఒక రైతుబిడ్డగా ఆ కష్టం తెలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ను కలిసి తమ బాధను తెలిపినట్లు విలాసాగర్ గ్రామస్తులు రైతులు తెలిపారు. గతంలో కూడా ఎమ్మెల్యే దృష్టికి ఈ విషయాన్ని తీసుకు వెళ్లడం జరిగిందని మరొక సారి గుర్తు చేసి సమస్యను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా చెక్ డ్యామ్ నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విలాసాగర్ గ్రామానికి చెందిన రైతులు గరిగంటి శ్రీధర్ రాచపల్లి శ్రీనివాస్ రాయిశెట్టి తిరుపతి భాస్కర్ గౌడ్ కుమ్మరి రాములు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్కు విగ్రహానికి రాఖీ కట్టిన కాంగ్రెస్ మహిళా నేత



**జమ్మికుంట, ఆగస్టు 9 (నినాదం) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా నికి రాఖీ కట్టి తన సోదర భావాన్ని చాటుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధా న కార్యదర్శి సంధ్య నవీన్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కుల మతాలకు అతీతంగా తోబుట్టువుల సంక్షేమం కోసం ప్రతి ఆడబిడ్డ రాఖీ పండుగ సందర్భంగా తమ ఆత్మీయ సోదరులకు రాఖీ కట్టి వారిని ఆశీర్వదించడం జరుగుతుందని అందులో భాగంగానే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా నికి రాఖీ కట్టి ఆయన ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని తెలిపారు. కనిపించని దైవాలను మొక్కుతున్న మనం భారత రాజ్యాంగాన్ని రచించి మనకు సర్వహక్కులు కల్పిం చిన దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆమె తెలిపారు.

## ఎమ్మెల్యే సంజయ్కు రాఖీ కట్టిన మాజీ చైర్మన్ జ్యోతి



**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 9( నినాదం) :** నీవు నాకు రక్ష.. నేను నీకు రక్ష మనందరం జగిత్యాల ప్రజలకు రక్ష అంటూ జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కు రాఖీ కట్టారు. శనివారం జగిత్యాల పట్టణంలోని 17,18 వార్డుల్లో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్య క్రమాల నేపథ్యంలోనే అక్కడికి వచ్చిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు రాఖీ కట్టిన మాజీ చైర్మన్ జ్యోతి రక్షా బంధన్ సాంప్రదాయాన్ని అందరి ముందట సంతోషంగా జరుపుకొన్నారు.

## ఉద్యోగులపై ఉదాసీన వైఖరి తగదు

**రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్**



**కరీంనగర్, ఆగస్టు 9(నినాదం) :** నెలకు రూ.700 కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని చెప్పి, కాంట్రిబ్యూషన్ ఆధారిత ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ ప్రవేశ పెడుతమన్న ప్రభుత్వం.దాని ఊసే ఎత్తడం లేదని ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ అన్నారు. జిల్లా కార్యాల యం లో మాట్లాడుతూ, ఉద్యోగులకు ప్రభుత్వం ఇస్తా నాన్న జీపీఎఫ్ బిల్లులు ఇవ్వకపోవడం.బాధాకరం అన్నారు.పదవీ విరమణ చేసిన ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించకపోవడం. ఇన్సూరెన్స్ బిల్లు లు, రిటైర్మెంట్ బిల్లులు పెండింగ్లో ఉండటం వల్ల,పిల్లల పెళ్లిళు చేయలేకపోవడం. అప్పులు తీర్చలేక మానసిక వేదన. గురివు తున్నా రని,ఉద్యోగులు దాచుకున్న డబ్బులను ఇతర సంక్షేమ పథకాల కోసం వాడటం. ఉద్యోగుల పట్ల తీవ్రమైన అన్యాయం.అన్నారు. పిఆర్సి గురించి ఎటువంటి ప్రస్తావన లేకపోవడం.మోసపురితం అన్నా రు. సిపిఎస్ రద్దు, ఓపిఎస్ పునరుద్ధరణుకాంగ్రెస్ ఎన్నికల మేనిఫె స్టోలో ఉన్నా, ఈ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం. తెలం గాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఉద్యోగుల బ్రతుకులు ఆగమైనాయి. గత ప్రభుత్వంలో ఉద్యోగులపై భౌతిక దాడులు జరిగాయి.పెట్రోల్ దాడులు, ప్రజలకు ప్రభుత్వ ఉద్యోగులకు మధ్య వైశాల్యాలు సృష్టించి ఉద్యోగులపై దాడులకు ప్రేరేపించడం.దారుణం అన్నారు.కొంతమంది రాజకియ నాయకులు,ఐఏఎస్, ఇతర అధికారులపై పరుష పదజా లంతో మాట్లాడుతూ, హీరోలుగా ఫీల్ అవ్వడం. ప్రభుత్వాధి కారులను తిడితే హీరోలు కాదు, జీరోలు అవుతారని,ఏ ప్రభుత్వం వచ్చినా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేది మా ప్రభుత్వ ఉద్యోగులే.అన్నారు. ప్రభుత్వ కార్యాల యాల చుట్టూ తాళ్లు వేసి పనిచేయాల్సిన పరిస్థితులు రావడం ఉద్యోగుల గౌరవాన్ని దెబ్బతీసే చర్యలు.మానుకోవాలని కోరారు. ఇది ఇలాగే కొనసాగితే ఆగస్టు 15 తర్వాత మా విశ్వరూపం చూసా రు.మా సహనాన్ని ప్రభుత్వం పరీక్షించవద్దు.ఆగస్టు 15 తర్వాత యుద్ధానికి ప్రభుత్వ ఉద్యోగులు సన్నద్ధంగా ఉండాలన్నారు.ఈ కార్యక్ర మం లో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, వంటల రవీందర్ రెడ్డి, రాజేశ్వరరావు, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి, సుగుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## సహచట్టం సాధన కమిటి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా దాట్ల శ్రీనివాస్



**జమ్మికుంట ఆగస్టు 9 (నినాదం) :** సమాచార హక్కు చట్టం హుజు రాబాద్ నియోజ కవర్గ ప్రధాన కార్యదర్శి గా వీణవంక మండ లం కొండ పాక గ్రామానికి చెందిన దాట్ల శ్రీనివాస్ నీ నియ మిస్తూ జాతీ య అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు ఉత్త ర్వులు జారీ చేశారు. ఈ కమిటీ ప్రజలు కులాలు ప్రవే శించేందు కు సమా చార హక్కు చట్టం ఆర్టిఐ ద్వారా ప్రభుత్వాన్ని ఇబ్బందాల ప్రకారం పౌరులకు లభించాల్సిన ప్రయోజ నాలను పొందడంలో సహాయపడేందుకు కృషి చేస్తుంది ముఖ్యంగా శివ శక్తి మరియు అసూ శక్తి రంగాలలో పనిచే స్తున్న ప్రజల గృహ కుటుంబ సమస్యలు పరిష్కరించేందుకు మరియు వారి సంక్షేమానికి నిబద్ధతగా పనిచేస్తుంది ఈ సందర్భంగా తన నియామకం పట్ల దాట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కమిటీ విధానాలను పటిష్టం చేయడంలో మరియు ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు అందించడంలో తన పూర్తి సేవను అంకితం గా ఉపయోగించుకుంటానని తెలిపారు అదేవిధంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ కి, రాష్ట్ర అధ్యక్షులు సురా స్రవంతికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అఖిల్ పాశ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అన్న.. చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

**బంధాలు అనుబంధాలను గుర్తు తెచ్చేది రక్షాబంధన్**





**జమ్మికుంట, ఆగస్టు 9 (నినాదం) :** సృష్టిలో జన్మ నిచ్చిన తల్లిదండ్రుల తర్వాత అంతటి స్థానాన్ని తోబుట్టు అయిన అన్నకు ఇవ్వడం జరుగు తుంది. పురాతన కాలం నుండి నేటి వరకు అన్నా చెల్లెలు అక్క తమ్ము డు లకు ప్రతీకగా బంధాలను అనుబంధాలను గుర్తుతెచ్చే పండగ రాఖీ. రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు తమ సోదరులకు రాఖీ కట్టేందుకు బయలుదేరి వెళ్లారు. సోదరీ చేతుల మీదుగా సోదరుడికి కట్టే రాఖి దీర్ఘాయుష్యుని కోరుకుంటూ సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులందరూ కలిసి మెలిసి ఉండాలని ఎంతో ప్రేమతో జరుపుకునే పండుగ. రాఖీ పండుగ వచ్చిందంటే మహిళలకు సందడే సందడి. మెట్టినింటి నుండి పుట్టింటికి తన అన్న తమ్ముడితో చిన్ననాటి గడిపిన మధురస్మృతులను గుర్తుకు తెచ్చు కుంటూ పేగు బంధం గుర్తుతెచ్చుకొని ఆప్యాయంగా పండుగ జరుపు కుంటారు. నాటి దేవతల కాలము నుండి నేటి సామాన్య మానవుల వరకు రాఖీ కట్టిన సోదరికి సోదరుడు ఇచ్చే మాట జీవితకాలమంతా కాపాడుతుందని ప్రగాఢ విశ్వాసం. పేద ధనిక బేధం లేకుండా ప్రతి ఇంట్లో సుఖ సంతోషాలతో యావత్ ప్రజలందరూ జరుపుకునే మధురానుభూతిని కలిగించే పండగ రాఖీ పండుగ.

## ఎల్లలు లేని ప్రేమకు, వెలకట్టలేని విలువలకు చిహ్నం రక్షా బంధన్

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** అనురాగం, అనుబం ధం, ఆత్మ విశ్వాసం. అన్నీ సమపాళ్లలో కలిసిన బంధమే రక్తసం బంధం, ఎల్లలు లేని ప్రేమకు, వెలకట్టలేని విలువలకు రక్షా బంధన్ ఓ చిహ్నమని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం మానవ సంబంధాల్లోని పవిత్రమైన సహోదరభావాన్ని అక్కాత మ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబందాన్ని బలోపేతంచేసే రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ మహిళ నాయకురాలు చంద్రిక ప్రసాద్ పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, మారబోయిన రాజు యాదవ్, అక్తర్, మల్లయ్య, అంజద్ లకు రాఖీ కట్టి, రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆత్మీయ అన్న చెల్లెలకు, అక్క తమ్ముళ్లకు, ప్రజలకు రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వతంత్ర వీరుల త్యాగాలను ఈ దేశ ప్రజలు మరువలేరు

**జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్విట్ ఇండియా దినోత్సవం**

**పార్టీ పతాకాన్ని ఎగురవేసిన డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**



**కరీంనగర్, ఆగస్టు 9(నినాదం) :** క్విట్ ఇండియా దినోత్సవాన్ని పురస్కరించు కొని కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు, చేసిన కార్య క్రమానికి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మా కర్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి రహ్మత్ హుస్సేన్ తో పాటు పలు వురు నేతలు హాజరు కాగా, వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మక్క రెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించినారు.ఈ సందర్భం గా కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, రహమత్ హుస్సేన్ మాట్లాడుతూ, రాక్షస పాలన చేస్తున్న బ్రిటిష్ సామ్రాజ్యాన్ని దేశం నుండి తరిమికొట్టాలని భారతదేశంలో స్వాతంత్రం తీసుకురావాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ 1942లో క్విట్ ఇండియా ఉద్యమాన్ని చేపట్టడం జరిగింది, దాని కొనసాగింపుగా ఎన్నో ఉద్యమాలు పోరాటాలు సత్యాగ్రహాలు ధర్నాలు నిరాహార దీక్షలు చేపట్టి 1947 ఆగస్టు 15 న మహాత్మా గాంధీ నేతృత్వం లో విదేశానికి స్వాతంత్రం రావడం జరిగిందని, ఈ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అల్లూరి సీతారామ రాజు, భగత్ సింగ్ లాల్, బహుదూర్ శాస్త్రి, బాలగంగా ధర్ తిలక్ ఇలాంటి ఎంతోమంది మహనీయులను ఈ దేశం యావత్తు స్మరించుకోవడం జరుగుతుందని, కానీ నేడు దేశంలో పరిపాలిస్తున్న బిజెపి కేంద్ర ప్రభు త్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మరో సారి ప్రజలు ఉద్యమానికి నాంది పలకవలసిన సమయం ఆసన్నమై నదని రాజ్యాంగ వ్యవస్థ పై ప్రజాస్వామ్య వ్యవస్థ పై బిజెపి ఉక్కు పాదం మోపడాన్ని ప్రజలు గమనిస్తున్నారని బిజెపి అరాచక పాలన బ్రిటిష్ ప్రభుత్వాన్ని తలపిస్తున్నదని అందుకే ప్రజలంతా ఏకమై బిజెపి ఈ దేశం నుండి తరిమికొట్టాలని భారతదేశాన్ని కాపా డుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, పత్తి మధుసూదన్ రెడ్డి, వెన్న రాజా మల్లయ్య, లింగంపల్లి బాబు,బొబ్బిలి విక్టర్, వంగల విద్యాసాగర్, హైమద్, మాదాసు శ్రీనివాస్, చింతల కిషన్, కుంభాల రాజ్ కుమార్,గంగుల దిలీప్, సిరికొండ శివప్రసాద్, రాచర్ల పద్మ, మల్యాపురం అనిల్ కుమార్, నాత శ్రీనివాస్... తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలు ప్రకృతి ప్రేమికులు





**-అటవీ ఉత్పత్తులే వారి జీవనాధారం**
**మహాదేవపూర్ లో డిటిడిఓ కార్యాలయం**
**-ఏ టి డబ్ల్యూ ఓ క్షేత్రయ్య**

**మహాదేవపూర్ ఆగస్టు 9, ( నినాదం):** ఆదివాసీలు ప్రకృతి ప్రేమికులని వారికి జీవనాధారం అటవీ ఉత్పత్తులేనని ఏ టి డి ఓ క్షేత్రయ్య అన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని మహాదేవపూర్ మండల కేంద్రంలో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మాడ గెస్ట్ హౌస్ నుండి ఆదివాసి సాంప్రదాయ సంస్కృతులతో ర్యాలీ నిర్వహించి కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జెండాను ఆవిష్కరించి పలు నినాదాలు చేశారు. అనంతరం ఆదివాసి జేఏసీ జిల్లా అధ్యక్షుడు గురుసింగ బాపు అధ్యక్షతన ఆదివాసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏ టి డి ఏ క్షేత్రయ్య మాట్లాడుతూ ఆదివాసీలు అడవులు గుట్టలు, కొండలు ప్రకృతి వరాలను ప్రేమిస్తూ వారి జీవన విధానాన్ని కొనసాగిస్తారని, అటవీ ఉత్పత్తులే వారికి జీవనాధారంగా ఉంటాయని ఆదివాసీలు ప్రకృతి ప్రేమికులని తెలిపారు. కాలానికి అనుగుణంగా ఆదివాసీలు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో మహాదేవపూర్ కు డిటిడిఓ కార్యాలయం ఏర్పాటయిందని ఐటీడీఏ పి ఓ తెలిపిందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ ఆదివాసుల హక్కుల సాధనకై ప్రతి ఒక్క ఆదివాసీ పోరాడాలని వారు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు ఆదివాసీ గిరిజకనుల సంక్షేమన్ని విస్మరించాయని వారు ఆరోపించారు. నాన్ షెడ్యూల్ గ్రామాలను 5వ షెడ్యూల్ ( సి)ప్రకారం షెడ్యూల్ గ్రామాలు గా చేర్చాలని మహాదేవపూర్ మండల కేంద్రంగా ఐ టి డి ఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసుల సాగులు ఉన్న భూములకు పోడు పట్టాలు ఇవ్వాలని ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టలకూ పంట రుణాలు అందించాలని కోరారు. 2027లో జనగనలో షెడ్యూల్డ్ ట్రైబ్ కలం కేటాయించాలని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు. గిరిజన్ భవనం ఏర్పాటు కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబు కు ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వానికి నిర్దష్ట మైన ప్రణాళికలు అందించి ఆదివాసుల అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అహర్నిశలు కృషి చేస్తారని జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు మడే కుమార్, ఐటీడీఏ సాధన సమితి అధ్యక్షుడు కుడుమేత సమ్మయ్య, పీసీసీ సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య, జిసిసి డైరెక్టర్లు కాలినేని రాములు, వెంకట్రాజం, జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల పాఠశాల పిడి గురుసింగపూర్ణిమ తో పాటు సంఘం ఉద్యోగులు పలు గ్రామాల ఆదివాసీలు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసే పార్టీలకు పుట్టగతులుండవు

**-కేంద్ర మాజీ న్యాయశాఖ మంత్రి- శివశంకర్ 96వ జన్మదిన సెమినార్ లో జూలూరు గౌరీశంకర్**



**కోదాడ,ఆగస్టు 9 (నినాదం):** బీసీలను మోసం చేసే పార్టీలకు ఇక పుట్టగతులుండవని తేల్చి చెప్పే సమయం ఆసన్నమైందని తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమీషన్ సభ్యులు, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్ హెచ్చరించారు. బీసీలు ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయాలను దక్కించుకునేందుకు చేసే బీసీ సామాజిక ఉద్యమానికి అన్ని వర్గాలు సంపూర్ణ మద్దతు ప్రకటించి తమ చైతన్యాన్ని చాటుకోవాలన్నారు. శనివారం కోదాడలోని పెన్షనర్స్ కార్యాలయంలో "ఆలోచనాపరుల వేదిక" ఆధ్వర్యంలో పి.శివశంకర్ 96వ జన్మదినోత్సవం సందర్భంగా "బీసీల కోసం శివశంకర్" అన్న సెమినార్ లో జూలూరు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బీసీలను మోసం చేసే రాజకీయ పార్టీలకు చరమ గీతం పాడే చైతన్య ఉద్యమంగా బీసీ ఉద్యమం బలపడుతుందన్నారు. మేలు చేస్తే జై కొడతాం, మోసం చేస్తే తిప్పి కొడతామనే దశకు బీసీ ఉద్యమం పదునెక్కిందని తెలిపారు. ఇది కులపోరాటం కాదని బీసీల ఆత్మగౌరవ పోరాటమని చెప్పారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను సంపూర్ణంగా అమలు జరిపేదాకా రాజకీయాలకు అతీతంగా బీసీలంతా ఒక్కతాటిపై నిలవాలన్నారు. తమిళనాడు తరహాలో రిజర్వేషన్లు అడగటం కాకుండా ఆ తరహాలో కేంద్రంతో పోరాటం కూడా చేయాలన్నారు. 69 శాతం రిజర్వేషన్లు సాధించుకున్నాకే ఢిల్లీ నుంచి తమిళనేతలు తిరిగివచ్చారని, తెలంగాణ ప్రభుత్వం కూడా అదేవిధంగా పోరాడాలని కోరారు. బీసీ, ఎంబీసీ, సంచార జాతులకు వాళ్ళ జనాభా దామాషా పద్ధతిలో స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బి.పి.మండల్ కమిషన్ ను వేసింది జనతాపార్టీ అయితే దాన్ని అమలు చేసింది జనతాదళ్ ప్రధాని వి.పి.సింగ్ అని తెలిపారు. నేరం చేసినవాళ్ళే న్యాయం చేస్తున్నట్లు నటించే పార్టీల అసలు రంగును తెలుసుకుని బీసీ ఉద్యమం అడుగులు వేయవలసి ఉందని తెలియజేశారు. బీసీల కులజాబితా తయారు చేయటానికి, బీసీలకు విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల కోసం రెండు దశాబ్దాలు కేంద్ర మాజీ మంత్రి పి.శివశంకర్ చేసిన కృషిని సోదారహరణంగా వివరించారు. బీసీ పట్టిక తయారు చేయటానికి, బీసీ రిజర్వేషన్ల కోసం 5గురు ముఖ్యమంత్రులతో శివశంకర్ చేసిన పోరాటం అసమాన్యమైనదని పేర్కొన్నారు. ఇంద్ర సహానీ కేసు విషయంలో, మండల్ కమీషన్ అమలుకు అనుకూలంగా వచ్చిన తీర్పులో కూడా శివశంకర్ సలహాలు, సూచనలు ఉన్నాయన్నారు. బీసీల కోసం అలుపెరుగని కృషి చేసిన శివశంకర్ మరో బి.పి. మండల్ అని జూలూరు అభివర్ణించారు. ఈ కార్యక్రమానికి పాలేటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా...ఈ కార్యక్రమంలో రాయపూడి వెంకటేశ్వరరావు, రామిశెట్టి రామకృష్ణ, పందిరి నాగిరెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, ఈదుల కృష్ణయ్య, పాలేటి రామారావు, ఆవుల రామారావు పాల్గొన్నారు.

# 65వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మహబూబాబాద్ అర్సీ ఇంచార్జి (ఆగస్ట్ 9) నినాదం న్యూస్: ఈరోజుపాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, మరియు టీపీసీసీ ఉపా ధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సి రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ల ఆదేశాల మేరకు నేడు పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ యువజన కాంగ్రెస్ జెండా ఎగురవేశారు. ఈ సదర్భంగా బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాట్లా డుతూ ఒక నాయకునిగా ఎదగాలంటే తొలి మెట్టు యూత్ కాంగ్రెస్ అని, యూత్ కాంగ్రెస్ నుండి ఎంతో మంది ముఖ్యమత్రులు అయ్యారని అని అన్నారు. అలాగే నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ ఒక పార్టీకి అత్యధికంగా యువత ఉన్న అనుబంధ సంఘం యువజన కాంగ్రెస్ అని, కరోనా కష్టకాలంలో దేశం మొత్తం మీద అంతో కొంతో సహాయం చేసిన పార్టీ అనుబంధ సంఘాలు ఏదైనా ఉంది అంటే అది యువజన కాంగ్రెస్ అని, అలాగే ఎన్నికల కమిషన్ ను అడ్డం పెట్టుకొని అధికారంలో ఉన్న బీజేపీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, అలాగే యువత సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కేవలం యువజన కాంగ్రెస్ మాత్రమే అని తెలిపారు. అలాగే పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ మాట్లాడుతూ యువత కాంగ్రెస్ కి వెన్నుముక లాంటిదని, రానున్న రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అన్ని విధాలు గా పోరాటాలు చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో దేవరుప్పుల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న, పెద్దవంగర యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ, కొడకండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యాకేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, యూత్ కాంగ్రెస్ నాయకులు కమ్మగాని శ్రావణ్, శ్రీధర్, అశోక్, పులి వేణు, మధు, భాస్కర్, రవి, హరి చందర్, మహేందర్, వెంకన్న, లోడంగి అశోక్, వినోద్, సురేష్, రాజేష్, బాలెంల ఉమేష్, సంతోష్, సాయి, శిరీష్, కృష్ణ యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరమార్శించిన చైర్మన్



**కమలాపూర్ ఆగస్టు 9 (నినాదం)** మండలంలో ఈ మధ్య కాలంలో మృతి చెందినపలు కుటుంబాలను శనివారం కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవిందర్ లు పరామర్శించారు. గూడూరు గ్రామానికి చెందిన జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొండపాక మనీష్ సోదరుడు కొండపాక మహేష్ గుండెపోటుతో అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని , ఉప్పల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మారేపల్లి సత్యపాల్ సోదరుడు మారేపల్లి జయంత్ అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని, మండల కేంద్రానికి చెందిన పుల్ల రవీందర్ కుటుంబాన్ని, వంగపెల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఎం ఆర్ పి ఎస్ మాజీ మండల అధ్యక్షులు పోదేటి రాజు కుటుంబాలను ఝాన్సీ రవీందర్ లు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోదేటి బిక్షపతి, మాజీ ఎంపీపీ మాట్ల రమేష్ ,జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గూడెపు మొగిలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల కృష్ణ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాక చంద్రమౌళి, పుల్ల శోభన్, పుల్ల వినోద్, పుల్ల సునీల్, కొండపాక రాజు, వెంగళ శివానందం,పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపూర్ సిఐగా వెంకటేశ్వర్లు



**మహాదేవపూర్ ఆగస్టు 9, ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సి ఐ ) గా నల్లగట్ల వెంకటేశ్వర్లను నియమిస్తున్నట్లు మల్టీ జోన్ - ఐజి ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో సీఐగా పనిచేసిన రాంచందర్ రావు కరీంనగర్ వన్ టౌన్ కు బదిలీ కాగా ఆయన స్థానంలో భూపాలపల్లి జిల్లా సిసిఎస్ లో పనిచేస్తున్న వెంకటేశ్వర్లను మహాదేవపూర్ సీఐగా నియమించారు.

## గుండెపోటుతో జిల్లా వ్యవసాయ అధికారి మృతి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న నునావత్ వీరు నాయక్ (50) శనివారం గుండె పోటుతో మరణిం చాడు. గత 40 రోజులుగా అనారోగ్య సమస్యతో హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వీరు నాయక్ గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మహబూబాద్ జిల్లా గూడూరు కు చెందిన వీరు నాయక్ గత కొంత కాలంగా భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్నారు. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు.

## ఆదివాసీల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య**



**మంగపేట, ఆగస్టు 09 ( నినాదం ) :** ఆదివాసీల హక్కుల సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మన్యసీమ పరి రక్షణ సమితి ( డోలు దెబ్బ ) రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య పిలుపునిచ్చారు. మండలంలోని గంపోని గూడెంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల సందర్భంగా గొప్ప వీరయ్య జెండాను ఎగుర వేశారు. అనంతరం మండల కేంద్రంలోని కొమరం భీం విగ్రహం వద్ద నిర్వహించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలలో గొప్ప వీరయ్య పాల్గొని కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గొప్ప వీరయ్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలను, ఏజెన్సీ చట్టాలను, పెసా చట్టాలను అధికారులు ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జల్ జంగల్ జమీన్ (భూమి, అడవి, నీరు మాదే ) అని కొమరం భీమ్ ఇచ్చిన నినాదం స్ఫూర్తితో ఆదివాసి చట్టాలు అమలు కోసం , హక్కుల సాధన కోసం ఆదివాసీలు ఐక్యంగా ఉద్యమించాలన్నారు.

# జంజీరాల పున్నమి వేడుకలు నిర్వహించిన పద్మశాలిలు



కమలాపూర్ ఆగస్టు 9 (నినాదం) మండల కేంద్రంతో పాటు శ్రీరాములపల్లి, మర్రిపల్లి గూడెం పలు గ్రామాల్లో పద్మశాలి కులస్తులు శనివారం జంజీరాల పున్నమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రాఖీ పౌర్ణమి, జంజీరాల పున్నమిని పురస్కరించుకొని పద్మశాలి కులస్తులు కమలాపూర్ మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో ఏర్పాటుచేసిన జంజిరాల పున్నమి వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కండేయ దేవుని చిత్రపటానికి నూలు పోగు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమం కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి కులస్తులు జంజీరాలు ధరించి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం నైవేద్యాన్ని స్థానిక శివాలయం, హనుమాన్ దేవాలయం, రామాలయాలలో సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. పద్మశాలి కులస్తులు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుకొని రాఖీలు కట్టుకున్నారు. జై మార్కండేయ జై పద్మశాలి నినాదాలు చేశారు. శ్రీరాముల పల్లి గ్రామంలో పద్మశాలి కులస్తులు మరమ్మగాన్ని ప్రధాన రహదారి వెంట ఊరేగింపుగా తీసుకువచ్చి, జంజిరాల పున్నమి వేడుకలను కన్నుల పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ పద్మశాలి పట్టణ కమిటీ అధ్యక్షులు బైరి దశరథం, ప్రధాన కార్యదర్శి పులికంటి రాజేందర్, జిల్లా నాయకులు తుమ్మ శోభన్ బాబు, దాసి శంకరయ్య,మార్గం బిక్షపతి, నాసాని రాజు, కనుకుంట్ల ఆంజనేయులు, పులి కంటి ప్రభాకర్, కూచన దుర్గాప్రసాద్, తవుటం సుధాకర్, మెండు అశోక్, చేరాల వెంకటరాజం, ఆడెపు సాంబయ్య, బైరి శివానందం, మెండు శ్రీనివాస్, పేరాల నరసింహస్వామి, చేరాల కిషన్, వెంకటేశ్వర్లు,మెండు నరసింహస్వామి, విజయ్, వెన్నం రాజు,పలువురు పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

## డీఏఓ మరణానికి సంతాపకంగా ఫర్టిలైజర్ షాప్ ల బంద్



**మహాదేవపూర్ ఆగస్టు 9, ( నినాదం)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారి ( డి ఏ ఓ ) వీరు నాయక్ అకాల మరణానికి సూచకంగా మహాదేవపూర్ మండలంలో శనివారం ఫర్టిలైజర్ దుకాణాలను బందు చేశారు. జిల్లాలోని ఫర్టిలైజర్ యజమానులు డి ఏ ఓ వీరునాయక్ అంత్యక్రియలలో పాల్గొని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ జిల్లా అధ్యక్షుడు కట్కం అశోక్ , ఉపాధ్యక్షుడు సతీష్, కార్యదర్శి వల్లాల రాంబాబు గౌడ్, కాటారం మండల అధ్యక్షుడు కవ్వాల చంద్రశేఖర్, పలువురు ఫర్టిలైజర్ యజమానులు పాల్గొన్నారు.

## శంఖుస్థాపన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ములుగు మండలం ఇంచర్లలో చేపట్టే ఆయిల్ పామ్ పరిశ్రమ శంకుస్థాపన ఏర్పాట్ల పనులను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శనివారం ఆయిల్ పామ్ పరిశ్రమ శంకుస్థాపన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం ములుగు మండలం ఇంచర్లలో రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్ , సహకారం, చేనేతలు, వస్త్రాలు శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా ఆయిల్ పామ్ పరిశ్రమ నిర్మాణ పనులను శంకుస్థాపన చేయనున్నారని, అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు




**మంగపేట, ఆగస్టు 09 ( నినాదం ) :** ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఆదివాసి ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం మంగపేట మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురష్కరించుకుని మంగపేట మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో ఆయా గ్రామాలకు చెందిన ఆదివాసి నాయకులు ఆయా గ్రామాలలో జెండా ఎగురవేసి ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహిం చారు. అనంతరం మండ లంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆదివాసి గ్రామ పెద్దలు, ఆదివాసి సంఘా లు, మహిళా సంఘాలు, ఉద్యో గ సంఘాలు , ఉపాధ్యా య సంఘాలు, విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలకు చెందిన నాయకులు, ఆదివాసి ప్రజలు మండలంలోని బోరు నర్సాపురం నుండి మండల కేంద్రంలోని కొమరం భీం విగ్రహం వరకు ఆదివాసి సాంప్రదాయ నృత్యాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంఘాల నాయకులు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్.సూరి, మన్యసీమ పరి రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కబ్బాక శ్రావణ్, ఆదివాసి సంఘాల నాయకులు కు చెందిన గొప్ప సమ్మారావు, పొదెం మేనక, జబ్బ రవి, మద్దెల అంజయ్య, తాటి నాగరాజు, అయ్యోరి యానయ్య, తోలెం నరసింహారావు , గాదె సమ్మయ్య, పూనెం రాములు, కొమరం రవి, తోలెం సుధాకర్, జబ్బ నరేష్, పూనెం ప్రశాంత్, చాద మల్లయ్య, కుర్సం రమేష్, పొదెం రవీందర్, పొదెం నాగేష్, ఎట్టి సారయ్య, కల్తి రామకృష్ణ, కబ్బాక లక్ష్మణ్, కొమరం బాలయ్య, ఎట్టి రవి, ఈసాల భాగ్యరాజ్, జోగ నరేందర్, మూతి రవి, ఈసాల సాంబయ్య, తాటి సునీల్, చీమల నాగ భూషణం, దళిత సంఘాల నాయకులు ఎల్పీ.ముత్యాలు, గుగ్గిళ్ళ సురేష్ మాదిగ, పరికి శ్రీనివాస్, యాసం హరీష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జయరాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

## అందరి ఇళ్ళలో ఆనందం వెల్లివిరియాలి

**-బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 9(నినాదం):** అందరి ఇళ్లలో ఆనందం వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆరోగ్యంతో గడపాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. శనివారం రాఖీ పండుగను పురస్కరించుకుని రాచాలకు ఆయన సోదరి రాఖీ కట్టి స్వీట్ తినిపించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, ఆప్యాయలతో అన్నా చెల్లెళ్ల బంధం మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు

## ఘనంగా ఆదివాసీ దినోత్సవం



**నర్సంపేట, ఆగష్టు 9(నినాదం):** నర్సంపేట నియోజకవర్గం లోని ఖానాపురం మండలం అశోక నగరం గ్రామం గ్రామపంచాయతీ ఆవరణలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ నగర్ కోయ కుల సంఘం సంఘం దొర వట్టం పెరమన్నా జెండా ఆవిష్కరణ చేసి ప్రసంగించారు. ఆదివాసుల ఐక్యత హక్కుల సాధన కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కోయకుల సంఘం పటేల్ కొట్టెం నర్సయ్య, మహబూబాబాద స్పోర్ట్స్ ఆఫీసర్ చుంచ కొమ్మలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాని,ఖనాపూర్ తుడుం దెబ్బ మండలం అధ్యక్షుడు ఈసం లక్ష్మి నారాయణ,జోగా దేవేందర్, ఇరప వీర సామి,వజ్జ శ్రావణ్, చెరువు మునిందర్,వేంపల్లి సాయి, కొట్టెం యువరాజ్, వేంపల్లి వెంకన్న, ఇరుపా లక్ష్మను,శివాజీ,జోగ వెంకటేష్,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు,యువజన సంఘ సభ్యులు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది .

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆహారం విషమైంది?

**జిల్లా బీఆర్ఎస్ నాయకులు, వక్ఫ్ ఆస్తుల రక్షణ, కోఆర్డినేషన్ కమిటీ మాజీ సభ్యులు షేక్ జహంగీర్**



**వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 9 (నినాదం)** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు చదువు కుంటున్న గురుకుల పాఠశా లలు, సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఆహారం కలుషిత మై విషంగా మారుతు న్నదని జిల్లా బీఆర్ఎస్ నాయకులు, వక్ఫ్ ఆస్తుల రక్షణ, కోఆర్డినేషన్ కమిటీ మాజీ సభ్యులు షేక్ జహంగీర్ ఆరోపిం చారు. శనివారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. వనపర్తి జిల్లాలో మైనార్టీ గురుకుల పాఠశాలల్లో విద్యార్థు లు ప్రతినిత్యం నరకం అనుభవిస్తు న్నారని, పురుగుల అన్నం తినలేక విద్యార్థులు పస్తులు ఉంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల నాగర్ కర్నూల్ బిసి మహాత్మజ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో 70 మంది విద్యార్థులు కలుషిత ఆహారం తిని ఆస్పత్రి పాలైన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించినప్పటికీ ప్రభుత్వం మొక్కుబడిగా ఆహార భద్రత కమిషనర్ తో కూడిన ఒక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నదని చెప్పారు. నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల, నారాయణ పేట, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలల తో పాటు బీసీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు, సాంఘిక సంక్షేమ హాస్టల్స్, అంగన్వాడి కేంద్రాలలో నాణ్యమైన భోజ నం విద్యార్థులకు అందడం లేదన్నారు. కలుషిత ఆహారం తిని విద్యార్థులు అవస్థలకు గురవుతున్న సంఘటనలు ఈ మధ్యకాలంలో పెరిగి పోతున్నాయని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ వరుస సంఘటనలు జరుగుతున్నాయని చెప్పా రు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేదని, పేద విద్యార్థులకు కడుపునిండా అన్నం పెట్టలేని కాంగ్రెస్ ప్రభుత్వం అస మర్థత వల్లనే ఈ దుస్థితి నెలకొన్నదని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు కడుపునిండా పట్టెడు అన్నం పెట్టిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దేనిని అన్నారు. గురుకులాల్లో విద్యార్థులకు జరుగుతున్న సంఘటన లపై ఆహార భద్రత కమిషన్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన టాస్కోర్స్ బృందం మొక్కుబడిగా గురుకుల పాఠశాలలను తనిఖీ చేస్తూ చేతులు దులుపుకుంటు న్నారని అన్నారు. గురుకుల పాఠశాలల్లో, సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఎక్కడ చూసినా కిచెన్ రూమ్, స్టోర్ రూమ్స్, డైనింగ్ హాల్స్ అధ్వానంతో కంపు కొడుతున్నాయని అన్నారు. గురుకుల పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం తగినన్ని నిధులు ఇవ్వకపోవడం వల్లే నాణ్యతలేని భోజనం అందిస్తున్నారని ఆరోపించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని గురుకు ల పాఠశాలల్లో చదివిస్తే ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పేద విద్యార్థులకు శాపంగా మారిందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన భోజ నం, విద్యను అందించాలని లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు

## ప్రభుత్వ కార్యాలయాల పై సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు

**డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**

**వారం రోజులలో ప్రభుత్వ కార్యాలయాల వివరాలను పంపాలి**

**వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్**




పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 09(నినాదం) గ్రీన్ ఎనర్జీ ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వ కార్యాలయాల పై యుద్ధ ప్రాతిపదికన సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని డిప్యూటీ సి.ఎం.భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు శనివారం సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ,సోలార్ విద్యుత్ వినియోగం,ఉత్పత్తి పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర క్యాబినెట్ విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల పై పూర్తి స్థాయిలో సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి రాష్ట్ర సెక్రెటరీ వరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయం పై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని,ప్రతి జిల్లా కలెక్టర్ తమ జిల్లా పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల వివరాలు, వాటి పై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలను వారం రోజులలో పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, విద్యా సంస్థల వివరాలు, అందుబాటులో ఉన్న ఖాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను వారం రోజులలో పంపాలని అన్నారు.ఆర్వోఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం గిరిజనులకు పంపిణీ చేసిన 6 లక్షల 17 వేల ఎకరాల్లో సోలార్ పంప్ సెట్ లో ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు.ఆర్.ఓ.ఎఫ్.ఆర్ భూములలో సోలార్ పంపు సెట్ల ఏర్పాటు ప్రక్రియ మూడు సంవత్సరాలలో పూర్తి చేయాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటుపై కలెక్టర్లు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు.ఈ సమావేశంలో ఎస్ ఈ ఎన్.పి.డి.సి.ఎల్ గంగాధర్,కలెక్టరెట్ ఏఓ డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాల బ్రాండ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**420 హామీలతో ప్రజలను నమ్మించి గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ధ్వజం**



పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు 09 (నినాదం): అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ సిఎం రేవంత్ రెడ్డియే నని,420 హామీలతో ప్రజ లను నమ్మించి గొంతు కోసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. శనివారం బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్,దాసరి మనోహర్ రెడ్డి,పుట్ట మధుకర్,మాజీ గ్రంథా లయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్,జడ్పీటీసి గంట రాములుతో కలిసి పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ సర్కార్ కక్ష సాధింపు కారణంగా ఈ ఏడాది ఎస్.ఆర్.ఎస్.పి ఆయకట్టు నీరు లేక బోసిపోయిం దన్నారు.ప్రస్తుతం నీటి లభ్యత ఆధారంగా ఖరీఫ్‌లో గోదావరి బేసిన్‌లో మొత్తంగా 6 లక్షల ఎకరాలకే నీళ్లివ్వాలని నీటి నిర్వహణ కమిటీ కమిటీ నిర్ణయించిందని, రాష్ట్రం లోని ప్రాజెక్టుల్లో 55 టీఎంసీలు మాత్రమే అందుబాటులో ఉండగా, 3,93,430 ఎకరాల్లో వరి పంటకు, 78,307 ఎకరాల్లో ఆరుతడి పంట లకు నీళ్లివ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని గుర్తు చేశారు.ఎస్సారెస్పీ ఫేజ్-1 లో 9.65 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉండగా ప్రభుత్వం 2.34 లక్షల ఎకరాలకు మాత్రమే అందించింది,దాదాపు 7.3 లక్షల ఎకరాల పంటలను ఎండబెట్టే పాపానికి ఈ ప్రభుత్వం ఒడిగట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్.ఆర్.ఎస్. పి ఆయ కట్టు కింద 6.5 లక్షల ఎక రాలకు తగ్గకుండా నీరు ఇస్తామని, గత నెలలో చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు 2.3 లక్షల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇస్తామని చెప్పడం దారుణమని, ఫేజ్-2 ఊసేలేదని అన్నారు.లక్షలాది ఎకరాల్లో నాట్లు పూర్తికావస్తున్న తరుణంలో ప్రభుత్వం ఇప్పుడు నీటి లెక్కలు ప్రకటించడం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ ఏడాది ఎస్సా రెస్పీ ఆయకట్టుకే సాగునీరు దిక్కులే కుండా పోయిందని, ఎల్.ఎం.డీ, ఎగువన ఉన్న ఆయకట్టుకే పూర్తి స్థాయిలో నీరివ్వలేని దుస్థితి రాష్ట్రం లో నెలకొన్నదని మండి పడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకున్నా సాగునీ రందించామని ప్రగల్భాలు పలుకుతూ,గత యాసంగిలో ఆయ కట్టుకు నీరందిస్తామని చెప్పిన కాంగ్రెస్ తుదకు నీరివ్వలేక చేతు లెత్తేసిందన్నారు.ఉమ్మడి పాలనలో ఏనాడూ మొత్తం ఆయకట్టులో రెండొంతుల ఆయకట్టుకు నీరం దించిన దాఖలాల్లేవని గుర్తు చేశా రు.కాళేశ్వరం ప్రాజెక్టు అందుబా టులోకి వచ్చిన తర్వాత 2022 లోవాన కాలం, యాసంగి కలిపి ఏకంగా 24, 30,753 లక్షల ఎక రాలు సాగవడం ఎస్. ఆర్. ఎస్.పి చరిత్రలోనే రికార్డు అందేలా సాధ్య మైందంటే కాళేశ్వరం ప్రాజెక్టు చలవ నేనని అన్నారు.2019లో ప్రాజెక్టు అందుబా టులోకి వచ్చిన అనంతరం గోదావరి జలాలను పరిపూర్ణంగా వినియో గించుకునే అవకాశం ఏర్పడిందన్నారు. కాకతీ య కాలు వనే కాదు చెరు వులను కూడా ఎప్పటికప్పుడు క్రమం తప్పకు ండా నింపిందన్నారు.

# మత్తు పదార్థాల పై వినూత్న ప్రచారం



**మిర్యాలగూడ ఆగస్టు 9 ( నినాదం):** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ కోరారు.శనివారం మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం పశువుల సంతలో అవగాహన కల్పించారు.సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ మత్తు పదార్థాల నిర్మూలన పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, కరపత్రాలు పంచుతూ...మైక్ ద్వారా వినూత్న ప్రచారం చేపట్టారు.

# అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

**రాఖీతో సోదరభావం పెంపొందుతుంది**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని టౌన్ ఆగస్టు 09 (నినాదం):** అన్నా చెల్లెల అనుబంధానికి రాఖీ ప్రతీకగా నిలుస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రాఖీ పండుగను పురస్కరించుకుని శనివారం మంథనిలోని రాజగృహాలో ఆయన సోదరీమణులు శ్వేత, శశికళ లు రాఖీ కట్టి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా రాఖీ పండుగకు ఒక ప్రత్యేకత ఉందన్నారు. ప్రతి చెల్లి గుండెల్లో అన్న మనసులో పదిలంగా అల్లుకుపోయిన ప్రేమానురాగాల సంబరమే రాఖీ పండగ అని కుల, మతాలతో సంబంధం లేకుండా అందరూ అన్నపై చెల్లిపై ప్రేమను,అనుబంధాన్ని ప్రకటిస్తూ అక్కకు, చెల్లెకు ప్రాణం పోయేవరకు తోడుగా ఉంటానని భరోసా కల్పించేలా రాఖీ కడుతారని ఆయన తెలిపారు. రాఖీ పండుగతో సోదరబావం పెంపొందుతుందని, కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు రాఖీ పండుగను ఎంతో ఆనందంగా జరుపుకుంటూ నాకు నీవు రక్షా...నేను నీకు రక్షా అంటూ ఆప్యాయతను చాటుతూ అన్నయ్యకు చెల్లెలు ,తమ్ముళ్లకు అక్కలు రాఖీలు కడుతారని ఆయన వివరించారు. అనంతరం పలువురు మహిళలు ఆయనకు రాఖీలు కట్టగా, పలువురు నాయకులకు మంథని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంథని నియోజకవర్గ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## "జంధ్యాల పూర్ణిమ" రోజునే రాఖీ పౌర్ణిమ

### -ఘనంగా యజ్ఞోపవీత ధారణ




**మంథని టౌన్ ఆగస్టు 09 (నినాదం):** జంధ్యాల పూర్ణిమ సందర్భంగా మంథని పట్టణంలోని దేవాలయాలలో యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శనివారం తమ్మి చెరువుకట్ట శ్రీవీరహనుమాన్ ఆలయ ప్రాంగణంలో వేదమూర్తు లైన అవధానుల పురుషోత్తం, కిషోర్ లు హెూమగుండం ఏర్పాటు చేసి శాస్త్రృత్తంగా వేదమంత్రాలతో నూతన యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దైవశక్తులతో కూడిన శ్రావణ శుద్ధ పూర్ణిమను రాఖీ పౌర్ణమిగా.. జంధ్యాల పౌర్ణమిగా జరుపుకుంటారు. శక్తి స్వరూపిణిగా వ్యవహరించబడే ఇంటి ఆడపడుచు (సోదరి) చేత సోదరుల చేతికి అక్క చెల్లెలు రక్షబంధన్ కడతారు. సాంప్రదాయంగా వస్తున్న ఈ సంస్కృతికి ఎంతో ప్రాధాన్యత నెలకొంది. ఈ పండుగ ద్వారా సోదరీ సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు ఎంతో బలపడతాయి. ఈ రాఖీ పౌర్ణమి ప్రాశస్థానికి నిదర్శనంగా నిలుస్తుంది. రాఖీ పండుగ తోబుట్టువుల అనుబంధానికి ప్రతీక. రక్షాధారణలో జగద్రక్షుడి రక్షణ దాగి ఉంటుందని సనాతన ధర్మం ద్వారా తెలుపబడింది.

## బిజెపి ఆధ్వర్యంలో రక్షబంధన్



**సుల్తానాబాద్, ఆగస్టు 09(నినాదం):** రాఖీ పౌర్ణమి సందర్భంగా భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యాల యంలో జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి ఆధ్వర్యం లో రక్షా బంధన్ కార్య క్రమాన్ని నిర్వహించారు. మతానికి అతీ తంగా హిందూ,ముస్లిం మహిళ లు అధిక సంఖ్యలో పా ల్గొని భారతీయ జనతా పార్టీ జిల్లా శ్రేణులకు రా ఖీలు కట్టారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు కర్రె సం జీవరెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి, మిట్టపల్లి ప్ర వీణ్ కుమార్,పల్లె సదానందం, చౌదరి మహేందర్, జంగా చక్రధర్ రెడ్డి, ఎల్లంపల్లి శ్రీనివాసరావు, మౌ టం నర్సింగ్,అక్కపెల్లి క్రాంతికుమార్, శ్రీనివాస్ గౌ డ్, కామ మహేందర్, రేవెల్లి సందీప్, భూషణ వేణి మనోహర్,గుర్రాల హరీష్ ,దాసరి శ్రీకాంత్,వెంకట కృష్ణ ,పెరిక సతీష్,హిందూ,ముస్లిం మహిళలు అ ధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేను నీకు రక్ష..నీవు నాకు రక్ష



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 9(నినాదం):** రక్షాబంధన్ తోబుట్టువులకు పవిత్రమైన పండుగ. సోదర సోదరీమణుల మధ్య అనుబం ధాన్ని ఈ పండుగ గుర్తు చేస్తుంది. జిల్లా వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు శనివా రం ఘనంగా నిర్వహించుకు న్నారు. నేను నీకు రక్ష.. నీవు నాకు రక్ష అంటూ అన్నద మ్ములకు అక్క చెల్లెల్లు రాఖీలు కట్టి జీవితంలో ఉన్నత స్థానా లకు చేరుకోవాలని ఎల్లవేళలా అండగా ఉండాలి రక్షణగా ఉండాలని ఆకాంక్షించారు.

## రాఖీలు కట్టి... రక్షణ కోరి!



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 9 (నినాదం):** జిల్లా కేంద్రంలో శనివారం ఆదివాసీ దినోత్సవం ఘనం గా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి కలెక్టర్ కుమార్ దీపక్ హాజరయ్యారు. రాఖీ పండుగ సందర్భంగా బాలికలు కలెక్టర్ కి ఆప్యాయంగా రాఖీ లు కట్టి ఎల్లవేళలా రక్షణగా ఉండాలని ఆకాంక్షించాలి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న సోదరీమ ణులకు అండగా ఉండటమే రాఖి విశిష్టత అని పేర్కొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మంథని ఆగస్టు 9( నినాదం) :** మంథని పట్టణంలోని యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.మంథని నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎదురుగా ఉన్న జెండాను ఎగరవేశారు. అనంతరం కేక్ కట్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు.స్థానిక బస్టాండ్ లో యువజన కాంగ్రెస్ నాయకులు మహిళలతో రాఖీలు కట్టించుకొని వారికి శు భాకాంక్షలు తెలియజేసి డిపో మేనేజర్ తో మాట్లాడి మహిళల ప్రయాణ సౌకర్యం కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరగా డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి బస్సులు అదనంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ 1960లో స్థాపించబడి కాంగ్రెస్ పార్టీ ముఖ్య యువజన విభాగం, యూత్ కాంగ్రెస్ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగినటు వంటి విభాగం యూత్ కాంగ్రెస్ అని తెలిపారు.యూత్ కాంగ్రెస్ ద్వారా రాజకీయ ఓనమాలు నేర్చి అనేకమంది దేశవ్యాప్తంగా ప్రముఖంగా రాజకీయాల్లో ఉన్నారనన్నారు. యువత రాజకీయంగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ మంచి ప్లాట్ ఫామ్ అని గత 10 సంవత్సరాలు యువజన కాంగ్రెస్ ప్రతి గ్రామాల తిరుగుతూ గ్రామ గ్రామాన యువజన కాంగ్రెస్ కమిటీలు వేసి అనేక ధర్నాలు, దీక్షలు చేసి కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి యువజన కాంగ్రెస్ ఎంతో కృషి చేసిందని తెలిపారు .ఈ ప్రాంతంలో విద్య వైద్యం మౌలిక సదుపాయాలు తాగునీరు సాగునీరు అందిస్తూ అన్ని రంగాలలో మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళుతున్నారిని, శ్రీనుబాబు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా వారు పరిష్కరిస్తూ ప్రజల బాగోగులు చూసుకుంటున్నారన్నారు. ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అన్నా చెల్లెల అనురాగమే రక్షా బంధన్

### -బీజేపీ జిల్లాఅధ్యక్షుడు సంజీవరెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు 09(నినాదం)** అన్నా చెల్లెలు అనురాగమే ఈ రక్షా బంధన్ అని బీజేపీ జిల్లాఅధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి అన్నారు.శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా సోదరీమణులు, మరియు ముస్లిం సోదరీమణులు రక్షాబంధన్ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులకు మరియు కార్యకర్తలకు రాఖీలు కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి,నల్ల మనోహర్ రెడ్డి,మిట్టపల్లి ప్రవీణ్ కుమార్,పల్లె సదానందం, చౌదరి మహేందర్, జంగా చక్రధర్ రెడ్డి,ఎల్లంపల్లి శ్రీనివాసరావు, మౌటం నర్సింగ్,అక్క పెల్లి క్రాంతికుమార్,శ్రీనివాస్ గౌడ్, కామ మహేందర్,రేవెల్లిసందీప్,భూషణ వేణి మనోహర్,గుర్రాల హరీష్,దాసరి శ్రీకాంత్,వెంకటకృష్ణ,పెరిక సతీష్, మహిళా సోదరమణులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ ఎఫెక్ట్.. ప్రయాణ ప్రాంగణం కిటకిట



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 9(నినాదం):** రాఖీ పండుగ సందర్భంగా శనివారం మంచిర్యాల బస్టాండ్ కిక్కిరిసిపోయింది. తమ సోదరులకు రాఖీ కట్టేందుకు పెద్ద ఎత్తున మహిళలు బయలుదేరారు. ప్రయాణికులకు తగినన్ని బస్సు లు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తాయి. గంటల తరబడి ఎదురుచూస్తున్న బస్సులు రాకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ప్రయాణికులతో ప్రాంగణం కిటకిట లాడాయి.

## ఆదివాసీ గిరిజన సంక్షేమానికి చర్యలు



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 9 (నినాదం):** ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయని, ఎంతో గొప్పతనం కలిగిన సంస్కృతిని కాపాడి భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మంచిర్యాల పట్టణంలోని వైశ్య భవన్ లో ఏర్పాటు చేసిన ఆదివాసీ దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. ఆదివాసి సంఘాల నాయకులకు గిరిజన సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఆదివాసి, గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. గిరిజనులకు విద్య, వైద్యం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేసి సకల సదుపాయాలు కల్పించి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని, గిరిజన యువత పిల్లలు పాఠశాలలకు క్రమం తప్పకుండా వచ్చేలా అవగాహన కల్పించాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, గిరిజన మహిళలు, పిల్లల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రహదారుల సౌకర్యం కల్పించి ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజనులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు అందరిని అలరించాయి. సంబంధిత శాఖల అధికారులు, ఆదివాసి ప్రతినిధులు పాల్గొన్నారు.

**బీజేపీ కార్యకర్తలకు**

## రాఖీ కట్టిన కందుల సంధ్యారాణి



**గోదావరిఖని ఆగస్టు 09 (నినాదం):** భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యా రాణి రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని బీజేపీ కార్యకర్తలతో కలిసి ఈ పండుగను ఘనంగా జరుపుకు న్నారు.రామగుండం పరిధిలోని వివిధ ప్రాంతాలలోని బిజెపి కార్యకర్తల ఇంటికి వెళ్లి వారి చేతులను రాఖీలతో అలంకరించి, సోదరభావాన్ని ప్రతిబింబం చేలా రాఖీ వేడుకలని నిర్వహించుకున్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాఖీ పౌర్ణమి మన భారతీయ సంప్రదాయాలకు గుర్తుగా నిలిచే పండుగ అన్నారు. సోదరి తన సోదరుని కాపాడాలని రాఖీ కడుతుందని అన్నారు. అలాగే సమాజంలో మహిళల భద్రత కోసం ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి అన్నారు.కార్యకర్తలకు స్వీట్లు తినిపించి రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాఖీ పండుగ విశిష్టతను వివరిస్తూ మాట్లాడుతూ, ఈ పండుగ కుటుంబ సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా, మన భారతీయ సంస్కృతి మహిమను చూపించే పర్వది నమని పేర్కొన్నారు.అన్నా తమ్ముల మధ్య ప్రేమ, గౌరవం, బాధ్యతలు వంటి మౌలిక విలువలను నేటి తరం తెలు సుకోవాల్సిన అవసరం ఉందని వారు తెలియజేశారు...ఈ రాఖీ పర్వది నం సందర్భాన్ని బీజేపీ కార్యకర్తలతో ఆనందో త్సాహాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.బొడ్డుపల్లి రంజిత్ కుమార్, పల్లె వంశీ ,మామిడి మణికంఠ, బులియన్ ప్రణయ్ కుమార్, సాగర్ల తేజ, పూసల మహేష్ ,బంగారు అఖిల్, క్రాంతి కుమార్ ,మామిడి విష్ణు, దాసరి మనీష్, తరుణ్, రాము పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు 09(నినాదం):** యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ ఆధ్వర్యంలో శనివారం పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.యూత్ కాంగ్రెస్ జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ వెన్నుముక లాంటిదని అన్నారు.పార్టీ ఇచ్చిన పిలుపునైనా యూత్ కాంగ్రెస్ తప్పకుండా పాటిస్తుందని పేర్కొన్నారు.యూత్ కాంగ్రెస్ లో పని చేసిన వారు చాలామంది ఎమ్మెల్యేలు,ఎంపీలు, మంత్రులయ్యారని గుర్తు చేశారు. యువత రాజకీయాల్లోకి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భూషణవేణ సురేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు ముత్యాల నరేష్, మండల అధ్యక్షుడు జడల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రావణ్, ఓదెల,జూలపల్లి మండలాల అధ్యక్షులు రాహుల్,దేవేందర్, నాయకులు రాకేష్,అయూబ్, నాంసాని శ్రీనివాస్,తూముల మహేష్, పవన్ కుమార్,శ్రీనివాస్,తరుణ్ పాల్గొన్నారు.

# ఆదివాసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి



**ఆసిఫాబాద్, ఆగస్టు 9(నినాదం న్యూస్):** ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం 31వ ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా ఎస్.పి. కాంతిలాల్ సుభాష్ పాటిల్, జిల్లా గిరిజన అభివృద్ధి రమాదేవి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఆదివాసీ, గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయని, వాటిని కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని తెలిపారు. జల్ జంగల్ జమీన్ కోసం పోరాటం చేసిన కొమురం భీమ్ పూర్తిగా ఆదివాసీలు ముందుకు సాగాలని అన్నారు. ఆకాంక్షిత బ్లాక్ క్రింద ఎంపికైన జిల్లాలోని తిర్యాణి మండలం 2 సార్లు జాతీయస్థాయి అవార్డు పొందిందని, సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో జాతీయస్థాయిలో అవార్డు పొందడం అధికారుల సమన్వయంతో సాధ్యపడిందని అన్నారు. జీ. ఓ. నం. 49 రద్దు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని, ఆదివాసీల అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసి, గిరిజన ప్రాంతాలలో రక్తహీనత నివారణ కోసం పౌష్టికాహారం అందించడం జరుగుతుందని, విద్యాభివృద్ధిలో భాగంగా అదనపు తరగతి గదులు నిర్మించి గిరిజనుల పిల్లలకు గుణాత్మక విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాకు నూతన వసతి గృహాలు మంజూరయ్యాయని తెలిపారు. వైద్య అభివృద్ధి కోసం నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసి యువత విద్యాభివృద్ధి కోసం ముందుకు రావా లని, గిరిజనుల పిల్లలు పాఠశాలకు వచ్చి చదువుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా ఎస్. పి. మాట్లాడుతూ ఆదివాసీలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఆదివాసీల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ నుండి పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌక్ వద్ద రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, కొమురం భీమ్ చౌక్ వద్ద భీమ్ విగ్రహానికి పూలమాల వేసి, గుస్సాడీ నృత్యాలతో, డప్పు చప్పుళ్ళ మధ్య ఆదివాసి భవన్ కు చేరుకున్నారు. ఆదివాసి జండాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పలు పాఠశాలల విద్యార్థులు ఆదివాసీ గీతాలపై చేసిన నృత్యాలు అందరిని అలరించాయి.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, అటవీ డివిజన్ అధికారి దేవిదాస్, ఉపాధ్యక్షుడు అర్జు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తున్నందుకు నిరంతరం గర్వపడతాం

**స్వాతంత్య్ర ఉద్యమంలో కీలక ఘట్టం క్విట్ ఇండియా ఉద్యమం**

**నగర కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జండా ఆవిష్కరించిన నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, ఆగస్టు 9(నినాదం):** స్వాతంత్య్ర సంగ్రామంలో కీలక ఘట్టం క్విట్ ఇండియా ఉద్యమం అని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆనాడు రెండవ ప్రపంచ యుద్ధంలో భారతదేశాన్ని ఉపయోగించు కోవాలని బ్రిటన్ భావించిందని భారత దేశానికి స్వాతంత్య్రం ఇస్తేనే యుద్ధానికి మద్దతు ఇవ్వాలని భారతీయులు భావించారని ఇందుకు బ్రిటన్ అంగీకరించలేదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. భారతీయులను ఒప్పించి యుద్ధంలో దించుటకు సర్ స్రాఫర్డ్ క్రిప్స్ అనే మంత్రిని బ్రిటన్ భారత్ కు పంపించడం జరిగిందని గవర్నర్ జనరల్ కౌన్సిల్ లో రక్షణ సభ్యునిగా భారతీయుడ్ని నియమించాలనే భారత్ ప్రతిపాదనను బ్రిటన్ అంగీకరించక పోవడం వల్ల దౌత్యం విఫలమైందని 1942 ఆగష్టు 8న బొంబాయిలోని వార్ధాలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమై బ్రిటిష్ పాలన అంతమవ్వాలని క్విట్ ఇండియా తీర్మానం ఆమోదించడం జరిగిందని నరేందర్ రెడ్డి అన్నారు.

ఆగష్టు 9న ఎన్నో నిర్బంధాల మధ్య క్విట్ ఇండియా ఉద్యమం విజయవంతం అయిందని కానీ ఎందరో ఉద్యమకారులు అమరుల య్యారని మరెందరినో జైళ్ళల్లో బంధింపబడ్డారని నరేందర్ రెడ్డి గుర్తు చేశారు. ఆనాటి స్వాతంత్య్ర ఉద్యమం మొత్తం గాంధీ,నెహ్రూ తో పాటు ఎందరో మహాను భావులు కాంగ్రెస్ జండా పట్టుకొని పోరాటం చేశారని అటువంటి కాంగ్రెస్ పార్టీ జండా మోయడాన్ని నిరంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా గర్వపడుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్రపోచయ్య, రవీందర్ గౌడ్, మేరాజ్, అశ్రఫ్, సుదర్శన్, షబానా మహమ్మద్,ముల్కల కవిత, జ్యోతిరెడ్డి,మాసూమ్ ఖాన్, యనమల మంజుల,హసీనా, సాయిరాం, బషీర్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి

**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**





**ఆసిఫాబాద్, ఆగస్టు 9(నినాదం):** ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం 31వ ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా ఎస్.పి. కాంతిలాల్ సుభాష్ పాటిల్, జిల్లా గిరిజన అభివృద్ధి రమాదేవి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఆదివాసి, గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయని, వాటిని కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని తెలిపారు. జల్ జంగల్ జమీన్ కోసం పోరాటం చేసిన కొమురం భీమ్ పూర్తిగా ఆదివాసీలు ముందుకు సాగాలని అన్నారు. ఆకాంక్షిత బ్లాక్ క్రింద ఎంపికైన జిల్లాలోని తిర్యాణి మండలం 2 సార్లు జాతీయస్థాయి అవార్డు పొందిందని, సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో జాతీయస్థాయిలో అవార్డు పొందడం అధికారుల సమన్వయంతో సాధ్యపడిందని అన్నారు. జీ. ఓ. నం. 49 రద్దు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని, ఆదివాసీల అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసి, గిరిజన ప్రాంతాలలో రక్తహీనత నివారణ కోసం పౌష్టికాహారం అందించడం జరుగుతుందని, విద్యాభివృద్ధిలో భాగంగా అదనపు తరగతి గదులు నిర్మించి గిరిజనుల పిల్లలకు గుణాత్మక విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాకు నూతన వసతి గృహాలు మంజూరయ్యాయని తెలిపారు. వైద్య అభివృద్ధి కోసం నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసి యువత విద్యాభివృద్ధి కోసం ముందుకు రావాలని, గిరిజనుల పిల్లలు పాఠశాలకు వచ్చి చదువుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా ఎస్. పి. మాట్లాడుతూ ఆదివాసీలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఆదివాసీల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ నుండి పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌక్ వద్ద రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, కొమురం భీమ్ చౌక్ వద్ద భీమ్ విగ్రహానికి పూలమాల వేసి, గుస్సాడీ నృత్యాలతో, డప్పు చప్పుళ్ళ మధ్య ఆదివాసి భవన్ కు చేరుకున్నారు. ఆదివాసి జండాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పలు పాఠశాలల విద్యార్థులు ఆదివాసీ గీతాలపై చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, అటవీ డివిజన్ అధికారి దేవిదాస్, గోండ్వానా మహాసభ జాతీయ ఉపాధ్యక్షుడు అర్జు, జి..సి.డి.ఓ. శకుంతల, గిరిజన క్రీడల అధికారి మీనారెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపురావు, మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు, ఎ.సి.ఎం.ఓ. ఉద్ధవ్, జిల్లాలోని 9 ఆదివాసి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాలసదనంలో రాఖీ పౌర్ణమి వేడుకలు

**పాల్గొన్న కలెక్టర్ పమేలా సత్పతి**

**బాలికలు, శిశువులకు దుస్తులు అందజేత**



**కరీంనగర్ బ్యూరో (నినాదం):** కరీంనగర్ బాలసదనంలో నిర్వహించిన రాఖీ పౌర్ణమి వేడుకల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. బాల సదనం బాలికలతో మమేకమై వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. బాలికలు కలెక్టర్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ కు మిఠాయి తినిపించారు. అనంతరం బాలసదనంలోని 16 మంది బాలికలకు, శిశు గృహాలో పెరుగుతున్న 9 మంది శిశువులకు సుమారు 100 కొత్త దుస్తులు అందజేశారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీచర్ ట్రైనింగ్ సర్టిఫికెట్ కోర్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచన మేరకు కుట్టు మిషన్ శిక్షణ పొందిన కొంత మంది బాలసదనం, శిశు గృహ పిల్లల నుండి కొలతలు తీసుకుని ఈ దుస్తులు కుట్టించి ఇచ్చారు. ఈ దుస్తులను రాఖీ పౌర్ణమి సందర్భంగా పిల్లలకు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలసదనంలోని పిల్లలంతా ఒకరికొకరు స్నేహపూర్వకంగా ఉంటూ ఉన్నత విద్య అభ్యసించాలని అన్నారు. చదువుపై దృష్టి పెట్టి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. ఏమైనా అవసరాలు ఉంటే తనకు తెలియజేయాలని బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, డిసిపీఓ పర్వీన్, సూపరింటెండెంట్ సంతోషిని, శిశు గృహ మేనేజర్ తేజస్విని, ఉపాధ్యాయుడు మల్లయ్య పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి మొదటి బిల్లు అందజేసిన ఎమ్మెల్యే




**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 9 (నినాదం):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు రాజేశ్వరికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రభుత్వం తరపున మంజూరైన మొదటి ఇందిరమ్మ ఇంటి బిల్లు చెక్కును శనివారం అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారు రాజేశ్వరి మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇల్లు మంజూరు చేయాలంటూ ఎన్నోసార్లు అధికారులు చుట్టూ తిరిగిన పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేడు ఇందిరమ్మ ఇంటి పట్టా సర్టిఫికెట్ నాకు పిలిచి అందజేశారని చెప్పింది. ఇందిరమ్మ రాజ్యంలో నిజమైన నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇల్లు నిర్మించుకుంటున్న తనకి మొదటి రూ.1 లక్ష రూపాయల బిల్లును ఎమ్మెల్యేనే స్వయంగా వచ్చి అందజేయడం తనకెంతో ఆనందంగా ఉందని, ఈ సందర్భంగా ఆమె ఎమ్మెల్యే మేఘారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, ఆగరం ప్రకాష్, రవి నాయక్, బాలకృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, మున్నూరు జయకర్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యాదగిరి, క్యామ రాజు, శ్రీరాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# మాస్ రవితేజ టీజర్ వచ్చేసింది

మాస్ మహారాజ కథానాయకుడు రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రయూనిట్. నేడు రాఖీ పండుగా సందర్భంగా మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ మూవీ టీజర్‌ను ఆగష్టు 11న ఉదయం 11.08 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.





# గ్లామర్ ఫోజులతో..



ఉప్పెన సినిమాతో మెగాస్టార్ మనసు దోచిన ఈ బ్యూటీ.. చిరు ఆన్ స్టేజ్ చెప్పినట్టు.. ఇండస్ట్రీలో ఎక్కడికో వెళ్లిపోతుందని అందరూ అనుకున్నారు. కానీ చివరికి ఎక్కడికీ పోకుండా సినిమా అవకాశాలే లేకుండా.. మిగిలిపోయారు. వరుస ఫ్లాప్‌లతో సతమతమవుతూ.. మేకర్స్ వైపు అవకాశం కోసం ఆశగా చూసే వరకు పరిస్థితి తెచ్చుకున్నారు. అయితే ఇలాంటి ఈ సిట్యువేషన్‌లో.. కృతి షెట్టి ఓ ఫోటో షూట్‌తో కాస్త బోల్డ్ గా కనిపించారు. తాను హద్దులు దాటేందుకు రెడీ అన్నట్టుగా మేకర్స్ కు హింట్ ఇచ్చారు. ఆ ఫోటోలతో నెట్టింట కూడా తెగ వైరల్ అవుతున్నారు. కానీ అవే ఫోటోలతో మేకర్స్ మైండ్‌లో రిజిస్టర్ అయ్యారా? లేదా అనేది ఇక్కడ పాయింట్. పాన్ ఇండియా సినిమాలు.. మార్కెట్ అంచనాలు.. ప్రేక్షకుల నాడీని పట్టుకోడాలు.. ఓ సినిమా తెరకెక్కించేందుకు.. ఆ సినిమాలో ఆర్టిస్టులను క్యాస్ట్ చేసేందుకు... ఇలాంటి అంశాలనుపట్టుకునే మేకర్స్ ఇప్పుడు ఈమె బోల్డ్ ఫోటోలను చూసి ఛాన్స్ ఇస్తారా? లేక టూ లేట్ అంటూ.. లైట్ తీసుకుంటారా? అనేది ఇక్కడ పాయింట్. అయితే మేకర్స్ పాయింట్ ఆఫ్ వ్యూను పక్కక పెడితే.. ఇప్పుడు అందాలు ఆరబోసి ఏం లాభం అనేది నెటిజన్స్ కామెంట్. ప్రస్తుతం సోషల్ మీడియా ఖాతాలలో..

మెంటలెక్కిస్తోంది ఈ వయ్యారి. ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ చూసి షాకవుతున్నారు నెటిజన్స్. ప్రస్తుతం కృతికి తెలుగులో ఒక్క సినిమా ఛాన్స్ రావడం లేదు. కానీ తమిళం, మలయాళంలో మాత్రమే ఈ అమ్మడు అవకాశాలు అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంటుంది. మరోవైపు నెట్టింట గ్లామర్ ఫోటోలతో రచ్చ చేస్తుంది.

# కాంతార టీమ్‌ను వెంటాడుతున్న విషాదాలు



రిషబ్ శెట్టి దర్శకత్వంలో రూపొందుతున్న 'కాంతార చాప్టర్1' సినిమా షూటింగ్ ప్రారంభమైనప్పటినుంచే టీమ్‌ను అనేక ప్రమాదాలు, విషాద సంఘటనలు కలవరపెడుతున్నాయి. తాజాగా, ప్రముఖ కన్నడ నటుడు టి. ప్రభాకర్ కళ్యాణి గుండెపోటుతో మరణించారు. ఉడిపిలోని హిరియడ్కలోని తన నివాసంలో ఆయన కుప్పకూలి చనిపోయారు. ఆయనకు గుండెకి సంబంధించిన చికిత్స జరిగినట్టు సమాచారం. కొద్ది రోజుల క్రితం ఆయన కళ్లు తిరిగి పడిపోవడంతో ఆసపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించారు. చికిత్స తర్వాత బాగానే ఉన్నా, హఠాత్తుగా గుండెపోటు రావడంతో కన్నుమూసారు.గత కొద్ది రోజులుగా కాంతార ఛాప్టర్ 1మూవీకి సంబంధించిన ఎవరో ఒకరు ఇలా కన్నుమూస్తుండడం ఆందోళన కలిగిస్తుంది. కాంతార చాప్టర్ 1 సినిమా షూటింగ్ ప్రారంభమైనప్పటి నుంచీ వరుసగా ప్రమాదాలు, విషాద సంఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. గత నవంబర్‌లో జూనియర్ ఆర్టిస్టులను తీసుకెళ్తున్న వ్యాన్‌కి ప్రమాదం జరగడంతో చాలా మందికి గాయాలు అయ్యాయి.ఆ తర్వాత మళయాళీ జూనియర్ ఆర్టిస్ట్ కపిల్ (33) నదిలో మునిగి చనిపోవడం, హాస్యనటుడు రాకేష్ పూజారి (33) గుండెపోటుతో మరణించడం వంటి సంఘటనలు చిత్ర బృందాన్ని కలవరపరిచాయి. ఇటీవల కళాభవన్ నిజూ కూడా గుండెపోటుతో మరణించినట్టు శాండల్ వుడ్ వర్గాలు తెలిపాయి. మరోవైపు కర్ణాటక రాష్ట్రం శివమొగా జిల్లా మణి జలాశయంలో షూటింగ్ జరుగుతున్న సమయంలో బోటు తిరగబడి నటుడు-దర్శకుడు రిషబ్ శెట్టితో పాటు 30 మంది నీటిలో పడిపోయినట్టు ఇటీవల వార్తలు చ్చాయి. అయితే, హొంబాలే ఫిలింస్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఆదర్శ్ ఈ వార్తలను ఖండిస్తూ.. గాలి వాన వల్ల సెట్ కూలింది తప్ప ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు అని ఆయన తెలియజేశారు. గతంలో కూడా గాలి వాన వలన కాంతార టీమ్ వేసిన భారీ సెట్ కుప్పకూలింది. ఆ సమయంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే మూవీ రిలీజ్‌కి దగ్గర పడుతున్న సమయంలో ఇలాంటి ఘటనలు టీమ్‌ని టెన్షన్‌కి గురి చేస్తుంది. ఈ సినిమాకోసం హీరో కమ్ డైరెక్టర్ రిషబ్ శెట్టి చాలా హార్డ్ వర్క్ చేశాడు. ప్రత్యేకమైన యుద్ధ కళను కూడా నేర్చుకున్నాడు, భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా రేంజ్ లో రూపొందుతున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 2 విడుదల చేయబోతున్నారు.

## నిహారిక ఎమోషనల్ పోస్ట్



మెగా డాటర్ నిహారిక కొణిదెలకు ఇది రాఖీ పౌర్ణమి సమ్ థింగ్ స్పెషల్. ఎందుకంటే ఆమెకు ఇది డబుల్ ట్రీట్ ను అందించిన రోజు. పెదనాన్న మెగా స్టార్ చిరంజీవి కొడుకు రామ్ చరణ్‌తోనూ, సొంత అన్న వరుణ్ తేజ్ (తోనూ నిహారిక ఫోటోలను పెడుతూ తన మనసులోని మాటలను ఎమోషనల్ గా పోస్ట్ చేసింది. ఈ రాఖీ పండగ తనకు మరింత ప్రేమను అందిస్తోందని నిహారిక పేర్కొంది. తనకు ఎల్లప్పుడు అన్నయ్య చెర్రీ, వరుణ్ ఇద్దరూ వన్ స్టాప్ సొల్యూషన్స్ అని మనసులో మాట చెప్పింది. ఆ అన్నలిద్దరికీ చెల్లిగా అనిపించుకోవడం గ్రేట్ గా ఉంటుందని నిహారిక పేర్కొంది. ఇక ఈ రక్షాబంధన్ రోజునే నిహారిక మరో గుడ్ న్యూస్ ను గుర్తు చేసుకుంది. సరిగ్గా ఏడాది క్రితం ఆగస్ట్ 9వ తేదీనే నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్ళు' సినిమా జనం ముందుకు వచ్చింది. అందరూ కొత్తవాళ్ళతో ఆమె నిర్మించిన ఈ సినిమా కమర్షియల్ గా సక్సెస్ కావడమే కాకుండా అవార్డుల పంటనూ పండించింది. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన గద్దర్ అవార్డులలోనూ రెండింటిని ఈ సినిమా గెలుచుకుంది. ఉత్తమ జాతీయ సమైక్యత, మత సామరస్యం, సామాజిక అభ్యున్నతి చిత్రంగా 'కమిటీ కుర్రోళ్ళు' ఎంపికైంది. అలానే ఉత్తమ నూతన చిత్ర దర్శకుడిగా యదువంశీ గద్దర్ అవార్డు ను అందుకున్నారు. రివార్డులు, అవార్డులు తన చిత్రానికి దక్కడంతో నిహానిక వెంటనే మరో సినిమాకు శ్రీకారం చుట్టింది.

## మహేష్ అభిమానులకు కృతజ్ఞతలు




సూపర్‌స్టార్ మహేశ్ బాబు బర్త్‌డే సందర్భంగా ఆయన నటిస్తున్న SSMB29 ప్రాజెక్ట్ నుంచి అప్‌డేట్ రాబోతున్నట్లు అందరూ ఎదురుచూసిన విషయం తెలిసిందే. అభిమానులు ఎదురుచూసినట్లే రాజమౌళి ఈ ప్రాజెక్ట్ నుంచి క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ మూవీ ఫస్ట్‌లుక్‌ని ఈ ఏడాది నవంబర్‌లో విడుదల చేయబోతున్నట్లు ప్రకటించాడు. ఈ సందర్భంగా ఒక పోస్టర్‌ని పంచుకున్నాడు. ఈ సందర్భంగా మూవీ లవర్స్‌ని, మహేశ్ బాబు అభిమానులను ఉద్దేశించి ఒక లెటర్‌ను విడుదల చేశాడు. సినీ ప్రియులకు, మహేష్ బాబు అభిమానులకు నమస్కారం. ఎస్ఎస్ఎంబీ29 ప్రాజెక్ట్ షూటింగ్ ప్రారంభించి చాలా కాలం అయ్యింది. ఈ సినిమా గురించి తెలుసుకోవాలని మీరు చూపిస్తున్న ఆసక్తికి ధన్యవాదాలు. అయితే ఈ ప్రాజెక్ట్ భారీ స్థాయిలో తెరకెక్కబోతుంది కాబట్టి.. కేవలం కొన్ని ఫోటోలు లేదా ప్రెస్ మీట్లతో దీని గురించి పూర్తి వివరాలు చెప్పడం సాధ్యం కాదు. దీన్ని భారీఎత్తున రూపొందిస్తున్నాం. నవంబర్ 2025లో మహేశ్ లుక్‌ను విడుదల చేస్తాం. గతంలో ఎప్పుడూ చూడనివిధంగా ఈ చిత్రం ఉండబోతుంది. మీ సహనానికి ధన్యవాదాలు అంటూ రాజమౌళి రాసుకోచ్చాడు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787